ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-4-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 73 పేజీలు: 12 వెల: 6.50

అంబేద్కర్‌కు శత్రువులు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లే: ఖర్గే 9లో

నిప్పుతో చెలగాటమాడితే మీకే ముప్పు: హసీనా

వక్ఫ్ పేరుతో కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయం: హర్యానాలో ప్రధాని మోడీ 2లో

## గీత దాటిన మిల్లర్లపై వేటు

పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ 2లో

## కసిరెడ్డి ఇళ్లు, ఆఫీసుల్లో సిట్ సోదాలు

2లో

## నేడే కేబినెట్ భేటీ

అమరావతి, ఎస్ఐపీబీపై కీలక నిర్ణయాలు

మంత్రుల పేషీ సిబ్బందిపై చర్చ 2లో

# అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం


దళిత పోరాట యోధుడు అంబేద్కర్

మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు

అమరావతిని పునర్నిర్మిస్తున్నాం

దళితుల అభ్యున్నతికి కట్టుబడిన టిడిపి

అంబేద్కర్ జయంతి సభలో సీఎం చంద్రబాబు



సోమవారం పొన్నెకల్లులో ప్రజావేదికపై అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** చరిత్రలో ఎప్పుడూ లేని సంక్షేమ పథకాలను దళిత, బహుజన వర్గాలకు ఏపీలో అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ ఆశయమని ఉద్ఘాటించారు. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. అలానే అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని తెలిపారు. గత వైకాంగ్రెస్ పార్టీ పాలకులు అమరావతిని ఎడారి అన్నారని మండిపడ్డారు. రాజధానిని ధ్వంసం చేసి పైశాచిక ఆనందం పొందారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాకతో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని సీఎం తెలిపారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారని కొనియాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేద్కర్ పొందుపరిచారని అన్నారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని సీఎం తెలిపారు. గత ఎన్నికలో >>2

చార్ ధామ్ యాత్ర శ్రీ హేమకుండ్ సాహిబ్ యాత్ర
Uttarakhand Simply Heaven!
రిజిస్ట్రేషన్ ఇప్పుడు తెరవబడింది!
ఉత్తరాఖండ్ ప్రభుత్వం సుగం, సుఖమైన మరియు సురక్షితమైన తీర్థయాత్ర అనుభవాన్ని నిర్ధారించడానికి కట్టుబడి ఉంది.
ముఖ్యమైన సూచనలు
ఆధార్ ఆధారిత రిజిస్ట్రేషన్ తప్పనిసరి.
రిజిస్ట్రేషన్ జరిగిన తేదీన మాత్రమే దర్శనం.
registrationandtouristcare.uk.gov.inలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంది
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ మిస్ అయ్యిందా...?
ఆన్-స్పాట్ రిజిస్ట్రేషన్ ఇక్కడ అందుబాటులో ఉంది:
రిషికేశ్ | హరిద్వార్ | వికాస్‌నగర్ (హెర్బర్ట్‌పూర్, నయాగావ్) 28 ఏప్రిల్, 2025 నుండి.
ఆన్-స్పాట్ రిజిస్ట్రేషన్ 48 గంటలు అందుబాటులో ఉంటుంది. ధామ్ వద్ద దర్శనానికి ముందు.
25 లేదా అంతకంటే ఎక్కువ మంది గ్రూప్ రిజిస్ట్రేషన్ కోసం...
1364కి కాల్ చేయండి మీ హోటల్ లేదా ఆశ్రమంలో మీ ఆన్-ది-స్పాట్ రిజిస్ట్రేషన్‌ను సులభతరం చేయడానికి మా బృందం వస్తుంది.
యాత్రికుల భద్రత/భద్రతను పరిగణనలోకి తీసుకుని ధామ్ వద్ద ఉన్న యాత్రికుల సంఖ్య ఆధారంగా ఆన్-స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడుతుంది.
uttarakhandtourism.gov.in
/UttarakhandTourismOfficialPage /UTDBofficial
/uttarakhand_tourismofficial Uttarakhand Tourism
ఉత్తరాఖండ్ టూరిజం డెవలప్‌మెంట్ బోర్డ్
పం. దీనదయాళ్ ఉపాధ్యాయ్ యాత్రాన్ భవన్, ఓఎన్‌జిసి హెలిప్యాడ్ దగ్గర, గర్హి కాంట్., డెహ్రాడూన్



15-4pg2exHMNWJQE.qxd:15-4pg2exHMNWJQE.qxd 15/04/25 12:10 AM Page 1






సోమవారం పొన్నెకల్లులోని మెకానిక్ షాపులో వివరాలు అడుగుతున్న చంద్రబాబు

# అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం

>>.. 94 శాతం అభ్యర్థులు గెలిచారని గుర్తుచేశారు. మళ్లీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని అన్నారు. గుంటూరు జిల్లా, తాడికొండ నియోజకవర్గం, పొన్నెకల్లు గ్రామంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ సామాజి కవర్గానికి చెందిన నవీన్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. బైక్ మెకానిక్ ప్రవీణ్ షాపును పరిశీలించారు. బంగారు కుటుం బంతో మాట్లాడిన సీఎం చంద్రబాబు నాయుడు అనంతరం రాష్ట్ర వ్యా ప్తంగా రూ.102.07కోట్లతో నిర్మించతలపెట్టిన సాంఘిక సంక్షేమ వసతి భవనాలకు శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రాలతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం గత టీడీపీ ప్రభుత్వంలో అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకానికి ఎంపికై విదేశాల్లో చదువుకుని స్థిరపడిన రత్నలత, అనిల్ అనే ఉద్యోగులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.తాడికొండ సమీపంలోని పొన్నె కల్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రజావేదికపై ఆయన అంబేద్కర్ జయంతి సభలో పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.బహిరంగసభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ అం దరం స్వేచ్ఛగా ఉన్నామంటే రాజ్యాంగమే కారణమని సీఎం చంద్రబాబు అన్నారు.2019-24మధ్య ప్రజలు ఆనందంగా ఉన్న రోజులే లేవని చెప్పారు. తనలాంటి వాళ్లు కూడా బయటకు రాలేని పరిస్థితి ఉందని అన్నారు. విద్యార్థులు కష్టపడి కాదు.. ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలకు చేరుకోగలరని సీఎం చంద్రబాబు అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో అందరూ నడవాలని సూచించారు.మనందరికీ హక్కులు ఉన్నాయంటే.. అంబేద్కరే కారణమని సీఎం చంద్రబాబు అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని అభివర్ణించారు. దళితులకు 8 లక్షల ఎకరాలు పంచిన ఏకైక పార్టీ టీడీపీనేనని ఉద్ఘాటించారు. దళితులకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మాటిచ్చారు. రెసిడెన్షియల్ స్కూల్స్ ఆలోచన చేసింది ఎన్టీఆరేనని గుర్తుచేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ పథకంలో ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు. ప్రతిష్టాత్మక వర్సిటీలు అమరావతికి తరలి వస్తున్నాయని అన్నారు. సబ్ ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషిచేస్తున్నామని చెప్పారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. దళితులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణల ద్వారా అభివృద్ధి సాధ్యమని అన్నారు. గతంలో ఐటీ గురించి మాట్లాడితే ఎగతాళి చేశారని చెప్పారు. ఇప్పుడు ఐటీలో మనమే నెంబర్ వన్‌గా ఉన్నామని తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ తయారుచేశామని అన్నారు. ప్రపంచంలోనే తెలుగువారే నెంబర్ వన్‌గా ఉంటారని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలని చెప్పారు. ప్రపంచంలోని చాలా దేశాల్లో తెలుగు వారు ఉన్నారని అన్నారు. చాలా చోట్ల అత్యధిక సంపాదన తెలుగు వారిదేనని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని అన్నారు. మార్గదర్శి బంగారు కుటుంబంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పొన్నెకల్లు గ్రామంలో ఇంకా 300 మందికి ఇంకా మరుగుదొడ్లు లేవని తెలిపారు. ఆరు నెల్లలో వారందరికి మరుగుదొడ్లను తమ ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. పొన్నెకల్లు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. 24 ఇళ్లల్లో ఇంకా విద్యుత్ సౌకర్యం లేదని.. ఆ ఇళ్లల్లో వెంటనే సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ టీడీపీ అని చంద్రబాబు వివరించారు. 1891, ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని మెవ్ గ్రామంలో అంబేద్కర్ జన్మించారు. ఆ రోజుల్లో బడుగులను సమాజంలో చిన్నచూపు ఉండేది. అంటరానితనం, వివక్ష, అసమానత, అవమానాలపై అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారు. దళితుల కోసం యుద్ధం చేశారు. 1927లో దళితులకు నీటి హక్కు కల్పించారు. 1930లో కాలారం ఆలయ ప్రవేశం చేయడమే కాకుండా తన వెంట దళితులను ఆలయానికి తీసుకెళ్లారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చాక తొలి మంత్రివర్గంలో కీలకపాత్ర పోషించారు. "నేను నా ప్రజలకు ఆయుధం ఇచ్చాను. దానికి బదులుగా ఓటుహక్కు ఇచ్చాను. దాన్ని ఉపయోగించుకుని ధీరుడిగా అవుతారో, లేక దానిని అమ్ముకుని బానిసలుగా మారతారో వారి చేతుల్లో ఉందని అంబేద్కర్ అన్నారని సీఎం పేర్కొన్నారు. మొన్నటి ఎన్నికల్లో సరిగ్గా అదే జరిగింది. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకుని ఆంధ్రప్రదేశ్ ఓటర్లు అందరూ ధీరులుగా నిరూపించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా శ్రీవీరాంజనేయులు,ఎంఎల్ఏ యరపతినేని తదితరులు పాల్గొన్నారు.

### విదేశాల్లో ఉన్న విద్యార్థులతో వర్చువల్‌గా మాట్లాడిన సీఎం చంద్రబాబు

టీడీపీ హయాంలో ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం ద్వారా విదేశాల్లో చదువులు అభ్యసించి నేడు మంచి ఉద్యోగం చేస్తున్న వారితో ప్రజావేదిక నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు. కొరివి రత్నలత, నెదర్లాండ్స్ ఇంజినీర్, ఆస్ట్రేలియా మాట్లాడుతూ తనకు అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా నాకు ఆర్థిక సాయం చేసి నేను ఇంతటి ఉన్నతస్థానంలో ఉండేలా సహకరించిన సీఎం చంద్రబాబుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మాది గుంటూరు జిల్లా వేములూరుపాడు గ్రామం. దిగువ మధ్య తరగతి కుటుంబం. 2014లో బీటెక్ కంప్యూటర్ సైన్స్ చేశాను. విదేశీ విద్యా పథకం గురించి తెలుసుకుని నా తండ్రి అప్లయ్ చేయమన్నారు. నాకు పథకం కింద రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందింది. విదేశీ విద్యతో నా జీవితం మారిపోయింది ఆమె భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ మారుమూల గ్రామంలో పుట్టిన ఆడబిడ్డ ఆస్ట్రేలియాలో పై చదువులు చదివి ఇంజినీర్ అయినందుకు గర్వపడుతున్నాను. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని యువత మరింత పైకి రావాలి. అనిల్, ఇంజినీర్, కెనడా కు చెందిన యువకుడు మాట్లాడుతూ మాది గుంటూరు జిల్లా తెనాలి. తెలుగుమీడియంలో చదివాను. అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా కెనడాలో మాస్టర్స్ చదివే అవకాశం వచ్చింది. మాది వ్యవసాయ కుటుంబం. నా తల్లిదండ్రులు చదువుకోలేదు. మా అమ్మమ్మ రోడ్డు ఊడ్చి నన్ను చదివించింది. నాకు పథకం కింద రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందింది. నేనిప్పుడు ఏడాదికి రూ. 60 లక్షలు సంపాదిస్తున్నానంటే అందుకు చంద్రబాబే కారణమని గర్వంగా చెబుతున్నా అన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజున మీరు పీ4 కార్యక్రమం కింద ఒకటి లేదా రెండు కుటుంబాలను అనిల్, రత్నలత దత్తత తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి సూచనతో సొంతూరిలో పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అనిల్, రత్నలత ముందుకొచ్చారు.



సోమవారం విజయవాడలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

## అంబేద్కర్ రాజ్యాంగంతోనే ప్రజాస్వామ్యపరిరక్షణ:మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక సంస్కర్త విద్యావేత్త న్యాయవేత్త భీంరావ్ రాంజీ అంబేద్కర్ అని రాష్ట్ర ఆర్యోగ వైద్య విద్య,ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం ప్రాతిపదికన రూపొందించిన రాజ్యాంగం నేడు ప్రజాస్వామం పరిఢవిల్లడానికి దోహదపడిరదని ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా ప్రజల జీవితాలలో వెలుగులు నింపడంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయని భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ఆర్యోగ వైద్య విద్య మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశతో కలిసి సోమవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద గల డా. బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ జాతి గర్వించతగ్గ మహనీయుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో డా. బి.ఆర్. అంబేద్కర్ ఫౌండేషన్ అభ్యక్షులు డా. జగదీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, దళిత నాయుకులు జి. కిశోర్ కుమార్, యం. క్రాంతి కుమార్, ఎన్. బాలజీ, బి. దేవదాస్, సాంఘీక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌పేరుతో కాంగ్రెస్ ఓటుబ్యాంకు రాజకీయం

**హిస్సార్(హర్యానా), ఏప్రిల్ 14:** కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ "ఓటు బ్యాంకు వైరస్"ను వ్యాప్తి చేసిందని మండిపడ్డారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ కాంగ్రెస్ రెండో తరగతి పౌరులుగా చూస్తోందని మోదీ ఆరోపించారు. హరియాణాలో పర్యటించిన మోదీ సోమవారం హిసార్ విమానాశ్రయం నుంచి అయోధ్యకు తొలి వాణిజ్య విమానాన్ని ప్రారంభించారు. హిసార్ ఎయిర్‌పోర్ట్‌లో కొత్త టెర్మినల్,ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. వక్ఫ్ పేరుతో భారత్‌లో లక్షల హెక్టార్ల భూమి ఉంది. వక్ఫ్ ఆస్తుల నుంచి ప్రయోజనాలను పేదలకు, ఇంకా అవసరమైన వారికి ఇచ్చి ఉంటే అది వారికి ప్రయోజనం చేకూర్చేది. కానీ ఈ ఆస్తుల నుంచి భూ మాఫియా మాత్రమే ప్రయోజనం పొందుతోంది. ముస్లిం నవతరం సైకిళ్లకు పంక్చర్లు వేసుకుని బతకాల్సిన పనిలేదు. ఆ మాఫియా ఎవరి భూమిని దోపిడి చేస్తోంది? నిజానికి అనేకమంది ముస్లిం మహిళలు భారత ప్రభుత్వానికి లేఖలు రాసిన తర్వాతే ఈ వక్ఫ్ గురించి చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ సవరించిన వక్ఫ్ చట్టంతో పేదల దోపిడి ఆగిపోతుంది. కొత్త వక్ఫ్ చట్టం ప్రకారం ఏ ఆదివాసీకి చెందిన భూమిపై లేదా ఆస్తిపై వక్ఫ్ బోర్డు చేయి వేయలేదు. పేద ముస్లింలు,పస్మాండ ముస్లింలు, ముస్లిం మహిళలు, ముస్లిం వితంతు మహిళలు, ముస్లిం పిల్లలు వారి హక్కులను పొందుతారు. ఇదే నిజమైన సామాజిక న్యాయం అని ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారు. కాంగ్రెస్ రాజ్యాంగాన్ని నాశనం చేసే పార్టీగా మారిందని నరేంద్ర మోదీ ఆరోపించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమానత్వాన్ని తీసుకురావాలని, ప్రతి పేదవాడు గౌరవంగా తల ఎత్తుకుని జీవించాలని కోరుకున్నారు. కానీ కాంగ్రెస్ మాత్రం ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసింది. పేదవాడి కలలను అడ్డుకుంది. కాంగ్రెస్ కాలంలో ఎస్సీ, ఎస్టీ ఓబీసీలకు బ్యాంకులు తలుపులు కూడా తెరవలేదు. అప్పులు, సంక్షేమ పథకాలు అన్నీ కలగానే ఉండేవి. కానీ ఇప్పుడు జన్‌ధన్‌ఖాతాల్లో అత్యధిక లబ్ధిదారులు వాళ్లే ఉన్నారు. అంబేద్కర్ బ్రతికి న్నప్పుడు ఆయనను అవమానించింది. రెండు సార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసింది. ఆయనకు కాంగ్రెస్ పార్టీ చేసినది మర్చిపోకూడదు అని మోదీ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రాజ్యాంగం రిజర్వేషన్లు కల్పిస్తే, కాంగ్రెస్ పార్టీ దాన్ని బుజ్జగింపు రాజకీయాలకు వాడుకుందన్నారు. ఇటీవల కర్నాటకలోని కాంగ్రెస్ సర్కారు ప్రభుత్వ టెండర్ల కోసం మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించిందని విమర్శించారు. రాజ్యాంగంలో అలాంటి వెసలుబాట్లు లేకున్నా అక్కడి ప్రభుత్వం అలా చేసిందని విమర్శించారు. బుజ్జగింపు విధానాల వల్ల ముస్లిం వర్గానికి అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో వక్ఫ్ చట్టాలను అమలు చేయలేదన్నారు. 2013లో, ఎన్నికలకు కొన్ని నెలల ముందు ముస్లిం వర్గాన్ని ఆకట్టుకునేందుకు వక్ఫ్ చట్టాన్ని కాంగ్రెస్‌పార్టీ సవరణ చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలను పట్టించుకోలేదని, ఒకవేళ ఆ పార్టీ ఆ వర్గం గురించి ఆలోచించి ఉంటే, పార్టీ ప్రెసిడెంట్‌గా ముస్లింను నియమించేదని లేదంటే ముస్లిం అభ్యర్థులకే 50 శాతం టికెట్లు ఇచ్చేదన్నారు. ముస్లింల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేయలేదన్నారు. ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న వక్ఫ భూముల్ని కాంగ్రెస్ పార్టీ పేదలకు ఇవ్వలేదని, కానీ ఆ భూముల్ని ల్యాండ్ మాఫియా వాడుకుంటోందన్నారు. దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనలు భూముల్ని మాఫియాలు ఆక్రమిస్తున్నాయని, కానీ పాశ్మాండ ముస్లిం వర్గాలను ఎటువంటి లాభం చేయకుండా వదిలేసినట్లు చెప్పారు. వక్ఫ్ చట్ట సవరణ ద్వారా అక్రమాలకు చెక్ పెట్టనున్నట్లు చెప్పారు. గిరిజన భూముల్ని వక్ఫ్ బోర్డు తాకలేదని ప్రధాని పేర్కొన్నారు.



సోమవారం గొల్లపూడి యార్డులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

# గీత దాటిన మిల్లర్లపై వేటు

## రైతుకు భరోసా కల్పించేలా చర్యలు

## పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుకు కష్టం, నష్టం కలిగితే సహించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాలమంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణప్రసాద్‌తో కలిసి గొల్లపూడి మార్కెట్‌యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రాయనపాడు, పైడూరుపాడులో పర్యటించి, రైతుల ధాన్యపు రాశుల్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్‌లో కనీవిని రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ. 8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రణాళికాయుతంగా వ్యవహరించి ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమయిందన్నారు. చిన్నచిన్న లోటుపాట్లు ఉన్నా సరిదిద్దుకొని ముందడుగు వేయడం జరిగిందని, గౌరవ ముఖ్యమంత్రివర్యులు కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 31న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రబీ సీజన్‌కు సంబంధించి మొట్టమొదట నెల్లూరు జిల్లాపై దృష్టిసారించినట్లు తెలిపారు. గత రెండేళ్ల కాలంలో ఆ జిల్లా నుంచి ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదన్నారు. అక్కడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తొలిసారిగా 1,30,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని.. ఖరీఫ్ నుంచి రబీకి వచ్చినందున ఇంకా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు సంబంధించి దాళ్వా పంట ఆలస్యమైనందున ఈపంటలో నమోదైన ఖరీఫ్‌ని రబీలోకి వచ్చేలా వెసులుబాటు కల్పించాలని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారని.. ఈ మేరకు వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఆ మేరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు మిల్లర్లు ధాన్యం సేకరించడం లేదని, అదేవిధంగా తరుగు పేరిట అధిక కోతలు విధిస్తున్నట్లు కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని, ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా నిలిచిందని, గత ప్రభుత్వం వదిలివెళ్లిన రూ. 400 కోట్ల బకాయిలను కూడా చెల్లించడం జరిగిందన్నారు. రైతులు ఇబ్బందిపడేలా మిల్లర్లు వ్యవహరించొద్దన్నారు. ఎన్‌టీఆర్, కృష్ణా జిల్లాల్లో లక్ష మెట్రిక్ టన్నులు అయినా రెండులక్షల మెట్రిక్ టన్నులు అయినా సేకరిస్తామని, రైతులు ఆందోళనతో తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఆర్‌ఎస్‌కే ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చని.. ట్రక్ షీట్ ఆధారంగా 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో పడుతుందని మంత్రివర్యులు భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. రబీ కొనుగోళ్లు ప్రారంభమైనా అకాలవర్షాల వల్ల రైతులు కొంత ఇబ్బందికర పరిస్థితుల్లో తడిస్తే ధాన్యం పాడవుతుందనే ఉద్దేశంతో త్వరత్వరగా మిల్లులకు పంపించాలనుకోవడం.. దాన్ని ఆసరాగా చేసుకొని కొందరు మిల్లర్లు రైతులను ఇబ్బందిపెడుతున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈనేపథ్యంలోనే మంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగాఉంటుందని, బుడమేరు వల్ల నష్టం వాటిల్లినా ఈసారి చాలా ఎక్కువ దిగుబడి వచ్చిందని, ప్రకృతి సహకరించిందని పేర్కొన్నారు. ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేయడం జరుగుతుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని శాసనసభ్యులు స్పష్టం చేశారు. పర్యటనలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు ఐపిఎస్ అధికారులకు పోస్టింగులు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇద్దరు ఐపిఎస్ అధికారులకు గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు ఇచ్చారు. ఆంధ్ర క్యాడర్‌కు చెందిన అంజని కుమార్ ఇప్పటికి కొద్ది నెలల కితమే తాను చేస్తున్న క్యాడర్ నుంచి రాష్ట్రానికి రిపోర్టు చేసారు.ఆయనను జైలు,నేర సర్వీసుల సరిచేయడం వంటి బాధ్యతలతో కూడిన పదవిలో పోస్టు చేసారు.ఇప్పటి వరకు ఈ పోస్టును అదనపు బాధ్యతలపై నిర్వహిస్తున్న కుమార్ విశ్వజిత్ ప్రభుత్వ అంతరంగికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తారు.ఐపిఎస్ అధికారిణి అభిలాష్ బిష్ట్ పిల్లల సంక్షేమశాఖ నుంచి రిలీవ్ అవుతారు,రహదారుల సంరక్షణ శాఖ చైర్మన్ బాధ్యతల స్వీకరిస్తారు.

# కృష్ణా నదీ తీరంలో భారీ స్పోర్ట్స్ సిటీ: మంత్రి నారాయణ

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రూరల్ విజయవాడ ప్రాంతంలో కృష్ణా నదీ తీరంలో భారీ స్పోర్ట్స్ సిటీ నిర్మాణం ప్రభుత్వ భావిస్తోంది,ఈ క్రమంలో ఏపీ పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి నారాయణ నేడు ఇబ్రహీంపట్నం వద్ద కృష్ణా నది లంక భూములను పరిశీలించారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల పరిధిలోని పెదలంక, చినలంక భూములను పరిశీలించారు. మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ దాదాపు 3 కిలోమీటర్లు నడిచి లంక భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు పరిశీలిస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారని వివరించారు. స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి 2 వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందని పేర్కొన్నారు. కృష్ణా నది లంక భూముల్లో స్పోర్ట్స్ సిటీ సాధ్యాసాధ్యాలపై కమిటీ వేస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు. ఈ కమిటీలో కలెక్టర్, జల వనరుల శాఖ అధికారులు, ఇతర అధికారులు ఉంటారని తెలిపారు.



సోమవారం పొన్నెకల్లులో బంగారు కుటుంబసభ్యులతో సిఎం చంద్రబాబు

# నేడే కేబినెట్ భేటీ

**విజయవాడ ఏప్రిల్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏప్రిల్ 15వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. ఏప్రిల్ 15న జరిగే క్యాబినెట్ సమావేశంలో మంత్రుల పేషీలపై నిఘాతో పాటు, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకమైన ఎస్ఐపీబీ ఆమోదాలు కూడా ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా రాజధాని అమరావతి పనులు వేగవంతం పలు కీలక నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోనుంది. అమరావతి అభివృద్ధి కోసం కీలక కార్యక్రమాలను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. వీటితో పాటు కొందరు మంత్రుల వ్యక్తిగత సిబ్బంది అవినీతి ఆరోపణలపై క్యాబినెట్‌లో చర్చజరగనుంది. ఈ మేరకు ప్రభుత్వానికి ఇంటెలిజెన్స్ నివేదిక అందినట్లు సమాచారం. ముఖ్యమంత్రి హెచ్చరించినప్పటికి కొందరు మంత్రుల సిబ్బంది ప్రవర్తనలో మార్పు లేకపోవడంతో ఈ అంశంపై సీరియస్ చర్చ జరిగే అవకాశం ఉంది. సిబ్బందిపై నిఘా ఉంచడం, అవినీతిని అరికట్టే చర్యలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, కొత్త ప్రాజెక్టుల ప్రారంభం, వివిధ శాఖల పనితీరు వంటి అంశాలపై సమీక్ష జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రొగ్రెస్ వాటిని మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, నిధుల సమీకరణ, వివిధ పథకాలకు నిధుల కేటాయింపు వంటి అంశాలపై కూడా చర్చించే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రయో జనాలను కాపాడేందుకు కొత్త విధానాలు లేదా చట్టాల రూపకల్పనపై కూడా చర్చ జరగవచ్చు. ఈ క్రమంలో వివిధ సంస్థలు, ప్రాజె క్టుల నుండి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలను ఎస్ఐపీబీ సమీక్షిస్తుంది.

# కసిరెడ్డి ఇళ్లు, ఆఫీసుల్లో సిట్ సోదాలు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం జరిగిందనే ఆరోపణలపై సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. మద్యం కుంభకోణంలో అప్పటి ప్రభుత్వ పెద్దల తరఫున అన్నీ తానై వ్యవహరించారనే అభియోగాలు ఎదుర్కొం టున్న కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి (రాజ్ కసిరెడ్డి)కి చెందిన ఇళ్లు, కార్యా లయాల్లో సిట్ బృందం సోదాలు చేస్తోంది. హైదరాబాద్‌లోని మూడు ప్రాంతాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు.కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఇప్పటివరకు మూడుసార్లు నోటీసులు ఇచ్చినా ఆయన పట్టించుకోలేదు,తన పరిధిలో లేని అంశాల్లో తనను నిందితుడిగా పేర్కొంటారంటూ ఆయన ఎదురు ప్రశ్నలు సంధిం చారు.అనుహ్యంగా విచారణకు హాజరకాలే మద్యం కేసులో విచా రణకు హాజరుకావాలంటూ మార్చి 28, 29వ తేదీల్లో వరుసగా రెండు సార్లు సిట్ నోటీసులు ఇచ్చినా ఆయన పట్టించుకోలేదు. ఈ కేసులో తనకు ఏ ప్రాతిపదికన నోటీసులిచ్చారో చెప్పాలంటూ సిట్ నోటీసుల్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. వాటిలో తాము జోక్యం చేసుకోబోమని కోర్టు స్పష్టం చేసింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు విచారణకు హాజరయ్యేందుకు రాజ్ కసిరెడ్డికి తగినంత సమయమిస్తూ ఏప్రిల్ 9న విచారణకు రావాలంటూ ఏప్రిల్ 5న సిట్ అధికారులు మూడోసారి నోటీసులు ఇచ్చారు. ఈ సారి కూడా ఆయన విచారణకు రాలేదు. ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసేసి పరారైపోయారు. ఈ నేపథ్యంలోనే సిట్ అధికారుల బృందం హైదరాబాద్‌లోని కసిరెడ్డికి చెందిన ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేస్తోంది. దర్యాప్తులో భాగంగా రాజ్ కసిరెడ్డిని విచారిస్తే స్కామ్‌కు సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చేఅవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి ఎక్సైజ్ శాఖలోని పోలీసుల ప్రమేయంపైనా సిట్ విచారిస్తోంది.2019 ఎన్నికలకు ముందు జగన్‌తో కలిసి పనిచేసిన రాజ్ కసిరెడ్డి వైఎస్సార్సీపీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఐటీ సలహాదారుగా నియమితులయ్యారు. ఆ పదవిలో ఉంటూనే తెరవెనుక మద్యం కుంభకోణంలో ప్రధాన పాత్ర పోషించారు. అప్పట్లో ప్రభుత్వమే నిర్వహించిన మద్యం షాపులకు ఖిజే బ్రాండ్ల మద్యంఖి సరఫరాలో ఈయన ఆదేశాలు కీలకంగా పనిచేశాయి. కమీషన్లు చెల్లించిన కంపెనీల నుంచి ప్రతి నెలా 60 కోట్లకు తగ్గకుండా వసూలు చేసి దాదాపు రూ.3000 కోట్ల వరకూ తాడేపల్లి ప్యాలెస్ పెద్దలకు రాజ్ కసిరెడ్డి చేర్చినట్లు సిట్ ఆధారాలు సేకరించినట్లు సమాచారం. లంచాల నెట్‌వర్క్‌ను రూపొందించడంతో పాటు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పేరున్న ఓ నాయకుడితో కలిసి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ప్రత్యేకంగా కార్యాలయమే ఏర్పాటు చేసి దందా నిర్వహించినట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. ఏ మద్యం కంపెనీ నుంచి ఎంత సరుకు కొనుగోలు చేయాలో ఏ రోజు, ఏ బ్రాండ్లు ఎంత మేరకు విక్రయించాలో రాజ్ కసిరెడ్డే నిర్ణయించేవారని సమాచారం.



## నేటి సమాజానికి ఆదర్శప్రాయుడు అంబేద్కర్

### మంత్రి లోకేష్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నానని "ఎక్స్" వేదికగా ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని చెప్పారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణ తంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియా డారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని గుర్తు చేసుకు న్నారు. అసమానతలులేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని స్మరించుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభు త్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని మంత్రి నారా లోకేష్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ, మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.పేద బడుగు వర్గాల అభ్యున్నతికి, విద్యా వికాసానికి కృషి చేస్తామన్నారు.

### అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందాం: సీఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "ఎక్స్" వేదికగా నివాళి అర్పించారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని స్మరించుకున్నారు.. ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 15-04-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.విదియ ఉ.10.55
విశాఖ రా.3.10
వర్జ్యం ఉ.7.37-9.13
దు.ఉ.8.22-9.12, 2) రా.11.24-12.14
శుభసమయం : ఉ.6.10-6.40
రాహుకాలం – మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. అధిక శ్రమ పెరుగుతుంది.

**వృషభం:** అనుకోని అతిథులనుండి శుభవార్తలు అందుకుంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**మిథునం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. తీర్థయాత్రలు చేస్తారు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. రుణబాధలు తీరి ఊరట చెందుతారు.

**సింహం:** పూర్వపు మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. విందు, వినోదాలు పాల్గొంటారు.

**కన్య :** సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలలో నూతనపరిచయాలు.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. అనుకోని ఖర్చులు పెరుగుతాయి.

**వృశ్చికం:** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**మకరం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. దైవ దర్శనాలు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**కుంభం:** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆశ్చర్యం కలిగిస్తుంది. ఖర్చులు పెరుగుతాయి. ప్రయాణాలు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. మిత్రుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గోవుల సహజమరణాలకు రాజకీయాలకు ఆపాదించొద్దు

-2024కి 179గోవులు మృత్యువాత - మూడునెలల్లో 43గోవులు మృతి

- ఎస్వీగోశాలలో గత ఐదేళ్లలో అంతా అవినీతే - టిటిడి ఇఒ శ్యామలరావు సంచలన ప్రకటన



మీడియాతో టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** దేవునితో సమానంగా,గోమాతను తల్లిలా భావించి పూజించే తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని ఎస్వీ గోశాలలో గోవుల సహజమరణాలను రాజకీయాలకు ఆపాదించడం సరైందికాదని టిటిడి ఇఒ జె.శ్యామలరావు స్పష్టం చేశారు. టిటిడి గోశాలలో వంద ఆవులు అనుమానాస్పదంగా మృతి చెందాయని, టిటిడి ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశ్యంతో మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలు నిరాధారనమైనవన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశ్యంతో చేసిన ఆరోపణలను ఇఒ తోసిపుచ్చారు. గత మూడునెలల కాలంలో (జనవరి ,ఫిబ్రవరి,మార్చి)వయోభారం, వ్యాధుల కారణంగా 43 గోవులు మృతి చెందాయన్నారు. అవన్నీ సహజమరణాలేనని తెలిపారు. 2024నాటికి 179 గోవులు మరణించగా, గత టిటిడి ట్రస్ట్ బోర్డు బయటపెట్టలేదని, కాలంచెల్లిన మందులు,పాచిపట్టిన నీరు, పురుగులుపడ్డదాణా అందించారని ఇఒ సంచలన వ్యాఖ్యలు చేశారు. చనిపోయిన గోవుల వివరాలను నమోదు చేయలేదని, టిటిడి విజిలెన్స్ నివేదికల్లో నమోదైనా ఎలాంటి చర్యలు తీసుకోకుండా దాచిపెట్టారని తెలిపారు. గత ఐదేళ్లలో తీవ్ర వ్యాధులతో ఉన్న గోవులను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశమైనా ఏమాత్రంశ్రద్ధ తీసుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల గోశాలలో గోధాణా కాంట్రాక్టర్ వద్ద 78లక్షలు రూపాయలు కమీషన్ నొక్కేశారని ఇఒ శ్యామలరావు సంచలన ఆరోపణ చేశారు. గత ఐదేళ్ళలో ఎస్వీ గోశాలలో అపరిశుభ్ర వాతావరణం తాండవించిందన్నారు. సోమవారం మద్యాహ్నం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో ఇఒ శ్యామలరావు గోవుల మృతిపై మీడియాప్రతినిధుల సమావేశంలో గత ఐదేళ్లలో జరిగిన అవినీతి అక్రమాలు, గోవుల మృతిపై ఫోటోలు, పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. టిటిడి గోశాలలో గోవులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఇఒ శ్యామలరావు అన్నారు. గత ఐదేళ్లలో గోశాలలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని, కనీసం విజిలెన్స్ విచారణకు కూడా అప్పటి ట్రస్ట్ బోర్డు ఛైర్మన్‌లు, గోశాల డైరెక్టర్ హరనాధరెడ్డి అనుమతించలేదని ఇఒ సంచలన వ్యాఖ్యలు చేశారు. గోశాలలో గోవులకు కాలం చెల్లిన మందులు, మందులు ఎక్కడ తయారుచేశారో లేబుల్‌లు కూడా లేని మందులు గోవులకు ఇచ్చినట్లు రికార్డులు ఉన్నాయన్నారు. అప్పట్లో అధికారుల నిర్లక్ష్యం మూలంగా రెండు సార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయన్నారు. దాణా, మందుల సరఫరా కాంట్రాక్ట్‌లోనూ భారీగా అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు వీటిపై చర్యలు చేపట్టామన్నారు. గతంలో విజిలెన్స్ అధికారులను గోశాలలోనికి అనుమతించలేదని, ఇప్పుడు ఎవరైనా గోశాలకు వెళ్ళి సందర్శించవచ్చని అన్నారు. చాలా పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని ఇఒ తెలిపారు. గోవులు ప్రతినెలా సగటున 15 ఆవులు వయోభారం, వ్యాధులతో చనిపోతాయని చెప్పారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 54 లేగదూడలు జన్మించాయన్నారు. అయితే మాజీ ఛైర్మన్ నిరాధారణమైన ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు.

## నిర్మాత బిఆర్ అంబేద్కర్‌కు నివాళి అర్పించిన మంత్రి అనగాని సత్యప్రసాద్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ నివాళులు అర్పించారు. భారత దేశ అగ్రగణ్య మేధావుల్లో బీఆర్ అంబేద్కర్ ఒకరని స్మరించుకున్నారు. ఆధునిక భారత దేశ నిర్మాణంలో ఆయనది చాలా కీలక పాత్ర అని గుర్తుచేసుకున్నారు. దేశంలోని పౌరులందరికీ సమానత్వం, గౌరవం కల్పించాలని పరితపించారని అన్నారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిరంతం పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని తెలిపారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా గళమెత్తిన ఉద్యమకారుడని చెప్పారు. మహిళలు, కార్మికుల హక్కుల సాధన కోసం ముందుండి నడిచిన నేత అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, ఆదర్శాలు నేటికి కూడా ఎంతో ఆచరణీయమని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.బహుజన వర్గాల సంక్షేమానికి అంబేద్కర్ రాజ్యాంగం రాసారన్నారు.అంబేద్కర్ బాటలో సీఎం చంద్రబాబు అడుగులు ముందుకు వేస్తున్నారని తెలిపారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి, అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయం

### మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి నివాళి అర్పించారు. పోనకల్లు గ్రామంలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు,సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం, సమాజంలోని రుగ్మతలపై అంబేద్కర్ తన చివరి శ్వాస వరకు పోరాడారని తెలిపారు. రాజ్యాంగ ఫలాలతో బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. అంబేద్కర్ ది విగ్రహం కాదు దళితుల ఆత్మగౌరవానికి చిహ్నమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అన్నారు. పీ4తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడానికి చంద్రబాబు పాటుపడుతున్నారని చెప్పారు. అంబేద్కర్ కలలు కన్న సమాజం కూటమి పాలనతోనే సాధ్యమని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఉద్ఘాటించారు. అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన తిరిగి ప్రవేశపెడుతున్నందుకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

## అంతరిక్ష కేంద్రంలో అంబేద్కర్‌కు ఘనంగా నివాళి



షార్ బ్రహ్మప్రకాష్ హాల్లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 14 ప్రభాతవార్త** బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను శ్రీహరికోటలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బ్రహ్మప్రకాష్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌తో పాటు పలువురు ప్రముఖులు అంబేద్కర్ చిత్రపటానికి పూజలు చేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో షార్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి,

డిప్యూటీ డైరెక్టర్లు రమేష్‌బాబు, ముత్తుచెలియన్, శంకరన్, గోపీకృష్ణ, షార్‌లోని సీనియర్ మేనేజర్లు, ప్రాజెక్టు డైరెక్టర్లు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకువెళ్తాం డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని రాజ్యాంగాల్లో అత్యుత్తమమైనది మన దేశ రాజ్యాంగం. కుల, మత, జాతి, లింగ వివక్షకు తావు లేకుండా ప్రతి పౌరుడికీ సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్లాఘించారు.ఆ మేరకు జనసేన కార్యాలయం నుంచి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో నేడు ఆయన జయంతిని పురస్కరించుకొని హృదయపూర్వకంగా అంజలి ఘటిస్తున్నాను. ఆర్థికాంశాల కంటే సామాజికపరమైన అంశాలే వెనకబాటుతనానికి కారణాలుగా ఉంటున్నాయని గ్రహించిన మేధావి అంబేద్కర్ గారు. తన జీవితానుభవాలు, ఉన్నత విద్య అందించిన విజ్ఞానం, సమసమాజ స్థాపన చేయాలనే తపనతో రాజ్యాంగ రూపకల్పన యజ్ఞం చేపట్టారు. వెనుకబడిన, పేద, బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలలో ఆత్మన్యూనత పారదోలి విద్యతోపాటు అభివృద్ధిలో సమాన అవకాశాలు కల్పించాలనే అంబేద్కర్ గారి సత్సంకల్పం పాలక వర్గాలకు దిక్సూచిలా ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ గారి స్ఫూర్తిని భావి తరాలకు అందించేందుకు కట్టుబడి ఉంది. ఆ మహనీయుని జీవితంతో ముడిపడిన జన్మభూమి, శిక్షా భూమి, దీక్షాభూమి, చైత్య భూమి, పరినిర్వాణ భూమి ప్రాంతాలను చారిత్రక, సాంస్కృతిక కేంద్రాలుగా అభివృద్ధి చేసింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతి, సంక్షేమంతోపాటు వారి రక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గత పాలకుల హయాంలో డా.సుధాకర్ గారు అవమానకర పరిస్థితిని ఎదుర్కొని చనిపోయిన విషయాన్నీ, కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వైనాన్నీ ఎవరూ మరువరు. ఈ ఘటనలు కేవలం ఉదాహరణలు మాత్రమే. కూటమి పాలనలో ఆయా వర్గాలకు భరోసా కల్పిస్తామన్నారు.

# డా. బిఆర్ అంబేద్కర్ ఆశయాల బాటలో నడుద్దాం

ఆయన స్ఫూర్తితో చిన్నారులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదిగేందుకు కృషిచేయాలి - కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడలోని అంబేద్కర్ స్మృతివనంలోని 125 అడుగుల ఎత్తయిన డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పూల మాలలు ఉంచి ఘన నివాళులు అర్పించారు. బాబా సాహెబ్ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపేందుకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, జీవన ప్రమాణాలు పెంచేందుకు బాబా సాహెబ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలు, ఆలోచనల స్ఫూర్తితో రాష్ట్రం, దేశాభివృద్ధికి సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. భారతదేశ ఖ్యాతిని నలుదిశలా చాటేందుకు గొప్ప కృషిచేసిన మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. సమాజంలో మనం ఇంత స్వేచ్ఛగా, క్రమశిక్షణతో జీవిస్తున్నామంటే దానికి రాజ్యాంగ ఔన్నత్యమే కారణమని, అలాంటి విశిష్ట రాజ్యాంగాన్ని అందించడంలో డా. బీఆర్ అంబేద్కర్ కృషి చాలా గొప్పదని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. నివాళులు అర్పించిన వారిలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాస శిరోమణి, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, దళిత సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విజయవాడ, లెనిన్ సెంటర్, డా. బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ లక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, దేశాభివృద్ధికి డా. బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజనీతిశాస్త్రం, చరిత్ర, ఆర్థికశాస్త్రం.. ఇలా ఒకటి రెండని కాదు ఎన్నో రంగాలకు చెందిన అంశాలపై లోతైన పరిశోధన చేసి, ప్రపంచ మేధావిగా గుర్తింపు సాధించిన మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. భౌగోళికంగా, సాంస్కృతికంగా ఎంతో వైవిధ్యమున్న భారతదేశంలో ప్రజలందరూ మనమందరం భారతీయులం అనే ఐక్యతా భావనతో ముందుకెళ్తున్నారంటే అందుకు డా. బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఔన్నత్యం కారణమని వివరించారు. ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాలు.. ఇలా ఎన్నో విశిష్టతలకు నెలవు భారత రాజ్యాంగమని పేర్కొన్నారు.సమాజానికి సుసంపన్న వనరులుగా ఎదగాలి:.. సామాజిక అసమానతలను విద్యతో రూపుమాపవచ్చని.. డా. బీఆర్ అంబేద్కర్ చేసిన మంచి ఆలోచనలు, ఆశయాల బాటలో యువత నడుస్తూ రాష్ట్రం, దేశాభివృద్ధిలో కీలక భాగస్వాములు కావాలని, సమాజానికి సుసంపన్న వనరులుగా ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. డా. బీఆర్ అంబేద్కర్‌తో అనుబంధం, సంబంధమున్న ప్రాంతాలను పంచతీర్థగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జన్మభూమి, శిక్షాభూమి, దీక్షాభూమి, చైత్యభూమి, పరినిర్వాణ భూమి ప్రాంతాలను చారిత్రక, సాంస్కృతిక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తూ సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు ఎస్సీ గురుకులాల ద్వారా నాణ్యమైన ఉచిత విద్యను, ప్రాజెక్ట్ సంకల్ప్ ద్వారా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు జేఈఈ, ఐఐటీ, సివిల్స్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లతో పాటు వివిధ ఆర్థిక సహాయ పథకాలను అమలుచేస్తున్నట్లు వెల్లడించారు.



అంబేద్కర్ భారీ విగ్రహం వద్ద ఆయన జయంతిని నిర్వహిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా జి.లక్ష్మీశ

# తిరుమల సమాచారం

## సాంప్రదాయాలను పాటిస్తూ శ్రీవారి సుప్రభాతసేవలో అన్నాలెజినోవా

- వెంగమాంబ అన్నప్రసాదకేంద్రంలో రూ.17లక్షలు వితరణ
- స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డింపు



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా అటు హిందూ సాంప్రదాయాలను ఇటు టిటిడి ఆలయ నిబంధనలను పాటిస్తూ ,కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అచ్చతెలుగు ఆడపడచులా ఆమె చీరలో సోమవారం వేకువజామున శ్రీవారి సుప్రభాతసేవలో పాల్గొని దేవదేవుని ఆశీస్సులందుకున్నారు. ఆద్యంతం ఆమె ఆలయంలో భక్తిభావంతో గడిపారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆమె కుమారుడు మార్క్‌శంకర్ పవనోవిచ్ ఇటీవల సింగపూర్‌లో అగ్నిప్రమాదంలో స్వల్పగాయాలతో సురక్షితంగా బయటపడిన విషయం విదితమే. ఆరోగ్యంగా కోలుకోవడంతో కుమారుడి పేరున ముందుగా ఆమె తిరుమలకు చేరుకుని ఆదివారం రాత్రితలనీలాలు సమర్పించారు. వరాహస్వామిని దర్శించుకోవడం విశేషం. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్,సతీమణి అన్నా లెజినోవా కుమారుడు మార్క్‌శంకర్ ఆరోగ్యంగా కోలుకోవడంతో సోమవారం మధ్యాహ్నం తిరుమలలో భక్తులకు అన్నదానం వితరణ చేశారు. స్వయంగా లెజినోవా 17లక్షల రూపాయలు విరాళాల డిడిని టిటిడి అధికారులకు అందజేశారు. మధ్యాహ్నం ఒకపూటకు అయ్యే అన్నదానం ఖర్చు 17లక్షలు రూపాయలు అందించి స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. తోటిభక్తులతో కలసి ఆమె అన్నప్రసాదం స్వీకరించారు. వెంగమాంబ భవనంలో ఆమెను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి మర్యాదపూర్వకంగా కలసి పలకరించారు. అన్నప్రసాదాల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. లెజినోవాను చూడటానికి పవన్ అభిమానులు, కూటమి నేతలతో సందడిగా మారింది. మధ్యాహ్నం ఆమె తిరుమల నుండి బయలుదేరి హైదరాబాద్‌కు వెళ్ళారు. కుమారుడు ఆరోగ్యంగా కోలుకోవడంతో ఆపదమొక్కుల వెంకన్నకు మొక్కులు తీర్చుకునేందుకు వచ్చిన అన్నా లెజినోవా సోమవారం ఉదయం ఆలయంలో,తిరుమలలో పూర్తిగా సాంప్రదాయాలు పాటించారు. అన్నదానం భవనంలో ఆమె శ్రీవారి చిత్రపటానికి హారతి ఇచ్చి కొబ్బరికాయ కొట్టారు. ఆమె సాంప్రదాయ దుస్తులు ధరించి తిరుమలలో ఆద్యంతం భక్తిభావంతోనే గడిపారు.

## మండువేసవిలో ఉరుములు, వడగళ్ల వాన

### - ఘాట్‌లో ఈదురుగాలులు



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండల్లో వేసవిఉష్ణోగ్రతలు 41డిగ్రీలు నమోదై, సూర్యవేడికి భక్తులు విలవిలాడిపోతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. నల్లటిమబ్బులు కమ్ముకుని ఉరుములతో వడగళ్ళవాన కురిసింది. పది నిమిషాలుపైగా తిరుమల, తిరుమల ఘాట్‌రోడ్లపై వర్షం కురిసింది. ఈదురుగాలులు వీచాయి. దీంతో ద్విచక్రవాహనాల్లో ఘాట్‌లో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వేసవిలో కాస్తఉపశమనం కలిగించేలా వాన కురిసింది. మళ్ళీ ఎప్పుడు వస్తావు వానా అంటూ భక్తులు ఆలయం ముందు వేడుకున్నారు. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. బలమైన గాలులు వీస్తున్నాయి.

## శ్రీవారి అనుగ్రహంతో శుభాలు కలగాలి



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. సోమవారం ఉదయం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సివి భాస్కర్‌రెడ్డి, ఏపి ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్ రామకోటేశ్వరరావు, భారత ఫీల్డింగ్ కోచ్ టీం దిలీప్ శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమల కదంబవనంలో మంటలు



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి మండుతుండటంతో సోమవారం మధ్యాహ్నం 2.30గంటల ప్రాంతంలో తిరుమలలోని హెచ్‌విసి ప్రాంతంలో ఉన్న కదంబవనంలో అగ్నిమంటలు వ్యాపించాయి. ఈ మంటలు ఎలా వ్యాపించాయనేది తెలియకపోయినా ఆ ప్రాంతంలో భక్తులు ఎవరైనా అగ్గిపుల్లగీయడంగానీ, సిగరెట్‌ముక్క పడేయడం వల్ల జరిగి ఉంటుందని భావిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, విజిలెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు పూర్తిగా అదుపులోకి తెచ్చారు.దీంతో పెద్ద నష్టం తప్పింది. ఈ ప్రాంతంలోని మార్గంలో భక్తులు కూడా సంచరిస్తుంటారు.

# అనంతమైన పరమాత్ముని ఆరాధించి మోక్షమొందాలి!

## కాషాయంతో కళ కళ లాడిన శుకబ్రహ్మాశ్రమం

## దేశ నలుమూలల నుంచి పీఠాధిపతులు రాక


**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 14 ప్రభాతవార్త** అనంతమైన పరమాత్ముని ఆరాధించి మోక్షం మొందాలని గుంటూరు నంబూద్రి ఆశ్రమం పీఠాధిపతి యోగినిచంద్రకాళీమాతాజీ పిలుపు నిచ్చారు.సోమవారం ఆశ్రమంలోని ప్రసంగాల వేదిక మీద ఆమె మాట్లాడుతూ గురువు అవసరాన్ని, ప్రాధాన్యతను వివరించారు. తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్న జీవనది స్వర్ణముఖి వడ్డున వెలసిన శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో ఆరాధనోత్సవాలకు దేశ నలు మూలల నుంచి మఠాధి పతులు, పీఠాధిపతులు కదలి వచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ఆశ్రమం వరకు కాషాయంతో శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం కళ కళ లాడింది.ఆశ్రమ పీఠాధిపతి విద్యాస్వారూపానందగిరి స్వామి పర్యవేక్షణలో ఆరాధనోత్సవాల కార్యక్రమాలు సాగుతున్నాయి. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు విస్తృత స్థాయి ఏర్పాట్లు చేసినట్లు పీఠాధిపతి వివరించారు. మట్టిణి మాణిక్యంగా అలాగే ఏమి తెలియని వ్యక్తిని మేధావిగా తీర్చి దిద్దే శక్తి ఒక్క గురువుకే ఉందని నంబూరు పీఠాధిపతి చంద్రకాళీమాతాజి అన్నారు. సోమవారం నాటి కార్యక్రమాలకు ఆమె ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఆమె గురువు గొప్పతనం గురించి వివరిస్తూ గురుబోధనలతో అజ్ఞాని విజ్ఞాని కాగలడన్నారు. గురువు అనుగ్రహం చేత ఎంతో విజ్ఞానాన్ని సంపాదిస్తున్నాడని కానీ గురుబోధనల్లోని ఆధ్యాత్మిక చింతనను విస్మరిస్తున్నారన్నారు. మనల్ని పుట్టించిన భగవంతుని ఆరాధనను విస్తరిస్తున్నారు.

## అల్లూరు రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి వేడుకలు

**దొరవారిసత్రం ఏప్రిల్ 14 ప్రభాత వార్త.** తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం శ్రీదనమల్లి పంచాయితీ కె.పి.వి. కండ్రిగ గ్రామంలో వై.యస్.ఆర్.సి.పి మండల అధ్యక్షులు అల్లూరు రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా వైఎస్‌ఆర్సిపి మండల అధ్యక్షులు రాహుల్ రెడ్డి మాట్లాడుతూ వెనకబడిన ప్రజల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని అలాంటి మహోన్నత వ్యక్తి ఆలోచనలలను మనమందరం ముందుకు తీసుకుపోవాలని కోరారు.అయితే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో భారత రాజ్యాంగాన్ని కాకుండా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎంప్లాయిస్ అండ్ పెన్సనర్ల విభాగ అధ్యక్షుడు ఉన్నారు.

## భర్త చేతిలో నిండు గర్భిణి దారుణ హత్య!

**విశాఖపట్నం, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):** భర్త చేతిలో నిండు గర్భిణీని దారుణ హత్య..!!!విశాఖ మరో లో దారుణ ఘట!!అనుమానపు మనస్పర్ధలతో ఇద్దరి మధ్య ఘర్షణలు..!!!నిందితుడుని అదుపులోకి తీసుకున్న పోలీసులుమానవ సంబంధాలు మంట గలిసిపోతున్నాయి. పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధి వుడా కాలనీలో నూరేళ్లు తనకు తోడు ఉంటానని నమ్మబలికిన భర్త నిండు గర్భిణీ అయిన తన భార్యను అతికిరాతంగా హత్య చేశాడు.ఈ సంఘటన స్థానికంగా కలకాలం రేపింది. నిండు గర్భిణీ భర్త క్షణికా వేశానికి మృతి చెందడంపై స్థానికులు కంటతడి పెట్టారు. పీఎం పాలెం పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.



వార్త

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేడు.

-ఎమర్సన్

# కాటేస్తున్న కల్తీ పాలు


మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో కల్తీ రానురాను పెరిగిపోతున్నది. తాగే నీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ, అదీ ఇదీ అని తేడాలేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. మానవ మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదంగా మారుతున్నా పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగే వారు,అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. దీనిని అరికట్టేందుకు ఎన్నో చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది అధికారులు ఉన్నారు. కోట్లాది రూపాయల జీతభత్యాలు తీసుకుంటున్నారు. కానీ కల్తీని నియంత్రించడం అటుంచి రోజురోజుకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ కల్తీ భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా మనదేశంలో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయనే సంకేతాలు వెలువడుతున్నాయి. కొందరు దళారులు, వ్యాపారులు లాభాలకోసం పప్పుదినుసులు, మసాలాలు, నిత్యావసర వస్తువుల సరుకుల్లో కల్తీ చేస్తున్నారు. గత నెలలో హైదరాబాద్‌లో ఏకంగా కుళ్లిపోయిన మాంసం ఏకంగా క్వింటాళ్ల కొద్దీ అధికారుల దాడుల్లో పట్టుబడ్డాయి. ఈ మాంసం కుళ్లిన వాసన రాకుండా వెనిగర్ లాంటివి చల్లి హోటళ్లకు సరఫరా చేస్తున్నారు. ఇది ఏనాటి నుంచో జరుగుతున్నట్లు సమాచారం. ఇక పాలల్లో కల్తీ అదుపు లేకుండాపోతున్నది. వాస్తవంగా కల్తీ అడ్డుకట్ట ప్రమాణాల చట్టం 2006లోనే తీసుకువచ్చినా అమలు విషయం అంతగా పట్టించుకునేవారే లేకుండాపోయారు. భారత్ ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ అమలు గూర్చి దాదాపు మరిచిపోయారనే చెప్పొచ్చు. 1947లో వంటనూనెల నియంత్రణ చట్టం 1995లో నిత్యావసర సరుకుల నియంత్రణ చట్టం అన్నింటి కంటే ముఖ్యంగా 1954 నాటి ఆహార కల్తీ నిరోధక చట్టాన్నిదాదాపు మరిచిపోయారనే చెప్పొచ్చు.ఇక పాలల్లో కల్తీ ఇటీవల కాలంలో బాగా పెరిగిపోయిందనే చెప్పొచ్చు. డిమాండ్‌కు తగినట్లు ఉత్పత్తి లేకపోవడంతో ఆ వ్యత్యాసాన్ని పూడ్చేందుకు రకరకాల మార్గాల్లో కృత్రిమ పాలను తయారు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ పాలు, టీ తాగడం అలవాటు కావడంతో వినియోగం పెరుగుతున్నదనే చెప్పొచ్చు. పెరుగు, మజ్జిగా నిత్యం తీసుకోవడంతోపాటు పాలపదార్థాలతో తయారయ్యే స్వీట్ల వాడకం కూడా పెరిగిపోతున్నది. 2024లో విడుదలైన గృహవినియోగ వ్యయ సర్వే నివేదిక ప్రకారం పప్పులు, తృణధాన్యాల కంటే ఎక్కువ డబ్బును పాల కోసం ఖర్చు చేస్తున్నారు.కానీ వారు ఆశించిన మేరకు స్వచ్ఛమైనపాలు లభించడం లేదు. ముఖ్యంగా చిక్కగా ఉండే పాలంటే ఇష్టపడుతున్నారనే బలహీనతను సొమ్ము చేసుకునేందుకు కొందరు దళారులు భారీఎత్తున కల్తీకి పాల్పడుతున్న విషయం తరచుగా బయట పడుతున్నది. గ్లూకోజ్ ద్రావణం, రవ్వ, ఎసిటిక్ ఆసిడ్ వంటివికలిపి నకిలీ పాలనుతయారు చేస్తున్న ముఠా ఒకటి హైదరాబాద్‌లో పట్టుబడింది. ప్రమాదకరమైన మాల్టోడెక్స్‌ట్రిన్, పామాయిల్‌ను పేస్ట్‌లా చేసి పాలల్లో కలిపి అమ్ముకుంటున్న కొందరు దళారులు రాయలసీమ ప్రాంతాల్లో పట్టుబడ్డారు. తెలుగు రాష్ట్రాల్లోనేకాదు రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో అమ్ముతున్న పాలల్లో కూడా కల్తీ భారీగానే జరుగుతున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కల్తీ పాలతో ముఖ్యంగా భావిభారత పౌరులుగా ఎదగాల్సిన బాలబాలికలు అనేక రుగ్మతలకు గురవుతున్నారనే ఆందోళన వ్యక్తంచేసిన అత్యున్నత న్యాయస్థానం ఈ దుర్మార్గాన్ని అణచివేసింది. తగిన మార్గ దర్శకాలను దాదాపు దశాబ్ద క్రితమే జారీ చేసింది. అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న కల్తీ రాయుళ్లకు జైలు శిక్షను ఆరునెలల నుంచి సంవత్సరానికి పెంచాలని సూచించింది. కల్తీపాలను సేవిస్తే అజీర్తి సమస్యలతో ప్రారంభమయ్యే కడుపు నొప్పితోపాటు మూత్ర పిండాలు, కాలేయం, నాడీ వ్యవస్థపై ప్రభావం పడుతుందని వైద్య నిపుణులు ఏనాటి నుంచో హెచ్చరిస్తున్నారు. అంతేకాదు రసాయనికాలతో కూడిన పాలను దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్ వచ్చే అవకాశం ఉందని కూడా వైద్యులు అభిప్రాయపడుతున్నారు. ఇక పాలల్లో చిక్కదనం రావాలని, ఇటీవల కాలంలో ప్రొటీన్‌ను పెంచేందుకు ప్రమాదకరమైన మైలమన్ రసాయనిక పొడిని కలుపుతున్నారు. మరికొన్ని సందర్భాల్లో పశువులకు గాలికుంటు లాంటి వ్యాధులు సోకినప్పుడు పాలు పితకకూడదు. కానీ అవేమీ పాటించడం లేదు. ఇలాంటి పాలద్వారా చేసే రకరకాల తీపి పదార్థాలు కూడా కలుషితమైపోతున్నాయి. ఈ దురాఘాతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీం కోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. ఇప్పటికైనా పాలకులు కల్తీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. కొత్త చట్టాల సంగతి దేవుడెరుగు. ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. అంతేకాదు మామూళ్ల కోసమో, అలక్ష్యంతోనో ఈ కల్తీని నిరోధించడంలో విఫలమవుతున్న అధికారులపై కూడా పటిష్టమైన చర్యలు చేపట్టాలి.

ఒక రాజ్యంలో నివసించే ప్రజల భాషను తెలుసుకోకుండా, ప్రజాభిప్రాయం తెలుసుకోవడం సాధ్యం కాదు.



బార్కర్

చదువుని మించిన ధనం అన్నది లేనే లేదు. అది మంచి రోజులలో ఆభరణంగా ఉంటూ, చెడు రోజులలో ఆశ్రయాన్ని కల్పిస్తుంది.



అరిస్టాటిల్


# పబ్లిక్ సర్వెంట్లలో జవాబుదారీ అవసరం!

**ముఖ్యమంత్రి, మంత్రులు, యంఎల్‌ఎలు, జిల్లా అధికారులు తమవద్దకు వచ్చిన ఫిర్యాదులు పరిష్కారం చేయటంతోపాటు సమస్య తమవద్దకు వచ్చే దాకా చేయకపోవటానికి కారణాలు ఏమిటో తగు రుజువులతో అధికారుల నుండి సంజాయిషీ కోరి తదనుగుణంగా శాఖాపరమైన చర్యలకి ఉపక్రమిస్తే భవిష్యత్తులో తప్పిదాలు పునరావృతం కాకుండా ఉంటాయి. అంతేకాకుండా ఉద్దేశ్యపూర్వకంగా ఎవరి విషయంలో అయినా, ఏ ప్రభుత్వశాఖ అధికారి అయినా, ఏస్థాయి అధికారి లేక ఉద్యోగి అయినా ఏచట్టాన్ని అయినా నిర్వీర్యం చేసినా లేక అధికార దుర్వినియోగం చేసినా గాని ప్రభుత్వమే ప్రాసిక్యూషన్ చర్యలు చేపట్టటం లేక బాధితులు ఎవరి అనుమతులు లేకుండా నేరుగా సివిల్, క్రిమినల్ చర్యలు చేపట్టటానికి వీలుగా అవసరమైన చట్టాల సవరణలుచేస్తే ఇంకా మంచి ఫలితాలు ఉంటాయి.**



డి.వి.లక్ష్మీనారాయణ

పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగం, చట్టాల నిర్వీర్యం చేయకుండా నిరోధించటానికి ఆటంకం కలిగిస్తున్న 'సదుద్దేశ్య చర్యలకు రక్షణ' పేరుతో అవినీతి నిరోధక చట్టంలోను, నేర విచారణా చట్టంలో ఇంకా ఇతర చట్టాలలో దుర్వినియోగం అవుతున్న నిబంధనలను రద్దు చేయవలసిన అవసరం ఎంతైనాఉంది. తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచినా గానిఇంకా పాత,కొత్త భూసమస్యలు ఇతర సమస్యల పరిష్కారంకోసం నిత్యం బాధితులు పెద్ద సంఖ్యలో గుంపులుగా తిరునాళ్ల మాదిరి ముఖ్యమంత్రి, మంత్రులు, యంఎల్‌ఎలను, జిల్లా అధికారులను ఆశ్రయిస్తున్నారు. వారు సదరు అర్జీలను సంబంధిత అధికారులకు తగు చర్యల నిమిత్తం పంపిస్తున్నారు. వీళ్ల స్థాయిలో నిర్ణయాలు తీసుకోవాల్సిన అంశాలలో మాత్రమే సహజంగా బాధితులు కొద్ది సంఖ్యలో వీళ్లదగ్గరకు రావాలి.కాని తద్విరుద్ధంగా ప్రతి చిన్న సమస్య నుండి పరువు మర్యాదల అంశాలతోసహా జీవన్మరణ సమస్యలదాకా మంత్రులు,పబ్లిక్ సర్వెంట్లు, రాజకీయ ప్రముఖుల వద్ద తిరునాళ్ల మాదిరి గుంపులుగా బాధితులు గంటల తరబడి క్యూలో నిల్చుని మొరపెట్టుకుంటున్నారు. అనేక ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతి చిన్నపనికి సైతం తరచుగా చట్టాలు కనుమరుగై రాజకీయ జోక్యం, పనిభారం, వ్యక్తిగత ప్రయోజనాలు ప్రభావం చూపిస్తున్నాయి. అన్నిప్రభుత్వ కార్యాలయాలలో సిబ్బంది, అధికారులు, ఆర్థిక వనరుల కొరత పట్టిపీడిస్తున్నాయి. అయితే సిబ్బంది అధికారుల కొరత ఉంటే అందించేసేవలు, ఫిర్యాదులు, సమస్యల పరిష్కారం జాప్యం జరుగుతుంది. అంతేకాని అవినీతి, అధికార దుర్వినియోగం, చట్టాల నిర్వీర్యం ఎందుకు జరుగుతుంది? ఇక గత్యంతరం లేక న్యాయభిక్ష కోసం దిగువ కోర్టు నుండి రాష్ట్ర దేశఉన్నత న్యాయస్థానాల వరకువేలు,లక్షల సంఖ్యలో నిరీక్షిస్తున్నారు. న్యాయస్థానాలపై మోయలేని భారాన్ని మోపుతున్నారు. వాస్తవానికి పబ్లిక్ సర్వెంట్లలో అధిక శాతం సేవాభావంతోనే విధులు నిర్వహిస్తున్నారు. కాని దారితప్పిన కొంతమందితోనే ప్రభుత్వ సేవకుల పరువు ప్రతిష్ఠలు దిగజారుతున్నాయి. ఫలితంగా పలువురు పబ్లిక్ సర్వెంట్లు ప్రజాసేవకులుగా కాకుండా ప్రజా పెత్తందార్లుగా కొనసాగుతున్నారని బాధితుల ఆవేదనగా ఉంది. ఇక అసలు పబ్లిక్ సర్వెంట్ల అవినీతికి రాచ మార్గాలు ఎలా ఉంటాయంటే మొదటిది ఒక వ్యక్తి తను చట్ట విరుద్ధంగా ఆర్థికపరంగా ఇతరత్రా ప్రయోజనం పొంది అందుకు సహకరించిన పబ్లిక్‌సర్వెంటుకి లభించిన ప్రయోజనంలో లంచం రూపంలో వాటా ఇవ్వటం, ఈ విషయంలో అటు లబ్ధిదారుకి ఇటు వబ్లిక్ సర్వెంట్కి ఇద్దరికి ఉభయ తారకంగా ప్రయోజనమే కాబట్టి ఎవరికీ అభ్యతరంఉండదు. ఇక రెండవది మరొక వ్యక్తి చట్టం పరిధిలో ప్రభుత్వ సేవ లభించటం లేక సమస్య/ ఫిర్యాదు పరిష్కారం కావటం కోసం పబ్లిక్ సర్వెంట్లకి ప్రతిఫలం ముట్టచెప్పటం. ఇది తప్పనిసరి తద్దినంలా తయారయింది. ప్రతిఫలం అందకపోతే సంవత్సరాలు గడిచినా అతీగతి ఉండదు. కొన్ని సందర్భాలలో అసలు పనికాదు. ఆపరిస్థితిలో మనం కోర్టు ద్వారా న్యాయం పొందాలంటే ఖర్చులు సుమారు ఒక లక్ష దాక ఖర్చుకావచ్చు. అదే పబ్లిక్ సర్వెంట్‌కి కోర్టు ఖర్చులో సగంఇస్తే పనితేలిగ్గా అయిపోతుంది. న్యాయపోరాటంతో అయ్యే ఖర్చులు లెక్కవేసుకుంటే లంచం ఇవ్వటమే తక్కువ ఖర్చు. ఇక పబ్లిక్ సర్వెంట్‌లు అధికార దుర్వినియోగానికి, చట్టాల నిర్వీర్యానికి పాల్పడుతున్నారని, ఇంకా తమ అర్జీలు లేక సమస్యలు సంవత్సరాలుగా పరిష్కారం చేయటంలేదని



వేలు, లక్షలలో బాధితులు కనిపించని దేవుళ్లందరికి కనిపించిన ప్రతి పబ్లిక్ సర్వెంట్కి మొరపెట్టుకుంటున్నారు. అందుకు కారణం పబ్లిక్ సర్వెంట్లకి 'రక్షణ' పేరుతో ఉన్న నిబంధనల కవచాలు. ఈ రక్షణ కవచాలు ధరించి ఒక శాతంగా ఉన్న పబ్లిక్ సర్వెంట్లు 99 శాతంగా ఉన్న ప్రభుత్వ సేవలు పొందే అర్జీదారులు/ తమ సమస్యల పరిష్కారం కోరేఫిర్యాదుదారులను శాసిస్తున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం వేధిస్తున్నారు. చట్టాలను నిర్వీర్యం లేక దుర్వినియోగంచేసి కష్ట, నష్టాలకు గురిచేస్తున్నారు. వేధింపులకు గురవుతారనే అనుమానంతో రక్షణ పేరుతో ఒక శాతం పబ్లిక్ సర్వెంట్లకి 99శాతం ప్రజలను బలిచేయటం న్యాయం కాదు. మనలను పరిపాలించిన తెల్లదొరలు భారతీయులను అన్ని విధాల అణగదొక్కటానికి అప్పట్లో ఉన్నతాధికారులుగా ఎక్కువ తెల్లదొరలే కాబట్టి పబ్లిక్ సర్వెంట్లకి ప్రజలపై అపరిమిత అధికారాలు ఇచ్చారు. పబ్లిక్ సర్వెంట్లకి పరిమిత అధికారాలు ఉండాలి. అంతేకాని ప్రశ్నించటానికి వీలులేని అధికారాలు దేనికి? ప్రజాస్వామ్య దేశమని మనం గర్వంగా చెప్పుకుంటున్న మన దేశంలో ఇంకా పబ్లిక్ సర్వెంట్లకి నిరంకుశ అధికారాలు కొనసాగటం దురదృష్టకరం. పబ్లిక్ సర్వెంట్లకి ఆరక్షణ నిబంధనలు లేకపోతే కేసుల భయంతో పబ్లిక్ సర్వెంట్లు నిర్భయంగా విధులు నిర్వహించలేరని ఒక వాదనగా ఉంది. ఆ వాదన ఏమాత్రం సమర్థనీయం కాదు. ఎందుకంటే ఒక ఉద్యోగి నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులో తన విధి నిర్వహిస్తే అందుకు తగిన ఆధారాలుంటాయి. చేయని నేరాలను అంటకట్టి తప్పుడు కేసులుపెట్టే బాపతుసామాన్య ప్రజానీకంలో నూటికి ఒక్కరు ఉంటారు. ఆ సందర్భంలో అన్ని రుజువులు పబ్లిక్ సర్వెంట్ల అందుబాటులోఉంటాయి. కాబట్టి వెంటనే నిరూపించి బయటపడటం పెద్ద కష్టం ఏమికాదు. అదే పబ్లిక్ సర్వెంట్ చట్ట దుర్వినియోగం లేక నిర్వీర్యం నిరూపించాలంటే సామాన్య ప్రజానీకానికి అసాధ్యం. సంఘటిత పబ్లిక్ సర్వెంట్స్‌ని అసంఘటిత సామాన్య బాధితులు ఎదుర్కోలేరు. ఒక సామాన్య పౌరుని విషయంలో సైతం ఏచట్టాన్ని నిర్వీర్యం చేసినా లేక దుర్వినియోగం చేసినా కేసుల్లో ఇరుక్కుని బెయిల్ కోసం కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితివస్తే అధికారంలో ఏపార్టీ ఉన్నా గాని పబ్లిక్ సర్వెంట్లు చట్టాలకి అనుగుణంగా మాత్రమే విధులు నిర్వహిస్తారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు కాబట్టే సామాన్య ప్రజానీకం జీవచ్ఛవాల మాదిరి భారంగా బ్రతుకు లీడుస్తున్నారు. ఈ దుస్థితిలో అధికారబలం, మందిబలం, ధనబలం, ఏదోకటి ఉన్నవాళ్లకి ఏదైనా సమస్యవస్తే వాళ్లకి అందుబాటులో ఉన్న అధికారంతో, మంది మార్బలంతో లేకపోతే గోతాలతో డబ్బు గుమ్మరించి ఏదోవిధంగా పరిష్కారం చేసుకుంటారు. అదే పైన తెల్పిన త్రివిధ బలాలలో ఏ ఒక్కటిలేని రెక్కాడితేకాని డొక్కాడని పేదలకి, లేక కనీస అవసరాలు మినహా పెద్ద ఖర్చులు వస్తే తట్టుకోలేని మధ్య తరగతి ప్రజానీకానికి ఏ చిన్న సమస్య ఎదురైనా పెద్ద గండంగా పరిణమిస్తుంది. అయితే అలాంటి వారికి ప్రభుత్వ కార్యాలయాలలో, న్యాయస్థానాలతో అవసరం ఎందుకు వస్తుంది అనే ప్రశ్న ఉదయించవచ్చు. బీదవారికి సమస్యలు ఏమి ఉండవు అనుకోటానికి వీలులేదు. అసలు పేదరికమే ఒక పెద్దసమస్య. దానికి అనుబంధంగా అనేక సమస్యలు కొలువుతీరి ఉంటాయి. అప్పుడు సమస్యలు భరించలేక, అన్యాయాన్ని ఎదుర్కోలేక న్యాయాన్ని కొనలేక(అంటేన్యాయ పోరాటానికి అయ్యే ఖర్చులు భరించలేక) 'ఓ కాలమా నీకిది న్యాయమా?' అని ప్రశ్నిస్తూ 'కరుణలేని కాలం కసిరి కాటు వేసే బ్రతుకే రగిలే చితి అయిపోయే' అని తీవ్ర మానసిక వేదనతో దుఖించే దీనులను అదుకోవటం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత కాదా. అందువలన ముఖ్యమంత్రి, మంత్రులు, యంఎల్‌ఎలు, జిల్లా అధికారులు తమవద్దకు వచ్చిన ఫిర్యాదులు పరిష్కారం చేయటంతోపాటు సమస్య తమవద్దకు వచ్చే దాకా చేయకపోవటానికి కారణాలు ఏమిటో తగు రుజువులతో అధికారుల నుండి సంజాయిషీ కోరి తదనుగుణంగా అధికారులపై శాఖాపరమైన చర్యలకి ఉపక్రమిస్తే భవిష్యత్తులో తప్పిదాలు పునరావృతం కాకుండా ఉంటాయి. అంతేకాకుండా ఉద్దేశ్యపూర్వకంగా ఎవరి విషయంలో అయినా, ఏ ప్రభుత్వ శాఖ అధికారి అయినా, ఏ స్థాయి అధికారి లేక ఉద్యోగి అయినా ఏ చట్టాన్ని అయినా నిర్వీర్యం చేసినా లేక అధికార దుర్వినియోగం చేసినా గాని ప్రభుత్వమే ప్రాసిక్యూషన్ చర్యలు చేపట్టటం లేక బాధితులు ఎవరి అనుమతులు లేకుండా నేరుగా సివిల్, క్రిమినల్ చర్యలు చేపట్టటానికి వీలుగా అవసరమైన చట్టాల సవరణలు చేస్తే ఇంకా మంచి ఫలితాలు ఉంటాయి. ●

# పేపర్ లీక్ బంగారు భవిష్యత్‌కు గొడ్డలిపెట్టు!


బుగ్గన మధుసూదనరెడ్డి

పేపర్ లీక్ వ్యవహారం అనేది ఈ రోజుదికాదు గతంలో సైతం పలు సందర్భాలలో విద్యార్థుల బంగారు భవిష్యత్‌తో ఈ పేపర్ లీక్ వ్యవహారం ఆటలాడుకున్న విషయం మనందరికీ విధితమే. ముఖ్యంగా పేపర్ లీక్ జరిగే అవకాశం ఏ మాత్రం జరుగని రీతిలో సాంకేతికంగా మనం ఎంతో అభివృద్ధి పథంలో పయనిస్తున్నప్పటికి ఈ సమాజంలో లాలూచి పడే వ్యక్తులు ఏదో ఒక మూలాన ఉండటం వలన ఇప్పటికీ ఏదో ఒక సందర్భంలో పబ్లిక్ పరీక్షల సమయాన ఏదేని సబ్జెక్టుకు సంబంధించి ఈ పేపర్ లీక్ ఉదంతం సంభవిస్తూ బాగా కష్టపడి చదివే విద్యార్థులు నోట్లో మట్టికొట్టేలా ఈ అనారోగ్య వాతావరణం పొడచూపుతుండటం నిజంగా అత్యంత దురదృష్టకరమైన విషయం. ఇందుకు ప్రధాన కారణం ఈ సమాజంలో ఆర్థికంగా, రాజకీయంగా బాగా పలుకుబడి వున్న వ్యక్తుల అండదండలతో దానికి సంబంధించిన శాఖలో పనిచేసే వ్యక్తులు డబ్బుకు ఆశపడి తిన్నింటి వాసాలు లెక్కబెట్టే రీతిలో వ్యవహారిస్తూ మన భారతదేశ విద్యావ్యవస్థకే,పబ్లిక్ పరీక్షలు నిర్వహించే వారి ఉనికినే భ్రష్టుపట్టించేలా వ్యవహరించే వారి తీరుతెన్నులు ఈ ప్రజాస్వామ్యనికి సంబంధించి ఓ సిగ్గుచేటైన,హేయమైన విషయం అనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో సైతంఈ మధ్యనే లీక్ వ్యవహారం ఒకటి బయటకు రావడం ఒక పెను సంచలనానికి కారణభూతమైంది. కనీసం తరచుగా సంభవిస్తున్న ఈ చేదు అనుభవాలను దృష్టిలోపెట్టుకొని అయిన విద్యాశాఖకు చెందిన వారుగాని పబ్లిక్ పరీక్షలు నిర్వహించే బోర్డు వారిలో ఎవరైనాగాని లేక ఆయా శాఖకుచెందిన ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ఇలాంటి అనారోగ్య, అనాగరిక రీతిలో ఒకవేళ కాసులకు కకృతిపడి మరీ ఈ పేపర్ లీక్ వ్యవహారంలో పాలుపంచుకుంటే మాత్రం అంతకు మించిన పాపం వారికి మరొకటి ఉండదు. ఎందుకంటే పబ్లిక్ పరీక్షల సమయాన ఈ పేపర్‌లీక్ ఉదంతాలు బయటకు పొక్కితేమాత్రం అనవసరంగా బాగా చదువుకునే విద్యార్థుల, సరస్వతిపుత్రుల ప్రిపరేషను పై అది తీవ్రప్రభావం చూపి వారి చదువు అటకెక్కే ప్రమాదం సైతం బాగాపొంచి ఉంటుంది. ఎలాగంటే బాగా డబ్బు, పలుకుబడి ఉండి విద్య సరిగా అబ్బని విద్యార్థుల కోసం ఇలాంటి చట్టవిరుద్ధమైన పేపర్ లీక్‌కు ఎవరైనా ఉపక్రమిస్తే ఎంతైనాఅది బాగా చదువులో ముందుండే వేలాది మంది విద్యార్థుల మెడకు కచ్చితంగా ఒక ఉరి కంభం,ఒక ఉరి కొయ్యను బిగించడం క్రిందకు వస్తుంది తప్ప మరొకటి కాదు. ఏదిఏమైన మన రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆయా విద్యాశాఖ మాత్యులు, ఆయా రంగానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, పబ్లిక్ పరీక్షలు నిర్వహించే బోర్డు పెద్దలు ఈ పేపర్ లీక్‌వ్యవహారం విషయంలో మరోసారి ఎంతమాత్రం తప్పుదొర్లకుండాచట్టరీత్యా అత్యంత కఠి నంగా వ్యవహారించాల్సిన గురుతర బాధ్యత వారందరిపై ఎంతైనావుంది. ఏమైనా తరచుగాసంభవిస్తున్న ఈ పేపర్ లీక్ వ్యవహారం మన భారతదేశ విద్యావ్యవస్థకే ఒక మాయ ని మచ్చ వంటిది. ఒక విధంగా ఈఅనారోగ్య వాతావరణం పొడచూపడం అనేది మన విద్యావ్యవస్థ కీర్తి, ప్రతిష్టలకే కచ్చితంగా మసక బార్చే వ్యవహారం ఈ పేపర్ లీక్ ఉదం తం. ఇందులో ఎలాంటి సందేహానికి తావులేదు. అన్నింటికి మించి ముమ్ముందు రాబోయే అకాడమిక్ సంవత్సరం లోనైనా ఈ పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలలో విద్యావ్యవస్థకు ఇలాంటి అప్రతిష్టతెచ్చే ఈ పేపర్ లీక్ వ్యవహారం తలెత్తకుండా విద్యార్థుల భవిత అధోగతి పాలు కాకుండా చట్టరీత్యా చాలా కఠినచర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఆయా రాష్ట్ర విద్యాశాఖ వారిపై, పబ్లిక్ పరీక్షలు నిర్వహించేబోర్డు అధికారులపై ఎంతైనా వుంది. రేపటి మన భారతదేశ అభివృద్ధిలో పాలుపంచుకో బోయే సరస్వతి జ్ఞానపుత్రుల జీవితాలు ముమ్ముందు ఉజ్వలంగా మరో పది కాలాల పాటు దిగ్విజయంగా వర్థిల్లాలి. ●

# పాత స్నేహానికి కొత్త పొత్తు పొడుపు

అప్పన్న గొనప

తమిళనాడు రాజకీయాల్లో కొత్త ఊపిరి పోస్తున్న బిజెపి – అన్నాడీఎంకే పొత్తు 2026 ఎన్నికలను కేంద్రంగా చేసుకొని భారత రాజకీయ రంగస్థలంపై తన ప్రభావాన్ని చూపించబోతుంది. గతంలో విడిపోయిన ఈ రెండుపార్టీలు మళ్లీ చేతులు కలిపిన విషయం ద్వారా, ఒక రాష్ట్ర రాజకీయ పునర్నిర్మాణానికి వేదిక సిద్ధమవుతోంది. ఈ పొత్తు వెనుక ఉన్న వ్యూహాలు, బిజెపికి దక్షి ణ భారతంలో పట్టు సాధించే ప్రణాళికలు, అన్నాడీఎంకేకు ప్రజాధారణ పునః స్థాపన లక్ష్యాలు మొదలైన అంశాలు పరిశీలించాల్సిన అవసరం ఉంది. 2019-2021 ఎన్నికల నాటికే బిజెపి – అన్నాడీఎంకె పొత్తు తెగిపోయింది. జయలలిత మృతితో అన్నాడీఎంకేలో నాయకత్వ లోపం స్పష్టంగా కనిపించింది. మోడీ షా జంట బిజెపిని జాతీయ స్థాయిలో బలంగా తీర్చిదిద్దుతున్న వేళ, తమిళనాడు మాత్రం ఎప్పటికీ ఆ పార్టీకి అజేయంగా మిగిలింది. గతంలో రాజనీతి గతంగా జరిగిన విభేదాలు, బిజెపికి వ్యతిరేకంగా ఉన్న తమిళ జాతీయతా భావాలు అన్నాడీఎంకెను తొలగించాయి. కానీ ఇప్పుడు, రాష్ట్రంలో డిఎంకెకు వ్యతిరేకంగా ఏర్పడిన అసంతృప్తిని వాణిజ్యపరంగా ఉపయోగించుకోవడానికి ఈ పొత్తు తిరిగి రూపొందించబడింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి మరోసారి అధికారంలోకి రావడంతో పాటు, దేశంలో విపక్షాలు గందరగోళ స్థితిలో ఉన్నాయి. ఈ ఫలితాలు తమిళనాడు పార్టీలను కొత్త దారిలో నడిపించాయి. డిఎంకెకు వ్యతిరేకంగా ఒక కూటమి అవసరం ఏర్పడింది. దాంతో అన్నాడీఎంకె, బిజెపి కలిసి తిరిగి సమరశంఖం మోగించాయి. ఇక్కడ ప్రధానంగా మోడీకి వ్యతిరేకంగా ఓటింగ్" అనే భావన కన్నా 'డిఎంకెకు వ్యతిరేకంగా' ఓటింగ్‌ను మలచే ప్రయత్నం బిజెపి చేసింది. ఇది బిజెపి దక్షిణ రాజకీయ వ్యూహాలలో ఒక కీలక దశగా నిలుస్తోంది. తాజాగా నాగేంద్రన్‌ను తమిళనాడు బిజెపి అధ్యక్షుడిగా ప్రకటించిన నిర్ణయం వ్యూహాత్మకంగా ఉంది. మద్దతుదారుల్ని ఆకర్షించే నాయకత్వానికి ఆయన అనుగుణంగా ఉండటమే కాదు, తమిళ సంస్కృతి, ఆత్మగౌరవ భావనకు దగ్గరగా ఉండే విధంగా పార్టీని మలచాలనే బిజెపి లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. అతి సంప్రదాయవాదాన్ని తక్కువ చేసి, ప్రాంతీయతను ఎక్కువగా ప్రదర్శిస్తూ పార్టీ ప్రజల మధ్యకి వెళుతోంది. అన్నాడీఎంకె బలహీనంగా మారిన నేపథ్యాన్ని అన్వయించుకొని పార్టీ మళ్లీ బలపడాలంటే కేంద్రం మద్దతు అవసరమని అర్థం చేసుకుంది. రాష్ట్రంలో డిఎంకె పరిపాలనపై పెరుగుతున్న అసంతృప్తిని దృష్టిలో ఉంచుకొని బిజెపితో కలిసే వ్యూహం ద్వారా తమను తిరిగి ప్రజల ఆప్షన్"గా మార్చుకోవాలని ప్రయత్నిస్తోంది. అదే సమయంలో బిజెపి



కూడా అన్నాడీఎంకె మద్దతు లేకుండా రాష్ట్రంలో భవిష్యత్తు లేదు అనే విషయం గుర్తించి పొత్తుకు సిద్ధమైంది. తమిళనాడు ఓటింగ్‌లో 70శాతం పైగా ఓటుబ్యాంక్ ద్రవిడ్ పార్టీలు, ముఖ్యంగా డిఎంకె,అన్నాడీఎంకె మధ్యే ఉండేది. బిజెపి ఓటువాటా ఇప్పటికీ 5-10శాతం మధ్యేఉంది. కానీ మద్దతు నెమ్మదిగా పెరుగుతుంది. మతపరమైన అంశాలను అధికంగా ఉపయోగించకుండా, అభివృద్ధి, యువత ఆశయాలపై దృష్టి పెట్టడం ద్వారా బిజెపి తన ఆధారం పెంచే ప్రయత్నం చేస్తోంది. ఇది రాబోయే అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయవచ్చు. డిఎంకె నాయకత్వం పట్ల అసంతృప్తి ఉన్న ప్రాంతాల్లో బిజెపి -అన్నాడీఎంకె కూటమి ప్రత్యామ్నాయంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి, ధరల పెరుగుదల వంటి అంశాలపై ప్రభుత్వం విఫలమైందన్న విమర్శలు పెరుగుతున్నాయి. మత ప్రాతిపదికపై కాకుండా సామాజిక విధానాల ప్రాతిపదికపై ఈ కూటమి ప్రజలకు ఓటింగ్ ఆప్షన్ ఇవ్వగలదా అన్నదే ప్రశ్న. భారతదేశంలోని ప్రస్తుత రాజకీయం 'ఆలయ్ గేట్ – ప్రగతి గేట్'గా విభజించబడింది. ఇందులో 'ఆలయ్ గేట్' అంటే మతపరమైన నినాదాలు,ఆలయ రాజకీయాలు, హిందూత్వ సిద్ధాంతాలకు మద్దతుగా ఉన్న రాజకీయ సంస్కృతిని సూచిస్తుంది.ఇది ప్రధానంగా బిజెపి ఉపయోగించే ప్రజాకర్షణ వ్యూహాలపై ఆధారపడిన భావన.మరో వైపు 'ప్రగతి గేట్' అనేది అభివృద్ధి, ఉద్యోగాలు, పెట్టుబడులు, సామాజిక సంక్షేమం వంటి అంశాల చుట్టూ తిరిగే విధానాన్ని సూచిస్తుంది. ఇది ముఖ్యంగా బిజెపి ప్రస్తుత ప్రచారంలో అభివృద్ధి శిఖరాన్ని చేరుకున్నామని చెప్పేకోణం. ఈ రెండు దేశవ్యాప్తంగా ఎన్నికలపై ప్రభావం చూపుతున్నాయి. ఒకదానిలో మతపరమైన ఐక్యతకు ప్రాధాన్యం ఉంటే, మరొకదానిలో ఆర్థిక పురోగతికి ప్రాముఖ్యత ఇవ్వబడుతోంది. తమిళనాడులో బిజెపి ఈ రెండింటినీ సమపాళ్లలో మిళితం చేయాలని ప్రయత్నిస్తోంది. మతఛాయలు మితంగా ఉంచి, అభివృద్ధికి మద్దతుగా నిలవాలన్న వ్యూహమే ఈ పొత్తు లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ పొత్తును ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారం చేయాలంటే మీడియా, సోషల్ మీడియా వేదికల్లో బ్రాండ్ నిర్మాణం చాలాకీలకం. మోడీకి తమిళంలో సానుకూల ముద్ర ఏర్పడాల్సిన అవసరం ఉంది. స్థానిక సంస్కృతి, భాష,ప్రాంతీయ గౌరవాన్ని మోడీ ప్రభుత్వం గౌరవిస్తుందని ప్రజల్లో నమ్మకం ఏర్పడాలి. ఇదిఅన్నా డీఎంకెకు బలంగా ఉండే ఓటర్ల మధ్య బిజెపికి మార్గం కల్పిస్తుంది. ఈ పొత్తు తుది ఫలితాలు తమిళ ఓటర్ల చేతుల్లోనే ఉన్నాయి. వాళ్ల ఆశలు, బాధలు, అభిప్రాయాలే రాజకీయ పార్టీల భవితవ్యాన్ని నిర్ణయిస్తాయి. అయితే ఈ కూటమి ఒక కొత్త రాజకీయ సమీకరణంగా ఏర్పడి, తమిళనాడు రాజకీయాలేకాకుండా జాతీయ రాజకీయాలకూ ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇదే సమయంలో, ఈ పొత్తు నిలబడాలంటే నమ్మకాన్ని కాపాడుకోవాలి, ప్రజల దైనందిన సమస్యలపై స్పష్టమైన వైఖరి తీసుకోవాలి. అప్పుడు మాత్రమే ఇది ఒక శాశ్వతమైన మార్గంగా నిలుస్తుంది. ●

# ప్రజావాక్కు



## ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలి

ముంబైలో ఎనిమిది ముఖ్యమైన రద్దీ ప్రదేశాలలో జరిగిన మారణహోమంలో ప్రధానసూత్రధారి అయిన తహవ్వుర్ హుస్సేన్ రాణాను అమెరికా నుండి భారత్‌కు రప్పించడం మన దౌత్యవిజయమేనని చెప్పాలి. ఆనాటి మారణ హోమం మరువరానిది.నూటడెబ్బైమంది పైచిలుకు అమాయక ప్రజలప్రాణాలు పోగా వందలమంది గాయపడ్డారు. అజ్మల్ కసబ్ ఒక్కడే పట్టుబడ్డాడు. వీరంతా పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థకు చెందిన వారుగా చెప్పబడ్డారు. రాణా పాకిస్థాన్‌లో మిలిటరీ డాక్టరుట. ముంబై పేలుళ్ల అనంతరం అమెరికా పారిపోయి తలదాచుకున్నాడు. ప్రత్యేక విమానంలో అత్యంత భద్రత మధ్య రాణాను భారత్‌కు తీసుకువచ్చి తీహార్‌జైలుకు తరలించారు.మరి ఆ ఉగ్రవాదిని ఎందుకుభారత్ తీసుకోచ్చినట్టు?రాణాకు ప్రణాళికను రచించిన పాకిస్థాన్‌కు చెందిన అమెరికా ఉగ్రవాది డేవిడ్ హెడ్లీని భారత్‌కు రప్పించే ప్రయత్నం చేయాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ట్రైబల్ గురుకుల డిగ్రీ కళాశాలలో సమస్యలు

ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థుల సమస్యలను, వసతి సౌకర్యాలను, తెలంగాణ రాష్ట్రట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, గిరిజన మంత్రి చొరవతీసుకొని ఎక్కడసాంక్షన్ అయిన డిగ్రీ కళాశాలను అక్కడనే నడపాలి. సాంక్షన్ ఒకచోట క్లాసులు జరిగేది మరొకచోట ఉండకూడదు. ఈవిధానం వలన పిల్లలు సాంకేతిక ఇబ్బందులు పడుతున్నారు.వచ్చే విద్యా సంవత్సరం ఎక్కడ సాంక్షన్ అయిన కళాశాలలో అక్కడే ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి.

- రాపాక రవీందర్, జనగాం

## అసమానతలకు ఆలవాలం ఉపాధి హామీ

ఉపాధి హామీపథకం పౌరుల కనీసహక్కుగా రూపొందించబడిన ఈపథకం అసమానతలకు ఆలవాలంగా ఉంటుంది. ఉపాధిహామీలో రాష్ట్రాలకు కనీసం హక్కు లేకుండాఉన్నది. రాష్ట్రఅవసరాలకు అనుగుణంగా పనుల ను ఎంపిక చేసుకునే బాధ్యత రాష్ట్రాల చేతిలో ఉండాలి. కానీ కేంద్రం కర్ర పెత్తనం చేస్తున్నది. సాగులో లేని బీడు భూములుతెలంగాణలో అయిదు శాతం వరకు ఉన్నాయి. ప్రతి రైతుకు చేపల చెరువులు అవసరం ఉంటుంది.

- భారత అవినాష్, జనగామ

## హైస్కూళ్లలో ప్రాథమిక తరగతులు వద్దు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 900 ఉన్నత పాఠశాలల్లో 3,4,5 తరగతులను కొనసాగిస్తూ కొత్తగా 1,2 తరగతులను కూడా విలీనం చేస్తామని విద్యాశాఖ పేర్కొన్నది. 117 రద్దు చేసి హైస్కూళ్లలోని 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లోకి వెనక్కి పంపంచమని విజ్ఞప్తి చేస్తుంటే 1,2తరగతులను కూడా హైస్కూళ్లలో విలీనం చేయటం ఎంత వరకు సబబు. 3,4,5 తరగతులను హైస్కూళ్లలో గత ప్రభుత్వం విలీనం చేయటంతో ప్రభుత్వ ప్రాథమిక విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయింది. ప్రస్తుత ప్రభుత్వం 1,2 తరగతులను కూడా హై స్కూళ్లలో విలీనం చేస్తే ప్రాథమిక విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లోకి 3,4,5 తరగతులను వెనక్కి పంపాలి. 1,2 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లో ఉంచాలి. 1,2 తరగతులను హైస్కూళ్లలో విలీనం చేసే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## ప్రమోషన్స్ ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ట్రాన్స్ఫర్లు చేయాలని ఒక చట్టం రూపొందించింది. విద్యాశాఖ మంత్రి దృష్టికి చేరాలని ముఖ్యమంత్రిగారి దృష్టిని చేరాలని ఉపాధ్యాయుల ఎమ్మెల్సీల ద్వారా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అనేక ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. అన్ని డిపార్ట్మెంట్లకు ప్రమోషన్ వస్తున్నాయి. కానీ టీచర్లకు ప్రమోషన్లు ఒక కలగానే మిగిలిపోతూ ఉన్నది. ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఉండడంవలన సీనియారిటీకు ప్రాధాన్యత ఇవ్వడంలేదు. కొంతమంది పుట్టిన తారీఖునుండి ప్రమోషన్లు ఇచ్చేయమని అప్పీలు చేశారు. స్కూల్ అసిస్టెంట్లుగా చేసిన ఆకాలాన్ని పరిగణలో తీసుకొని స్కూల్ అసిస్టెంట్ సీనియారిటీకి నోషనల్గా దాన్నికలిపి హెడ్మాస్టర్ గా ప్రమోషన్ ఇవ్వాలి.

- వీరగంట భాస్కర్ రావు, విజయనగరం జిల్లా

## ఇంటర్ విద్యా విధానంలో మార్పులు చేయొద్దు

ప్రభుత్వం ఇతర భాషలో మార్కులను దృష్టిలో ఉంచుకొని ఆలోచించడమే తప్ప తెలుగు భాషా ప్రావీణ్యాన్ని విద్యార్థులకి తెలుపలేకపోతుంది. ప్రపంచంలోనే రెండవ ఉత్తమ లిపిని కలిగిన తెలుగుభాషను మనం మరుగునపడేస్తున్నాం. ఇదంతా భాష మీదున్న నిర్లక్ష్యంలా అనిపిస్తుంది. కావున భావితరాలకు తెలుగు భాషను అందించి మాతృభాషను కాపాడుకుందాం.

-కాల్వ నిఖిత, సిద్దిపేట

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpagevaarta@gmail.com)

అమరావతి వార్త







# పీ4 గురించి తెలియని వాళ్లే ఏదో మాట్లాడుతున్నారు

## -మీ జీవితంలో ఒక్క కుటుంబాన్ని అయినా బాగు చేశారా? ఆర్థిక అసమానతలు లేకుండా చేయటం నా జీవితాశయం. -దేవుళ్లపై దాడులు చేసిన వారికి ఇంత భక్తి ఎక్కడి నుంచి వచ్చింది? 'మార్గదర్శి' కుటుంబం కార్యక్రమంలో సిఎం చంద్రబాబునాయుడు

**గుంటూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కార్యక్రమం గురించి తెలియని కొంత మంది మాత్రమే ఏదేదో మాట్లాడుతున్నారని, ఇలా మాట్లాడేవారు మీ జీవితగంలో ఒక్క కుటుంబాన్ని అయినా బాగుచేశారా? అని సిఎం చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పాలకులు అధికారంలో ఉన్నన్నాళ్లూ మంచి పనులు చేయకపోగా, రాష్ట్రాన్ని నాశనం చేశారని అన్నారు. రాజీకయం అంటే అబద్ధాలు చెప్పడమా? అని నిలదీశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తాడికొండ నియోజకవర్గం పొన్నేకల్లు గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజావేదిక సభలో మార్గదర్శి- బంగారు కుటుంబం కార్యక్రమం భాగంగా బంగారు కుటుంబాలకు ఎంపికైన వారి సమస్యలు ఆలకించారు. కుటుంబాలను దత్తత తీసుకున్న మార్గదర్శకులను సన్మానించారు. పొన్నెకల్లులో ప్రజల ఆదాయం పెరిగేందుకు కార్యాచరణ రూపొందిస్తామని , ఈ గ్రామంలో 369 పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు 11 మంది ముందుకు వచ్చారని వివరించారు.




**దేవుళ్లపై దాడులు చేసి నీతులు మాట్లాడుతున్నారు:**

తిరుమల గోశాలలో ఆవులు చనిపోయాయని అబద్ధాలు చెబుతున్నారని, దేవళ్లపై దాడులు చేసిన మీకు వెంకటేశ్వరస్వామిపై ఇంత భక్తి ఎక్కడి నుంచి వచ్చింది అని అన్నారు. తిరుమలకు వెళ్లినపుడు సాంప్రదాయాలు పాటించి మీరు దేవుళ్ల గురించి మాట్లాడటమా? అని అన్నారు. గతగంలోనూ అంటే. అసలు పింక్ డైమండ్ లేకపోయినా మా ఇంట్లో ఉందని చెప్పి ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని అన్నారు. తాను రూ.100 కోట్లకు పరువునష్టం దావా వేస్తే, అధికారంలోకి వచ్చాక అసలు పింక్ డైమండ్ లేదని కోర్టులో కేసు వెనక్కి తీసుకున్నారని తెలిపారు. బాబాయిని గొడ్డలితో వేసేసి , గుండెపోటు అని చెప్పి, తర్వాత నేను చంపినట్టు ప్రచారం చేసి ఓట్లు వేయించుకున్నారని అన్నారు. ఈ హత్య గురించి ప్రశ్నించిన చెల్లి, అడిగిన వారిపై తప్పుడు కేసులు పెట్టి వేధించారని అన్నారు. వివేకానందరెడ్డి హత్యలో సాక్షులు చనిపోయారని అన్నారు. నేను కూడా గొడ్డలిపోటును గుండెపోటుగా నమ్మి ఒకసారి మోసపోయా.. అని అన్నారు. ఆ రోజే ఆలోచించి నిందితులను అరెస్టు చేసి ఉంటే ఏమయ్యేదో ఆలోచించండి.. అని అన్నారు. మాటలు చెప్పటం సులభమైన పని.. మంచి పనులకు నలుగురిని ఒప్పించటం, పేద ప్రజలకు దారి చూపటం ఒక చరిత్ర సృష్టించటమే అని సిఎం చంద్రబాబు అన్నారు.

**అసమానతలు రూపుమాపటం నా జీవితాశయం:**

2004 ముందు జన్మభూమి కార్యక్రమాన్ని గ్రామాల అభివృద్ధి కోసం తీసుకొచ్చానని, అప్పట్లో అక్కినేని నాగేశ్వరరావు, దాసరి నారాయణ రావు జన్మభూమి పిలుస్తోందని ఒక పాట కూడా రాశారని తెలిపారు. జన్మభూమి పిలుపునందుకుని ఎంతో మంది ఎన్నారైలు గ్రామాలకు వచ్చి స్కూల్ బిల్డింగ్‌ల నిర్మాణం చేపట్టారని అన్నారు. పేదరికం తగ్గించి, ఆర్థిక అసమానతలు లేకుండా చేయాలని నా జీవిత ఆశయంగా పెట్టుకున్నానని సిఎం తెలిపారు. ఈ సంకల్పాన్ని సాధించి తీరుతా అని అన్నారు. నా ఆలోచన ముందు అర్థం కాదని, అర్థం చేసుకుంటే భవిష్యత్ బంగారమవుతుందని తెలిపారు. 2004-2019లో టిడిపి గెలిచి ఉంటే మనం ఎక్కడితో వెళ్లేవారమని అన్నారు. కానీ, నేడు ప్రజలు పొరపాటు చేశారని అన్నారు. అవతలి వ్యక్తులు చేసే కుట్రలు, కుతంత్రాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సిఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. లేదంటే సమాజానికి నష్టం జరుగుతుందని తెలిపారు.





**బంగారు కుటుంబానికి ఎంపికైన లబ్దిదారులు వారి మాటల్లో..**

నగరం నీలిమ: నా భర్త చనిపోవటంతో ప్రస్తుతం పుట్టింటిలోనే ఉంటున్నారు. సొంత ఇల్లు లేదు. స్థలం లేదు. మా నాన్న విద్యుత్ పని చేస్తూ మమ్మల్ని పోషిస్తున్నారు. ఇద్దరు బిడ్డలు ఉన్నారు. నెలకు రూ.8వేలకు కిరాణా షాపులో పనిచేస్తున్నాను. 10 వరకు చదువుకున్నాను.

సిఎం: సిఎం సహాయ నిధి ద్వారా సాయం అందించి నీలిమ కుమారుడు చదివించి బాగుచేయిస్తాం.

**గొడవర్తి స్వప్న:** నాకు ఇద్దరు పిల్లలునానరు. నాకు మా మామయ్య కట్టించిన ఇంట్లోనే నాలుగు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. నేను డిగ్రీ వరకూ చదువుకున్నాను. మాకు ఆస్తులు, పొలాలేమీ లేవు. నాకు ఉద్యోగం ఇవ్వాలని కోరుకుంటున్నాను. నా భర్త సెంట్రింగ్ వర్క్ చేస్తున్నారు. నెలలో కొన్ని రోజులు మాత్రమే పని ఉంటోంది. నా భర్తకు సెంట్రింగ్ సామగ్రిని సమకూర్చాలని కోరుకుంటున్నా.

**'ప్రజావేదిక' సభలో 'మార్గదర్శి'లు మాట్లాడుతూ..**

ముప్పలనేని కళ్యాణ్, పిఐ డేటా సెంటర్ అధినేత: 20 ఏళ్ల అమెరికాలో పని చేసి స్థిరపడ్డాను. భారతదేశానికి వచ్చి ఏదో ఒకటి చేయాలనుకున్న సమయంలో చంద్రబాబుగారని 2014 అక్టోబర్‌లో కలిశా. డేలా సెంటర్ పెడతానని చెబితే.. ప్రోత్సహించారు. ప్రపంచంలోనే మంచి డేటా సెంటర్‌ను అమరావతిలో ఏర్పాటు చేసి వేల మందికి ఉద్యోగాలు ఇచ్చాం. మా కంపెనీలో ఉద్యోగాలు చేశాక మంచి కంపెనీలకు వెళ్లి పెద్ద జీతాలు తీసుకుంటున్నారు. సిఎం చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన ఐటి విప్లవంతో లక్షల మందిఉద్యోగాలు చేస్తున్నారు వీరంతా పీ4తో పాలుపంచుకోవాలి. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధనకు పీ4 ఒక మైలురాయిగా నిలిచిపోతుంది.



**సూర్య ప్రకాశరకావు, శ్రీలతా పరమేశ్వరి స్పిన్నింగ్ మిల్ అధినేత:**

మీ స్ఫూర్తితో స్పిన్నింగ్ మిల్ పరిశ్రమను స్థాపించాం. మీ ప్రభుత్వంలో పరిశ్రమలకు సబ్సిడీలు రావటంతో అభివృద్ధి చేసుకున్నాం. ప్రస్తుతం 500 కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. టిటిడి, ఇస్కాన్ పలు సేవా సంస్థలకు విరాళాలు అందిస్తున్నాం. సరిగల నీలిమకు ఉద్యోగం ఇస్తాం. ట్రైనింగ్ ఇచ్చి ఇల్లు, భోజనం వసతి కల్పించి మంచి జీతం ఇస్తాం. ఆమె ఇద్దరి పిల్లల చదువు బాధ్యతను తీసుకుని ప్రయోజకులు అయ్యే దాకా చూసుకుంటాం. పొన్నేకల్లులో 50 పేద కుటుంబాలు పైకి తీసుకొచ్చేలా చొరవ తీసుకుంటాం.

**ప్రసాద్, కెకె స్పింటెక్స్:**

సిఎం చంద్రబాబు స్ఫూర్తి చూస్తే మాలాంటి వారికి ఆనందంగా ఉంది. సిఎం పిలుపునిచ్చిన పీ4 కార్యక్రమంలో భాగంగా నైపుణ్యం పెంచి 10 కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

**రాజేష్, సుదర్శిని ఐ హాస్పిటల్:**

పేద కుటుంబాలకు సిఎం చంద్రబాబు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మార్గదర్శకులు ఇచ్చిన చేయూతను అందిపుచ్చుకుని పైకి రావాలి. ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ చేసేందుకు మేం ముందుకు వస్తాం. .మా డాక్టర్స్ అందరం గుంటూరు బ్రాంచ్ తరపున 50 కుటుంబాలను దత్తత తీసుకుంటాం.

## నిడుబ్రోలు రైలు ప్రయాణం.....అందని ద్రాక్షేనా?

**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** నిడుబ్రోలు రైల్వే స్టేషన్ పూర్వ వైభవం చవిచూసిన ముందు తరం వ్యక్తులు నేడు కన్నీటి బొట్లు రాలుస్తున్నారు. కాలక్రమంలో ఈ రైల్వే స్టేషన్‌కు దుర్గతిని పట్టించిన పాపం ఎవరిది..? అని ప్రశ్నిస్తున్నారు. జాతీయస్థాయిలో రాజకీయ పాఠశాలను నడిపిన ఎన్జీ రంగా నిడుబ్రోలు వ్యక్తి. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా బిరుదుంది. దేశం నలుమూలల నుంచి నిడుబ్రోలు రైల్వే స్టేషన్‌లో దిగి రాజకీయ పాఠవాలు చదివిన ఎందరో ఘనులు నిడుబ్రోలును స్పృసించారు. ఇంతటి వైభవం ఈ రోజు ప్రయాణీకుల కళ్ళముందు ఆవిరైపోయింది. రెండు దశాబ్దాలుగా రైలు, బస్సు ప్రయాణ సంక్షేమ సంఘం, పట్టణాభివృద్ధి కమిటి పోరాటాలు పులుసులో కలిసిపోయాయి. బాపట్ల పార్లమెంట్ స్థానం నుంచి గెలిచిన పార్లమెంట్ సభ్యులు సలగల బెంజిమెన్, దగ్గుబాటి




రామానాయుడు, ఆ తర్వాత దగ్గుబాటి పురంధరేశ్వరి, రాజ్యసభ సభ్యుడు జె.డి.శీలం, పనబాక లక్ష్మి ఇందరు బాపట్ల నుంచి ప్రాతినిథ్యం వహించగా, ఆ తర్వాత గుంటూరు పార్లమెంట్ సభ్యులుగా గెలిచిన రాయపాటి సాంబశివరావు, గల్లా జయదేవ్, ప్రస్తుత కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వీరందరూ నిడుబ్రోలు రైల్వే స్టేషన్‌కు వైభవాన్ని తెచ్చి ప్రయాణ సౌకర్యాలను మెరుగు పరుస్తామని, కొన్ని ఎక్స్‌ప్రెస్‌లకు నిలుపుదల(హాల్టింగ్) సౌకర్యం కల్పిస్తామని ఘంటా పథంగా ప్రజల ముందు హామీలను గుప్పించారు. ఆయా వ్యక్తులు గెలిచాక నిడుబ్రోలు రైల్వే స్టేషన్ ఊసే మరిచిపోతున్నారు. నిన్న, మొన్నటి వరకు ఒకే ఒక హైదరాబాద్ ప్రయాణ సౌకర్యంగా ఉన్న చెన్నై-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా దారి మళ్లించడంతో హైదరాబాదు-సికింద్రాబాద్(జంటనగరాలు)ప్రయాణం అందని ద్రాక్ష అయింది. రైల్వే అధికారులు చేపట్టిన చేర్పులు-మార్పుల్లో భాగంగా ఈ ఎక్స్‌ప్రెస్ రైలు చర్లపల్లి స్టేషన్‌కు వెళ్తుంది. ఇక జంట నగరాల నుంచి వచ్చే ప్రజలకు ఎటువంటి సౌలభ్యం లేదు. ఇక శబరి ఎక్స్‌ప్రెస్ ప్రయాణం కలిసి వచ్చే వేళలు కాదు. తిరుపతి నుంచి హైదరాబాదు మీదుగా ఆదిలాబాద్ వెళ్ళే కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను కూడా ఇటీవల చర్లపల్లికి మళ్లించడంతో ఈ రైలు కూడా సికింద్రాబాదుకు దూరమైంది. దశాబ్దాలుగా ప్రయాణ సంక్షేమ సంఘాలు, అభివృద్ధి కమిటి నిడుబ్రోలు-పొన్నూరు అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తూనే ఉన్నాయి. కాలక్రమంలో ప్రయాణ విధులు పెరిగాయి. సౌకర్యాలు మాత్రం మృగ్యమయ్యాయి. పది మండలాలకు సంబంధించి వేలాది మంది ప్రయాణీకులకు నిడుబ్రోలు రైల్వే స్టేషన్ నుంచే బెంగుళూరు, తిరుపతి, చెన్నై, శబరిమలై తీర్థయాత్రలు చేస్తుంటారు. ఇక సికింద్రాబాదు, హైదరాబాదు సౌకర్యానికి వేల మంది ప్రయాణీకులు దూరమవుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మరీ ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ సెక్టార్‌లో పనిచేసే ఉద్యోగులు వేల సంఖ్యలో ఉన్నారు. వీరికి సౌకర్యం కల్పిస్తూ శేషాద్రి, నారాయణాద్రి, సింహపురి,విక్రమ సింహపురి, జనశతాబ్ది, మచిలీపట్టణం ఎక్స్‌ప్రెస్‌లను నిలుపుదల చేసేందుకు దక్షిణమధ్య రైల్వే అధికారులకు ఎన్నో పర్యాయాలు వినతి పత్రాలు అందజేశారు. రైల్వే ఉన్నతాధికారులు నిడుబ్రోలు రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫాంపై నిలుచొని ప్రయాణీకుల అవస్థలను ప్రత్యక్షంగా వీక్షించారు. తప్పకుండా మీకు మేలు చేస్తామనే హామీ ఇచ్చారు. ఈ హామీలు నీటి మూటలుగానే మిగిలాయి. ఇంక ఎన్నాళ్ళు నిడుబ్రోలు రైల్వే స్టేషన్ ప్రయాణీకులు కన్నీటి బొట్లు రాల్చాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేసే వారు వారి తల్లిదండ్రులను చూడడానికి రావాలన్నా, తల్లిదండ్రులు తమ పిల్లలను ఆయా నగరాలకు వెళ్ళి పరామర్శించుకోవాలన్నా, ఈ ప్రయాణం లేకపోవడంతో వేలాది రూపాయలు అదనంగా ప్రయాణానికి ఖర్చు చేయాల్సి వస్తుంది. పిల్లల కష్టం కళ్ళ ముందే కరుగుతుంటే ఆయా కుటుంబాలు ఎన్నాళ్ళు ఈ ఓర్పును సహిస్తాయి. ముఖ్యంగా ఇటు హైదరాబాదు అటు బెంగుళూరు, చెన్నై నగరాలకు నిడుబ్రోలు రైల్వే స్టేషన్ నుంచి సంక్షేమ సంఘాల కోరిక మేరకు ఆయా రైళ్ళను నిలుపుదల చేయించి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు ప్రయాణీకులు హృదయపూర్వకంగా విన్నవించుకొంటున్నారు.

## ప్రజలు, కార్యకర్తల ఆమోదంతోనే సీట్లు, పదవులు

**గుంటూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలు, కార్యకర్తల ఆమోదం ఉంటేనే ఏ నాయకుడికైనా సీట్లు, పదవులు ఇస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం పొన్నేకల్లు గ్రామంలో నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో పార్టీ అధ్యక్షుడు,

-నాయకులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి..
-పథకాల అమలులో వివక్ష ఉండకూడదు. అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు
-కార్యకర్తలెవరూ తొందరపడొద్దు
-తాడికొండ నియోజకవర్గ టిడిపి కార్యకర్తల సమావేశంలో అధినేత చంద్రబాబు

సిఎం చంద్రబాబునాయుడు సమావేశం నిర్వహించి దిశా,నిర్దేశం చేవారు. రానున్న కాలంలో అధికారాన్ని నిలబెట్టేందుకు కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని , నిరంతరం ప్రజలకు అందబాబుటలో ఉంటే పార్టీలో విశిష్ట గుర్తింపు ఉంటుందని సూచించారు. కార్యకర్తలకు దూరంగా ఉండే ఎలాంటి నాయకుడినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.



**వైకాపా ఫేక్ పార్టీ:**

వైకాపా ఒక ఫేక్ పార్టీ అని వివేకానందరెడ్డిని హత్య చసి నాపై నెట్టారని అన్నారు. పాస్టర్ ప్రవీణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో చనిపోతే ప్రభుత్వంపై బురద చల్లారని అన్నారు చల్లిన బురద కడుక్కోవటమంటే కుదరదని అన్నారు. తప్పుడు ప్రచారం చేస్తే తాటతీస్తామని అన్నారు సొంత పేపర్, ఛానల్ ఉందికదా. అని ఏదిపడితే అది రాస్తాం. ప్రసారం చేస్తాం.. అంటే చూస్తూ ఊరుకోం.. అని అన్నారు. బూతు రాజకీయాలకు స్వస్తి చెప్పటానికి శ్రీకారం చుట్టారని సిఎం చంద్రబాబు అన్నారు. వారిని తప్పకుండా శిక్షిస్తామని తెలిపారు. కార్యకర్తలెవరూ తొందరపడొద్దని, లిక్కర్, ఇసుక విధానంలో పారదర్శకంగా ఉండాల్సిందే అని అన్నారు. ఇందులో ఎలాంటి మొహమాటం ఉండదని అన్నారు. కార్యకర్తలు,నాయకులు పార్టీబలోపేతం విషయంలో రాజీపడొద్దని సూచించారు.

## సీఎం చంద్రబాబుకు నేతల ఘనస్వాగతం

**గుంటూరు కలెక్టరేట్,ఏప్రిల్ 14,ప్రభాతవార్త :** తాడికొండ మండల పరిధిలోని పొన్నెకల్లు గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి,పి4 కార్యక్రమాల్లో పాల్గొనడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా వీరాంజనేయస్వామి,జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ,ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి,ఎస్పి సతీష్‌కుమార్,జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్,ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్,బూర్ల రామాంజనేయులు,మహ్మద్ నజీర్ అహ్మద్,గళ్ళా మాధవి,జిఎంసి ఇన్‌చార్జ్‌మేయర్ సజీలా,రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు,కూటమి నాయకులు స్వాగతం పలికారు.పొన్నెకల్లు గ్రామంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నవీన్ ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు.బైక్ మెకానిక్ ప్రవీణ్ షాపును పరిశీలించారు.అనంతరం రాష్ట్రవ్యాప్తంగా రూ.102.07కోట్లతో నిర్మించతలపెట్టిన సాంఘీక సంక్షేమ వసతి భవనాలకు శంకుస్థాపన చేశారు.డాక్టర్ అంబేద్కర్ చిత్రాలతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు.అనంతరం గత టిడిపి ప్రభుత్వంలో అంబేద్కర్ విదేవీ విద్యానిధి పథకానికి ఎంపికై విదేశాల్లో చదువుకుని స్థిరపడిన రత్నలత,అనిల్ అనే ఉద్యోగులతో వీడియో కానఫరెన్స్‌లో మాట్లాడారు.

## ప్రపంచ తాత్వికవేత్తల్లో అంబేద్కర్ ఒకరు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : ప్రపంచ మేధావుల్లో భారతదేశ రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఒకరుగా నిలుస్తారని వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ పూర్వ విసి ఆచార్య టి.రమేష్ అన్నారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు అట్టహాసంగా జరిగాయి.తొలుత విశ్వవిద్యాలయంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఇన్‌చార్జ్ విసి ఆచార్య కె.గంగాధర్‌రావు,ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం,డాక్టర్ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య అశోక్‌కుమార్,అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.అబ్రహాం లింకన్‌లు ముఖ్యఅతిధులుగా పాల్గొన్న ఆచార్య టి.రమేష్,హైకోర్టు న్యాయవాది డాక్టర్ మద్దు అంకయ్య,విద్యార్థి సంఘం నాయకులు ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు.ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జైభీమ్ నినాదాలతో ఆ ప్రాంగణాన్ని హోరెత్తించారు.అనంతరం జరిగిన సభకు అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్ కుమార్ అధ్యక్షత వహించారు.ముఖ్యవక్తగా పాల్గొన్న వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ మాజీ విసి ఆచార్య టి.రమేష్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా విజ్ఞానసారధులుగా పేరున్న వారిలో అంబేద్కర్ ప్రముఖుడిగా నిలుస్తారని పేర్కొన్నారు.మరో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న హైకోర్టు న్యాయవాది డాక్టర్ మద్దు అంకయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సింబల్ ఆఫ్ నాలెడ్జిగా నిలుస్తారన్నారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఇన్‌చార్జ్ విసి అచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలిగా నిలుస్తారన్నారు. ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ సింహాచలం ,బాలుర వసతి గృహాల చీఫ్ వార్డన్ ఆచార్య మల్లికార్జున,ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్‌కుమార్,వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.పి.ఎస్.పాల్‌కుమార్,పిజి ప్రవేశాల డైరెక్టర్ ఆచార్య బ్రహ్మాజీరావు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంకణాల సుబ్బారావు,పరీక్షల నియంత్రణ అధికారి ఆలపాటి శివప్రసాదరావు,పరీక్షల నోడల్ ఆఫీసర్ రెడ్డి ప్రకాష్ రావులు అంబేద్కర్ గొప్పతనాన్ని వివరించారు.అంబేద్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహాం లింకన్ వందన సమర్పణ చేశారు.కార్యక్రమంలో వికాస అధ్యక్ష కార్యదర్శులు ఎన్.ప్రసాద్,జె.శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు దాసరి విజయప్రకాష్,దినసరి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ప్రభాకర్,ఉపాధ్యక్షుడు రత్తయ్య,ఎన్‌డిఎస్ఎఫ్, ఎంఎస్ఎఫ్,బిసిఎస్ఎఫ్, ఏబివిపి, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలతో పాటు అతిధి అధ్యాపకులు సంఘం నాయకులు ఈ వేడుకల్లో పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పించారు.



## అంబేద్కర్‌కు నివాళులర్పించిన కలెక్టర్, ఎమ్మెల్యేలు

నరసరావుపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : అంబేద్కర్‌కు సోమవారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యేలు జి.వి.ఆంజనేయులు, డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, టిటిడి బోర్డు మెంబర్ జంగా



కృష్ణమూర్తి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు లు ఘనంగా నివాళులర్పించారు. ఎస్సీ సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ అరుణ్‌బాబుతో పాటు ఎమ్మెల్యేలు మాట్లాడారు. అంబేద్కర్ జీవిత విశేషాలను గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. దేశంలో స్వేచ్ఛా స్వతంత్రాలు రాజ్యాంగం అందించిన బహుమతులు అన్నారు. ప్రతి నాల్గవ శనివారం ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సంక్షేమ వసతి గృహాలలో సి.సి.కెమేరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజకీయ, కుల సంఘాల ఆధ్వర్యంలో అందించే ప్రతిపాదనలను తప్పకుండా ప్రభుత్వం వైపుగా అమలు చేసే కార్యక్రమం చేస్తామని కలెక్టర్ అరుణ్‌బాబు తెలియజేశారు.

## జనసేన కార్యాలయంలో నామినేటెడ్ పదవులు అలంకరించిన నాయకులకు సత్కారం

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ నుండి నామినేటెడ్ పదవులకు నియమితులైన వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



నియోజకవర్గ ఇన్‌చార్జి సయ్యద్ జిలానీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. నూతనంగా నరసరావుపేట వ్యవసాయ మార్కెట్‌యార్డు డైరెక్టర్‌గా నియమితులైన అప్పిశెట్టి లక్ష్మీనారాయణకు, టౌన్‌హాల్ కమిటీ మెంబర్‌గా నియమితులైన దమ్మవళం కొండలును సయ్యద్ జిలానీ సత్కరించారు. శాలువా, పూలమాలలతో సన్మానించి వారికి అభినందనలు తెలిపారు. పార్టీ అధినేత, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో పని చేసే ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని, తగిన ప్రాధాన్యత, పదవులు లభిస్తాయని సయ్యద్ జిలానీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు జి.వి.ఎస్.ప్రసాద్, అచ్చుల సాంబశివరావు, పార్టీ వీర మహిళలు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సత్కార పత్రికల ఆవిష్కరణ

నరసరావుపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : పట్టణంలో ఈ నెల 20వతేదీన జర్నలిస్టులకు, మీడియా మిత్రులకు సన్మాన కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు బత్తుల మురళీ తెలియజేశారు. కార్యక్రమం నిర్వహణకు సంబంధించి వివరాలను తెలియచేస్తూ ముద్రించిన కరపత్రాలను



ఆవిష్కరించారు. మొత్తం 150 మంది మీడియా మిత్రులకు సత్కారం జరుగుతుందన్నారు. అందరూ పాల్గొనాలని కోరారు. అదే విధంగా సమాచార హక్కుచట్టం జాతీయ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 20వతేదీన జరిగే కార్యక్రమంలో ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, మాజీ మంత్రులు మాకినేని పెదరత్తయ్య, కాసు వెంకట కృష్ణారెడ్డి, నల్లపాటి రాము, బొగ్గారపు బ్రహ్మానందం, వెంకటేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## అగ్నిమాపకశాఖ వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్పీ

నరసరావుపేట క్రైం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వారోత్సవాల పోస్టర్లను సోమవారం ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆవిష్కరించారు. జిల్లా విపత్తుల స్పందన, అగ్నిమాపకశాఖ అధికారి ఎస్.శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అగ్ని



ప్రమాదాలలో విధులు నిర్వహిస్తూ కనుమూసిన సిబ్బందికి నివాళులర్పించారు. అనంతరం అగ్నిమాపక కేంద్రంలో పరికరాల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ వేసవికాలంలో అగ్ని ప్రమాదాల నియంత్రణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అగ్నిమాపకశాఖ నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో డిఎస్పీ కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో వజ్రోత్సవాలు

నరసరావుపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : శ్రీరామకృష్ణ ఓరియంటల్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో జూలై 12,13 తేదీలలో వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు సోమవారం తెలియజేశారు. పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘ సమావేశాన్ని నిర్వహించారు.



సమావేశానికి పాఠశాల హెచ్‌ఎం, పూర్వ విద్యార్థి సత్యనారాయణసింగ్ అధ్యక్షత వహించారు. 1961లో పాఠశాలను స్థాపించిన పండిత వేదాంతం రామకృష్ణమాచార్యుల శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని వారి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. 13వ తేదీన పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుగుతుందన్నారు. అన్ని బ్యాచ్‌ల విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. పల్నాడు జిల్లాలో ఏకైక సంస్కృత పాఠశాలగా ఉందని, ఎన్నో వ్యయ ప్రయాసలతో పాఠశాలను స్థాపించారన్నారు. ప్రతినిధులు వి.వి.అంజనీకుమార్, పల్లబోతు సురేష్, సీతా రామాంజనేయులు, వనమా శ్రీను, వేదాంతం నారాయణస్వామి, కోటేశ్వరరావు, అపర్ణ, సమీరాబి, హేమలత పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు రాజకీయ పార్టీల ఘన నివాళి

నరసరావుపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : బిజెపి నాయకులు మేడికొండ సత్యానందబాబు, రంగిశెట్టి రామకృష్ణ, అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు, మట్టా ప్రసాద్, సత్యం, బ్రహ్మచారి, భాగ్యరాజు, నాగప్రసాద్, దేవిశెట్టి శ్రీనివాసగుప్తా, బత్తుల మురళీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ, అంబేద్కర్‌కు నివాళి





కార్యక్రమాలు జరిగాయి. వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవలను గుర్తు చేశారు. వారి ఆశయసాధన కోసం బిజెపి కృషి చేస్తుందని తెలియజేశారు.

జనసేన ఆధ్వర్యంలో... జనసేన పార్టీ నాయకులు గుప్తా శ్రీకాంత్, అద్దేపల్లి ఆనంద్, మిరియాల వెంకట సుబ్బమ్మ, కృష్ణంశెట్టి సిద్ధయ్య, కృష్ణంశెట్టి గోవిందు, కొండా, యామలయ్య, జడా శ్రావణి, మాధవి తదితరులు అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చేసిన సేవలను వివరించారు. జనసేన పార్టీ వారి ఆశయసాధన కోసం కృషి చేస్తుందని తెలియజేశారు.

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో... జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ నాయకత్వంలో అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలెగ్జాండర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఆయన ఆశయసాధన కోసం పని చేస్తుందన్నారు. ఎన్ని నల్ల చట్టాలు వచ్చినా రాజ్యాంగ హక్కులను, స్వేచ్ఛను తీసివేయలేరని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, ఇమ్మానియేలు, సత్యం, బ్రహ్మయ్య, నాగార్జున పాల్గొన్నారు.

## మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద క్యాండిల్ ప్రదర్శన



నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద క్యాండిల్ ప్రదర్శనను సోమవారం నిర్వహించారు. నాయకులు మస్తాన్‌వలి, రఫీ, కరిముల్లా, బడేబాబు, మాబు, ఖలీల్, జి.కె.కరిముల్లా, జానీ, కాసా రాంబాబు, శిలార్, ఉదయగిరి వెంకటస్వామి కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడాలన్నారు. వక్ఫ్ సవరణ రద్దు చేయాలన్నారు. అంబేద్కర్ ఆశయాలకు బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. దేశ ప్రజలను పాలించే హక్కు బిజెపికి లేదన్నారు.

## ఉచిత యోగా శిక్షణా శిబిరం

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం ఆధ్వర్యంలో 5వ ఉచిత యోగా శిక్షణా శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. వివరాలను యోగాచార్యులు జెల్లి శ్రీనివాసరావు తెలియజేశారు.

# పల్నాడు జిల్లా వార్త



## పవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ



మాచర్ల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: సమాజంలో పేద ప్రజలను గుర్తించి వారిని ఆదుకోవడమే పవర్ ఫౌండేషన్ లక్ష్యమని సంస్థ వ్యవస్థాపకులు, న్యాయవాది జి.జె.రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని నెహ్రూనగర్‌కు చెందిన వికలాంగుడు షేక్ ఇమాంసాకు రూ.5 వేల విలువైన నిత్యావసర సరకులు జయంతి నగర్ ఫౌండేషన్ ఆశ్రమంలో అందజేశారు. అనంతరం జి.జె.రావు మాట్లాడుతూ పవర్ ఫౌండేషన్ పేరిట అయిదు సంవత్సరాల నుంచి మాచర్ల పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు ఎన్నో సేవలను అందించామన్నారు. పవర్ ఫౌండేషన్ తరఫున ఈ సేవలు మరింత వవిస్తరించేందుకు దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఈ క్రమంలోనే ఇమాంసాకు బియ్యం, కిరాణా సరకులను అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పి.మునయ్య, కన్వీనరు వై.సాంబశివరావు, జి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను కులాలకు ఆపాదించడం సబబు కాదు: ఎమ్మెల్యే

మాచర్ల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: ప్రపంచ మేధావి, జాతీయవాదిగా చిరస్థాయిలో ముద్ర వేసుకున్న అంబేద్కర్‌కు కులాలను ఆపాదించి రాజకీయం చేయడం సబబు కాదని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్ల పట్టణంలోని స్థానిక పార్కు సెంటర్లో సోమవారం డాక్టర్ బీఆర్





అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన ప్రసంగించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతర్జాతీయ పేరు ప్రఖ్యాతలు సంపాదించిన నాయకులు అంబేద్కర్ అని, ఆయనను కుల నాయకుడిని చేయవద్దని హితవు పలికారు. సంస్కరణ వాదాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన గౌరవాన్ని ఎక్కడా కించపరచరాదని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనేక యూనివర్సిటీల నుంచి దాదాపు 60 డిగ్రీ పట్టాలను పొందిన గొప్ప విద్యావేత్త అంబేద్కర్ అని గుర్తు చేశారు.

**అంబేద్కర్ తీసుకొచ్చిన సంస్కరణలే ఎన్టీఆర్‌కు ఆదర్శం!**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తీసుకొచ్చిన సంస్కరణలే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావుకు ఆదర్శమని ఎమ్మెల్యే జూలకంటి ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని, మహిళలకు అన్ని రంగాల్లో సమానత్వాన్ని ప్రకటించిన సంఘ సంస్కర్త అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలంగాణ పటేల్, పట్వారి వ్యవస్థలను రద్దు చేసి, నూతన పాలనకు తెరతీశారని ఆయన వివరించారు. అంబేద్కర్‌పై ఉన్న అభిమానంతో 1990లో ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఎన్టీఆర్ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారని పేర్కొన్నారు.

**కులాల మధ్య వైకాపా చిచ్చు!**

రాష్ట్రంలో కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య వైకాపా చిచ్చురేసి చలి మంటలను కాచుకుంటుందని ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 వైకాపా ప్రభుత్వ హయాంలో దుర్గి మండలం ఆత్మకూరు గ్రామంలో దళితులు అణచివేతకు గురయ్యారని, వారిని నేడు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్కున చేర్చుకున్నారని గుర్తు చేశారు. మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు, ఛైర్మన్ పోలూరు నరసింహారావు, కజ్జం సైదయ్య, వజ్రనాయక్, మాచర్ల పట్టణ తెదేపా అధ్యక్షుడు కొమెర దుర్గారావు, కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ మాచర్ల పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాలు, ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : ఆంధ్రా ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో... ఆంధ్రా ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి




సందర్భంగా ఆయన ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏసుపాదం, ఇస్రాయేలు, బ్రహ్మయ్య, జక్కయ్య, ఏసుదాసు, బాబు, జయరావు, ఇందిరా తదితరులు పాల్గొన్నారు. ఉసురుపాటి బ్రహ్మయ్య (ఎమ్మార్పీయస్) ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో నాయకులు గూండాల నగేష్, గూండాల ఆనంద్, సుబ్బు, కోటేశ్వరరావు, విజయ్, రాజేష్, దేవదానం, కోట దాసు, రేపూడి కుమారి, రాణి, కోటయ్య, సాగర్ పాల్గొన్నారు. మాలమహానాడు ఆధ్వర్యంలో ...రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్‌పాల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బైక్ ర్యాలీ చేశారు. అంబేద్కర్ విగ్రహాలను ప్రభుత్వం సొంత ఖర్చులతో ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మం, జయరావు, సామేలు, కరుణాకర్, సీతయ్య, వెంకట్, అశోక్ పాల్గొన్నారు. ఎమ్మార్పీయస్‌యస్ ఆధ్వర్యంలో... ఎమ్మార్పీయస్‌యస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ప్రభుదాస్, రమణారావు, మల్లెల మధు, పెదగురవయ్య, రమేష్, జీవానందం, చరణ్, ముత్తయ్య నాయకత్వం వహించారు. అంబేద్కర్ ఆశయాలను సాధిస్తామని తెలిపారు.

## దేశానికి దేవుడిచ్చిన వరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఏప్రిల్14, ప్రభాతవార్త: బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యక్తి కాదని మన దేశఖ్యాతి ఖండాంతరాలలో ఇనుమడింప చేయటానికి స్వయంగా ఆ దేవుడు మనకు ఇచ్చిన వరం అని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం పట్టణంలోని



తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలు ప్రాంతాలలో అంబేద్కర్ విగ్రహలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ రచన ద్వారా దేశానికి, ప్రజలకు అందించిన స్వేచ్ఛ, సమానత్వాల వల్లే భారతావని ఖ్యాతి ఖండాంత రాలలో విలసిల్లుతుందని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అనే విశిష్ట లక్షణం భారత పౌరులుగా మనం అలవరుచుకున్నామంటే దానికి కారణం అంబేద్కర్ మహనీయుడేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, ఇనగంటి జగదీష్, జవ్వాజి మదన్‌మోహన్, మద్దుమాల రవి, కొండా వీరయ్య, వెంగళరాయుడు, గంగా శ్రీనివాసరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, బడుగు జాకోబ్, పిల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మద్దిబోయిన వెంకటేష్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఏప్రిల్14, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దిబోయిన శివ కుమారుడు మద్దిబోయిన వెంకటేష్ జయంతి కార్యక్రమాన్ని సోమవారం రైతు బజారు ఎదురుగా ఉన్న మదర్‌థెరిస్సా విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, స్థానిక



శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని మదర్‌థెరిస్సా విగ్రహనికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం, త్రాగునీటి చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దిబోయిన వెంకటేష్ మరణం తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు అని అన్నారు. అనంతరం భారీ కేక్‌ను కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిబోయిన శివ, ఆర్‌కె హస్పటల్స్ అధినేత డాక్టర్ చాపలమడుతు రామకృష్ణ, శ్రీకాంత్, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, ఇనగంటి జగదీష్, జవ్వాజి మదన్‌మోహన్, మద్దుమాల రవి, కొండా వీరయ్య, గంగా శ్రీనివాసరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, బడుగు జాకోబ్, పిల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ ట్రేడర్స్ ప్రారంభం

చిలకలూరిపేట, ఏప్రిల్14, ప్రభాతవార్త: పట్టణంలోని కృష్ణమహల్ సెంటర్‌లో నూతనంగా తెలుగుదేశం పార్టీ నాయకులు రత్నారెడ్డి ఏర్పాటుచేసిన ఆర్ఆర్ ట్రేడర్స్‌ను మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రత్నారెడ్డిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ



నియోజకవర్గ నాయకులు తోట రాజారమేష్, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, ఇనగంటి జగదీష్, జవ్వాజి మదన్‌మోహన్, మద్దుమాల రవి, కొండా వీరయ్య, గంగా శ్రీనివాసరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, బడుగు జాకోబ్, పిల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థికి అభినందన

చిలకలూరిపేట, ఏప్రిల్14, ప్రభాతవార్త: ఇంటర్ పరీక్షా ఫలితాలలో పట్టణానికి చెందిన కొల్లా ఉమామహేశ్వరరావు కుమారుడు కొల్లా సాయి ఆకాష్ 470 మార్కులకు గాను 465 మార్కులతో పట్టణంలో ప్రథమస్థానం సాధించారు. ఈ సందర్భంగా వారు సోమవారం మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును ఆయన నివాసంలో కలిశారు. సాయి ఆకాష్‌ను ప్రత్తిపాటి అభినందించి శాలువాతో సత్కరించారు.



## జాతీయ అవార్డు గ్రహీతకు సత్కారం

చిలకలూరిపేటటౌన్, ఏప్రిల్14, ప్రభాతవార్త: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విద్యా, సామాజిక సేవా రంగాలలో విశేష కృషి చేసిన ఉపాధ్యాయుడు షేక్ జాఫర్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా సోమవారం మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాఫర్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియచేశారు.



## వరికూటి శివయ్యకు ఘననివాళి



చిలకలూరిపేట, ఏప్రిల్14, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన హైకోర్టు న్యాయవాది వరికూటి కిరణ్ తండ్రి వరికూటి శివయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమం సోమవారం గ్రాండ్ వెంకటేష్‌లో జరగగా కార్యక్రమంలో మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని వరికూటి శివయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తోట రాజారమేష్, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, మద్దుమాల రవి, గంగా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



చిలకలూరిపేట, ఏప్రిల్14, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన హైకోర్టు న్యాయవాది వరికూటి కిరణ్ తండ్రి వరికూటి శివయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమం సోమవారం గ్రాండ్ వెంకటేష్‌లో జరగగా కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పాల్గొని వరికూటి శివయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గేరా లింకన్, ఇమ్మడి జానకీపతి, రాచమంటి చింతారావు, గ్రంధి ఆంజనేయులు, కర్నాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి

చిలకలూరిపేట, ఏప్రిల్14, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని నియోజకవర్గంలో వాడవాడలా పలు రాజకీయపార్టీలు, ప్రజా సంఘాలు, సేవాసంస్థలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో అంబేద్కర్ విగ్రహలకు, చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో స్థానిక ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కె నరేంద్రరెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జివిహెచ్ఎస్ ప్రసాద్, కార్యదర్శి పమిడి రాజ్‌కుమార్, ఆర్ వెంకటేశ్వరరావు, దాసరి చిట్టిబాబు, న్యాయవాదులు పాల్గొన్నారు. యంఈఓ కార్యాలయంలో యంఈఓ ఎ శ్రీనివాసరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జ్ఞానేశ్వరి అర్బన్‌అండ్‌రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చేవూరి కృష్ణమూర్తి, లాలూ దాదాసాహెబ్ సేవాసమితి అధ్యక్షులు సిద్ధాంతి కరిముల్లా, దాసరి చిట్టిబాబులు మాట్లాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గేరా యాకోబు, పి బుల్లిబాబు, యన్ దానయ్య, జె బుల్లిబాబు, మనోజ్‌కుమార్, దార్ల బుజ్జిబాబు, షేక్ బాషా, బాజీ తదితరులు పాల్గొన్నారు. చీరాల రోడ్‌లోని వెంగళరెడ్డి నగర్‌లో న్యాయవాది మాదాసు భానప్రసాద్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ రత్నకుమార్, నిరంజన్, నరసింహరావు, బాబూరావు, రత్నం తదితరులు పాల్గొన్నారు. యూటిఎఫ్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, యాసిన్, టి హరిప్రసాద్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త తోట రాజారమేష్ తదితర నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్‌సుభాని, అచ్చుకోల బ్రహ్మస్వాములు, పఠాన్ ఖాదర్‌భాషా, మునీర్‌హసన్, కూరపాటి శివశంకర్, ముద్దా యోబు, కరిముల్లా, శ్రీను తదితరులు పాల్గొన్నారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం ఆధ్వర్యంలో నాయకులు మురికిపూడి ప్రసాద్, డాక్టర్ విద్యాసాగర్, రవి నాయక్, బేబి విక్రం తదితరులు నరసరావుపేట సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నరసరావుపేట సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహనికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ పై ముద్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి శ్రీనునాయక్, కొండ్రముట్ల నాగేశ్వరరావు, మద్దుల వెంకటకోటయ్య, కోటానాయక్, పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. జాతీయ బీసి సంక్షేమ సంఘం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసి సంక్షేమ సంఘం పల్నాడు





















యువజన విభాగం అధ్యక్షుడు మాదాసు పృద్విరాజ్ సాయి, చొప్పా వీరనారాయణ, శ్యాం మనోహర్, దేవరకొండ నాగేశ్వరరావు, వంజా ముత్తయ్య, నాగేశ్వరరావు, తుర్లపాటి నగేష్, నక్కా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల హౌసింగ్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



మాచర్ల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో డా॥ బీఆర్ అంబేద్కర్ జయంఇ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హౌసింగ్ ఏఈ సాతులూరి మరియదాసు, హౌసింగ్ ఇన్‌స్పెక్టర్ మహేంద్రలు ప్రసంగించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ చదువుకునే రోజుల్లో ఆయన అనుభవించిన బాధలు సామాన్యమైనవి కావన్నారు. ఆనాటి కుల వివక్షను ధైర్యంగా ఎదుర్కొని ఈ రోజు రాజ్యాంగ నిర్మాతగా ఎదిగారంటే ఆయన మొక్కవోని దీక్ష కారణమని కొనియాడారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు



మాచర్లటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: మాచర్ల పట్టణం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ నీ కోసం జీవిస్తే నీలోనే జీవిస్తారు అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు అని, ఎంత ఎక్కువకాలం జీవించామన్నది ముఖ్యం కాదు ఎలా జీవించామన్నదే ముఖ్యమని అంబేద్కర్ మాటలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు శ్రీధర్ గుప్తా, డా॥ సదాశివరాజు, ప్రిన్సిపల్ హనుమంతరావు, పాఠశాల ఇన్‌ఛార్జిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాచర్ల తహశీల్దారు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

మాచర్ల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: మాచర్ల తహశీల్దారు కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డా॥ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు తహశీల్దారు బి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాంఘిక సంక్షేమం, అంతరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశదిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత భారతరత్న అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆలోచనాల విధానాలను కొనసాగించాలి

మాచర్లటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: ప్రపంచ మేధావి, భారతరత్న డా॥ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాచర్ల పార్కు సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాచర్ల రూబెన్ మాదిగ మాట్లాడుతూ భారతదేశానికి అంబేద్కర్ అందించిన సేవలు మరువలేనివన్నారు. ప్రతిఒక్కరూ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం తెదేపా దళిత నాయకులు మాచర్ల వాసు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, ప్రపంచ దేశాల కంటే పెద్ద రాజ్యాంగం అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దేశానికి మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, ఆర్థికవేత్త అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల దానియేలు మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రతి పౌరునికి సమాన హక్కులు, సమాన చట్టాలు, రిజర్వేషన్లు పొందుపరిచారన్నారు. దళితుల కోసం, బహుజనుల కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేసిన మహామనిషి అని కొనియాడారు. ప్రతిఒక్కరూ అంబేద్కర్ బాటలో నడవాలన్నారు. కార్యక్రమంలో మాచర్ల పట్టణ అధ్యక్షులు బొల్లెద్దుల మరియబాబు, మాచర్ల హరీష్ మాదిగ, బొల్లెద్దుల సంసోను, మాచర్ల పవన్, బొల్లెద్దుల శివ, మాచర్ల కిరణ్, మాచర్ల బాబురావు, బొల్లెద్దుల సందీప్, కొమ్ము రాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి


పిడుగురాళ్ల, ఏప్రిల్ 14 ప్రభాతవార్తః పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని కూటమి నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ఎస్సీ నేతలు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని లెనిన్‌నగర్‌లో గల కార్డ్స్ స్కూల్‌లో కార్డ్స్ సంస్థ ఆధ్వర్యాన అంబేద్కర్ జయంతిని జరిపారు. సంస్థ డిప్యూటి డైరెక్టర్ తాళ్లూరి అమరనాథ్ ఆధ్వర్యాన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేగల అబ్రహం, కొమ్ము అబ్రహం, ఎమ్మార్పీఎస్ నేత ఎస్ నాగేశ్వరరావు, హెచ్ఎం లత, దయామణి, పుష్పలత, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.



### అంబేద్కర్ జయంతి

గురజాల, ఏప్రిల్ 14 ప్రభాతవార్తః భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఇన్‌చార్జి చైర్మన్ షేక్ బడేజాని, కమిషనర్ శివన్నారాయణలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహ కమిటి, అఖిలపక్షం ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో ప్రతి ఒక్కరూ సమాన హక్కులు పొందుతున్నారన్నారు. విభిన్న జాతులు, సంస్కృతులు కలిగిన పౌరులు ఐకమత్యంతో జీవిస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కౌన్సిలర్లుతోపాటు సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ హుస్సేన్, టీడీపీ పట్టణ కన్వీనర్ అడపా శ్రీనివాసరావు, మాలపాటి రత్నాకర్, గనిపల్లి శ్యామ్, జనసేన నియోజకవర్గ కన్వీనర్ కటకం అంకారావు, టీడీపీ నేతలు శరమాల హనుమంతురావు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు లింగేశ్వరరావు, దళిత నేత బంక జైనాన్, నేషనల్ నవక్రాంతి పార్టీ అధ్యక్షుడు కనకం శ్రీనివాసరావు, మైనార్టీ నేత ఎల్ఐసీ గౌస్, కౌన్సిలర్లు చాగంటి శ్రీనివాసరావు, బండి రవి, రామాంజనేయులు, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి మాజీ ఉపసర్పంచ్ మృతి



కారంపూడి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: కారంపూడి పట్టణంలోని తెదేపా సీనియర్ నేత, మాజీ ఉపసర్పంచ్ బొమ్మిన వీరబ్రహ్మం ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. వీరబ్రహ్మం సుదీర్ఘకాలంగా తెలుగుదేశం పార్టీలో చురుకైన పాత్ర పోషించారు. 2014 నుంచి 2019 వరకు కారంపూడి ఉపసర్పంచ్‌గా పనిచేశారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ నేతలు అన్నారు. వీరబ్రహ్మానికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

కారంపూడి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బీఆర్ అంబేద్కర్ సేవలు ఎనలేనివని మండల తెలుగుదేశం పార్టీ నేతలు అన్నారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా జరిగింది. ఇందిరానగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి తెదేపా నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చింతపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెదేపా నేతలు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజకీయ విశ్లేషకుడు ప్రజలను చైతన్యపరచిన మహావ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అన్నారు. 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో అంబవాడ గ్రామంలో జన్మించిన అంబేద్కర్ కొలంబియా యూనివర్సిటీలో చదివి భారత రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. న్యాయవాది, సంఘ సంస్కర్త, ఆర్థిక వేత్తగా ఎదిగారని అన్నారు. రాజ్యాంగంలో మౌలిక చట్టాలను తీసుకువచ్చి సమాన హక్కులు కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇన్‌ఛార్జి సర్పంచ్ సరస్వతి బాయి, బాలునాయక్, కలికొ బాలకృష్ణ, చప్పిడి రాము, తండా మస్తాన్‌వలి, నాగలక్ష్మి, ఎస్సీఆర్ కృష్ణ, కాలె రాంబాబు పాల్గొన్నారు.



## మోదుగులను పరామర్శించిన పలువురు నాయకులు



పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు-పల్నాడు జిల్లాల పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకుడు మోదుగుల వేణుగోపాలరెడ్డి తండ్రి మోదుగుల పాపిరెడ్డి ఇటీవల మృతి చెందారు. సోమవారం పాపిరెడ్డి దశదిన కర్మ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపిపి భవనం పద్మలీల, మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్, జిల్లా వైఎస్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి హాజరై మోదుగులను పరామర్శించారు. పాపిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## వాడవాడలా అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు

సత్తెనపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : అంబేద్కర్‌కు నివాళులర్పించిన జనసేన నేత బొర్రా వెంకట అప్పారావు ...రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని జనసేన నేత బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆయన సత్తెనపల్లి పట్టణం, అబ్బూరు రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయంగానే నిలిచిపోతుందని, భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమన్నారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని, అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారన్నారు. కార్యక్రమంలో పట్టణ జనసేన నాయకులు, పార్టీ ఎస్సీ సెల్ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. న్యాయవాదులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలన సాధిస్తామన్నారు. ప్రజా చైతన్యభారతీ సేవా సంస్థ ఆధ్వర్యంలో... ప్రజా చైతన్యభారతీ సేవా సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. స్థానిక బాలికోన్నత పాఠశాల వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు జానకిరామయ్య, ఆంజనేయులు, ప్రేమ్‌కుమార్, ఆశీర్వాదం, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

సత్తెనపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ముందస్తు జాగ్రత్తలతో వాటిని అరికట్టవచ్చని సత్తెనపల్లి అగ్నిమాపక అధికారి ఎం.వి.సుబ్బారావు అన్నారు. అగ్నిమాపకశాఖ వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్ని ప్రమాదంలో మృతిచెందిన అమరవీరులకు నివాళులర్పించారు. 1994లో బొంబాయి షిప్ యార్డులో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో అసువులు బాసిన అగ్నిమాక సిబ్బందిని స్మరించుకుంటూ ప్రతి ఏటా ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. సీనియర్ లీడింగ్ ఫైర్ మాన్లు ఆలా శ్రీనివాసరావు, ఎస్కే గౌస్, స్టేషన్ సిబ్బంది, ఫైర్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## భారతీయ జనతాపార్టీ కార్యకర్తల సమావేశం



పెదకూరపాడు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ కార్యకర్తల సమావేశం సోమవారం అమరావతిలో జరిగింది. జిల్లా మాజీ అధ్యక్షులు ఆలోకం సుధాకర్‌బాబు అధ్యక్షత వహించారు. రాష్ట్ర నాయకులు మేకల హనుమంతరావు, జిల్లా ఇన్‌ఛార్జి కొక్కెర శ్రీనివాసయాదవ్‌లు మాట్లాడారు. మండల అధ్యక్షులు పుల్లారావు, క్రోసూరు మండల అధ్యక్షులు దమ్మాలపాటి శ్రీనివాస్, బెల్లంకొండ అధ్యక్షులు ఓర్సు రాజు, అచ్చంపేట అధ్యక్షులు టి.రమణారెడ్డి, సీనియర్ నాయకులు మద్ది బాబు, హనుమంతరావు, శివశంకర్ పాల్గొన్నారు.

## కెఎన్ఆర్ విద్యాసంస్థలలో అంబేద్కర్ జయంతి



రాజుపాలెం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : కెఎన్ఆర్ విద్యాసంస్థలలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. కళాశాల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బి.మస్తాన్‌రావు, పులిచర్ల దేవకాంత్‌లు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భారతమాత ముద్దుబిడ్డ అంబేద్కర్ అని తెలిపారు. ఎందరో కలలను ఆయన సాకారం చేశారన్నారు. వారు చూపిన బాటలో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎం.వెంకటరమణ, సాధినేని నరసింహారావు, యాకోబు, ప్రసన్నకుమార్, రజియా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదానానికి మించిన దానం మరొకటి లేదు



పెదకూరపాడు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని జనచైతన్య సమితి కార్యదర్శి సాంబశివరావు అన్నారు. పెదకూరపాడులో ఆర్యవైశ్య భోజన హోటల్ నిర్వాహకులు పొట్టి కన్నా సహకారంతో వలస కూలీలకు అన్నదానం చేశారు. ఆహారం మిగిలితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు మాట్లాడుతూ ప్రతి రోజూ లక్షలాది మంది ఆహారం అందక ఆకలి బాధతో బాధపడుతూ ఉంటారన్నారు. దాసరి కారుణ్యబాబు, ఇమ్మానియేలు పాల్గొన్నారు.

## సెయింట్‌ఆన్స్‌లో 16న ఉచిత వైద్య శిబిరం



పెదకూరపాడు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన మెగా ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. సెయింట్‌ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉపాధ్యాయులతో పాటు స్థానిక ప్రజలు మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని నాయకులు అర్తిమళ్ళ రమేష్ కోరారు. శిబిరం ఏర్పాటు కోసం పాఠశాలను సోమవారం పరిశీలించిన వారిలో ఎంపిడిఓ సోమయాజులు, డిసి ఛైర్మన్ వడ్లమూడి అప్పారావు, ఉప సర్పంచ్ రఘు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

అమరావతి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మండల వైకాపా నాయకులు ఎం.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. సిపిఎం కార్యదర్శి సూరిబాబు నాయకత్వంలో అంబేద్కర్ జయంతి జరిగింది. కార్యక్రమంలో వైకాపా ఎస్సీ సెల్ నాయకులు యాకోబు పాల్గొన్నారు. నాయకులు పుట్టి కోటయ్య, డాక్టర్ షరీఫ్, రఫీ, వినయ్ పాల్గొన్నారు.





టిడిపి ఆధ్వర్యంలో... పెదకూరపాడు గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వడ్లమూడి అప్పారావు, భాష్యం ఆంజనేయులు, షేక్.ముంతాజ్, బెల్లంకొండ రామగోపాలరావు, మద్దినేని సత్యనారాయణ, జాగర్లమూడి రఘు, మస్తాన్‌షరీఫ్, శివ, బాబూరావు, సుధాకర్, మార్క్, దాస్, కామేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి అంబేత్కర్ అడుగుజాడల్లో యువత నడవాలి

కొల్లిపర,ఏప్రిల్ 14 ప్రభాతవార్త: ప్రపంచ మేధావి అంబేత్కర్ అడుగుజాడల్లో యువత నడవాలని సీపీఎం సీనియర్ నాయకుడు ములకా శివసాంబిరెడ్డి పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రం కొల్లిపరలో అంబేత్కర్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ పిల్లి రాధిక,దళిత సంఘాల నాయకులు,సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఇదే విధంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంబేత్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వల్లభాపురం, మున్నంగి, తూములూరు, దావులూరు,అత్తోట. అన్నవరం గౌడపాలెం,దంతలూరు తదితర గ్రామాల్లో అంబేత్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఆయా కార్యక్రమాలలో ఎంపీడీఓ విజయలక్ష్మి,పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి,సీపీఎం మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్,నాయకులు మండ్రు రాజు,కంచర్ల అమృతరాజు,పిల్లి గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.





## జ్ఞాన ప్రసూనాంబ ఆలయానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



రెంటచింతల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: రెంటచింతల మండలం పాలువాయి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. సోమవారం ఆలయ ప్రాంగణానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రామరాజు చంద్రశేఖరరావు, గ్రామపెద్దల ఆధ్వర్యంలో చేపట్టనున్న ఆలయ నిర్మాణంలో తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అన్నారు. గ్రామ ప్రజలు తమ ఊరికి అమ్మవారి ఆలయం నిర్మాణం జరగాలని చిరకాలంగా కోరుకుంటున్నారని నేటికి వారి కల సాకారమైందన్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామపెద్దలు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ శిల్పి అంబేద్కర్... జాతికి వెలుగుదారి: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



రెంటచింతల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసి సమానత్వం, సాధికారత అందించిన రాజ్యాంగ శిల్పి అంబేద్కర్.. జాతికి వెలుగు దారి అని ఆయన ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. రాజ్యాం నిర్మాత అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. పాల్వాయి గ్రామంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. రెంటచింతల రైలుపేటలో జరిగిన కార్యక్రమంలో ఎంఎస్పీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు, మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి గడిపర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. వారు మాటాన్లడుతూ దళితుల ఆత్మ గౌరవానికి నిలువెత్తు ప్రతీకగా అంబేద్కర్ చిరస్మరణీయుడన్నారు. కార్యక్రమంలో సుధాకర్ మాదిగ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



వెల్దుర్తి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: ప్రపంచంలోనే అద్భుతమైన నైపుణ్యంగల మహోన్నత వ్యక్తి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. వెల్దుర్తి బస్టాండ్ సెంటర్లో జరిగిన అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 18 గంటలు అహర్నిశలు కష్టపడి చదివి దాదాపు 60 డిగ్రీ పట్టాలు పొందిన గొప్ప విద్యావేత్త అంబేద్కర్ అని కొనియాడారు. విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యలో రాణించాలన్నారు. కష్టపడితే జీవితాలు ఉన్నతంగా ఎదుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు, ఎస్సై షేక్ సమందర్‌వలి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భావితరాలకు ఆదర్శప్రాయుడు అంబేద్కర్



విజయపురిసౌత్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: ప్రతి పౌరుడికి సాధికారత కలగడం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించి చివరి వరకు అదే సిద్ధాంతాన్ని ఆచరించి చూపిన మహనీయుడు అంబేద్కర్ అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. విజయపురిసౌత్‌లో సోమవారం నిర్వహించిన అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప విద్యావేత్త, మహాజ్ఞాని, న్యాయవాది, సంఘ సంస్కర్త. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు ప్రతిఒక్కరికీ అందాలని ప్రపంచలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించారన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయులు అన్నారు. అంతరానితనం, వివక్ష నిర్మూలనకు అలుపెరుగని పోరాటం చేసిన కృషీవలుడని అంబేద్కర్ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు. జీవితంలో ఎన్నో కష్టాలు ఎదురైనా పట్టుదలతో విద్యనభ్యసించారు. ప్రతిఒక్కరూ విద్యకు ప్రాముఖ్యత ఇవ్వాలని అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం పేద మహిలలకు చీరలు పంపిణీ చేశారు. ముందుగా మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో లోకనాయకునికి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఎమ్మెల్యే చేత కేకు కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.లక్ష్మయ్య, తెదేపా మాచర్ల మండల కన్వీనరు నేరేటి వీరాస్వామి, శౌర్రెడ్డి గోపిరెడ్డి, వెంకటేశ్వర చౌదరి, సత్తిబాబు, డా॥ ఎన్.బసివిరెడ్డి, నారాయణరెడ్డి, ప్రొఫెసర్ రవికిషోర్, పీటీజీ ప్రిన్సిపల్ శామ్యూల్, కట్టా రాజు, లాంచీస్టేషన్ మేనేజరు శివారెడ్డి, అడ్వకేట్ అభిరామ్, నారాయణరెడ్డి, నరసింహమూర్తి, చినబాబు, శ్రీనివాసరావు, రాంచంద్, నాగయ్య, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : ముప్పాళ్ళ మండలం మాదల అడ్డరోడ్డు, ముప్పాళ్ళ గ్రామం బస్టాండ్ ఆవరణలో శ్రీ కన్నా రంగయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి





చలివేంద్రాలను సోమవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. అలాగే దమ్మాలపాడు అడ్డరోడ్డు వద్ద హోంగార్డు సుభాని ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాలు ఎంతో ఉపయోగంగా ఉంటాయన్నారు. నిత్యం ప్రజలు వివిధ పనులపై రాకపోకలు సాగిస్తుంటారన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ముప్పాళ్ళ గ్రామంలో శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం నందు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో కన్నా పాల్గొన్నారు. ఆయనకు గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు పెద్దలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన జొన్నలగడ్డ



సత్తెనపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని సోమవారం నిర్వహించారు. స్థానిక తాలూకా సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి న్యాయవాది జొన్నలగడ్డ విజయ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ అందించిన రాజ్యాంగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ సంజయ్‌కుమార్, రితీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లభాపురంలో ఘనంగా శిడిమాను మహోత్సవం

కొల్లిపర,ఏప్రిల్ 14 ప్రభాతవార్త: మండల పరిధిలోని వల్లభాపురంలో పేరంటాలమ్మ తిరుణాళ్ళ మహోత్సవాన్ని గత మూడు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు.దీనిలో భాగంగా మూడవ రోజైన సోమవారం శిడిమాను మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పేరంటాలమ్మ అమ్మవారికి పసుపు,కుంకుమలతో మహిళలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు.ఎస్ఐ కోటేశ్వరరావు పోలీసు బందోబస్తు నిర్వహించారు.



## రాజ్యాంగ సృష్టి కర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్



యద్లపాడు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : న్యాయ, సాంఘిక, ఆర్థిక, రాజకీయ, భావ ప్రకటన స్వేచ్ఛ, గౌరవం, సమానత్వం, వ్యక్తి హోదా సమగ్రతను పెంపొందించడానికి ఎంతో కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రసంగించారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

యద్లపాడు, ఏ ప్రిల్ 14, ప్రభాతవార్త : యద్లపాడు గ్రామ సమీపంలోని ఎన్ఎస్ఎల్ మిల్లు సమీపంలోని జాతీయ రహదారిపై కారు ఢీకున్న ప్రమాదంలో యువకుడు మృతి చెందిన



సంఘటన చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై టి శివరామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ నుండి చిలకలూరిపేట లోని పోలిరెడ్డిపాలెం గ్రామానికి ది వ్చక్ర వాహనంపై వస్తున్న మక్కెన శివరామకృష్ణ(28) మార్గమధ్యలో ఎన్ఎస్ఎల్ మిల్లు సమీపంలో ఒక కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ అకస్మాత్తుగా బ్రేక్ వేయడం వల్ల ద్విచక్ర వాహనంతో ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుందన్నారు. శివరామకృష్ణ తలకు తీవ్రంగా గాయమయ్యిదని, వెంటనే స్దానికులు అంబులెన్స్ ద్వారా అతడిని ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడలోని మణిపాల్ హాస్పిటల్‌కు తరించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం సమయంలో మృతి చెందటం జరిగిందన్నారు. సంఘటనపై కెసు నమోదు చేసుకొని విచారణ నిర్వహించుతున్నామని తెలిపారు.

## గ్రామీణ ప్రాంతంలో నాటక రంగం సజీవం

యద్లపాడు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : నేడు మారుతున్న కంప్యూటర్ యుగంలో ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి నాటక రంగాన్ని కళాకారులను, కళాభిమానులను రంజిప జేస్తూ వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారుల ప్రదర్శించే ఉత్తమ నాటికలను ఎంపికచేస్తూ వివిధ రంగాల వారి సహాయ సహకారాలతో క్రమం తప్పకుండా నాటక రంగాన్ని ముందుకు తీసుకు పోతున్న కొండవీడు







కళాపరిషత్‌కు అభినందనీయమని వక్తలు కొనియాడారు. తొలుత గ్రామానికి చెందిన నంబూరి వెంకయ్య చౌదరి, గ్రామ సర్పంచ్ షేక్ కరీమూన్ జ్యోతిప్రదీపనం, నటరాజ పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొండవీడు కళా పరిషత్ 26వ జాతీయ స్దాయి ఆహ్వాన నాటికల పోటీలు మండల పరిధిలోని లింగరావుపాలెం గ్రామంలో నిర్వహించుతున్న మూడువ రోజు కార్యక్రమాలలో వారు పాల్గొని ప్రసంగించారు. తదుపరి కరుణారస కవి భవభూతి కళాప్రాంగణంలో మొదటి నాటిక అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి విడాకులు కావాలి నాటికను రచన వల్లూరి శివప్రసాద్, దర్శకత్వం గంగోత్రి సాయి అద్వర్యంలో ప్రదర్శించారు. రెండవ నాటిక యువ భేరి థియేటర్స్ హైదరాబాద్ వారి నా శ త్రువు నాటికను రచన అక్కల తామేశ్వరయ్య, దర్శకత్వం వద్దాది సత్యనారాయణ, నిర్వహణ సునయన పర్యవేక్షణలో ప్రదర్శించారు. మూడవ నాటిక మానవతా యద్లపాడు వారి బావా ఎప్పుడొచ్చితీవు నాటికను రచన పివి భవాని ప్రసాద్, దర్శకత్వం బరుగుల రామారావు అధ్వర్యంలో కళాకారులు తమ ప్రతిభను చాటారు. నాటికల నిర్వహణ, పర్యవేక్షణా కార్యక్రమాలను కొండవీటి కళాపరిషత్ కమిటీ సభ్యులు పర్యవేణలో సాగాయి.

## దేశానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దిక్సూచి

పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశానికి దిక్సూచి అని ఎంపిపి భవనం పద్మలీల అన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భావితరాలకు ఆదర్శప్రాయుడన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేషమైన కృషి చేసిన మహనీయుడన్నారు. అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరం











కృషి చేద్దామన్నారు. ప్రపంచ మేధావి అంటే ముందుగా వినిపించే పేరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని చెప్పారు. మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్, వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి మాట్లాడుతూ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న ఎంపిలోని మోవ్లో జన్మించారన్నారు. విదేశాల్లో ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందిన తొలి ఇండియన్‌గా కీర్తి గడించారన్నారు. స్వాతంత్ర్యం తరువాత మన దేశానికి తొలి న్యాయశాఖామంత్రిగా పనిచేసి, శాఖను పటిష్టంగా నడిపారన్నారు. తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకటేశ్వరరావు, పల్లికల శ్యాంప్రసాద్, బొనిగల రాజారావు, యందేటి వెంకటసుబ్బయ్య, మంద్రు అనిత, గేరా సంజీవ్, చింతలపూడి మురళీకృష్ణ, వేముల మూర్తిరాజు, గోపిశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో...... తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆకుల సాంబశివరావు మాట్లాడుతూ ప్రస్తుతం మనం అనుభవిస్తున్న రాజ్యాంగ స్వేచ్ఛను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల, 11నెలల, 18రోజులు శ్రమపడి మనకు అందించారన్నారు. రాజ్యాంగ రచనకు 136దేశాల రాజ్యాంగాన్ని చదివి అతిపెద్ద రాజ్యాంగంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి పౌరుడిపై ఉందన్నారు తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, పఠాన్ పిరోజ్‌ఖాన్, ఎద్దు సోంబాబు, మాదల వెంకటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో..... భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో పాత పొన్నూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కలపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తున్న బిజెపి నాయకత్వంలోని నరేంద్రమోడికే సాధ్యమన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు గోవాడ వెంకటకృష్ణారావు, నాయకులు తన్నీరు శివరామకృష్ణ, గురుబాలు, నరసింహ, సురేష్, ఆరె వెంకట్రావు, పూల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ కమీషన్ సభ్యుడు ఆధ్వర్యంలో...... రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా ఆధ్వర్యంలో స్థానిక ఐలాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సైఫుల్లా మాట్లాడుతూ భారతీయులందరూ స్వేచ్ఛగా స్వతంత్ర ంగా జీవనం గడపడానికి ఒకే ఒక్క కారణం భారత రాజ్యాంగం మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటి ఉపాధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), ఎస్ఎం బాష, పుట్లా సంపత్, కొలిపర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.... స్థానిక బార్ అసోసియేషన్ హాలులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రతి ఒక్కరూ అవలంభించాలన్నారు. భారతదేశ రాజ్యాంగం ద్వారానే దేశంలో పాలన సాగుతుందన్నారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పొందుగల జయరాజు, న్యాయవాదులు మగ్బుల్‌బేగ్, బొనిగల రాజారావు, సదాశివరావు, దేవరపల్లి కోటేశ్వరరావు, అంకమ్మరావు, పిల్లి విజయ్‌కుమార్, బొనిగల అంకమ్మరావు, వసంతావు, కంచర్ల సుబ్బారావు తదితరులున్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

బాపట్ల,ఏప్రిల్14,ప్రభాతవార్త: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా ప్రభుత్వం సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల



శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బుడా ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా అధికారులు, పలువురు ఎస్సీ సంఘాల నాయకులు పుష్ప మాలలతో ఘనంగా నివాళులర్పించారు. జై భీమ్ జై అంబేద్కర్ అంటూ పెద్ద పెట్టున ప్రజలు నినదించారు. జయంతి కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ జీవిత ఘట్టాలపై ఫోటోల ప్రదర్శనను అతిథులు తిలకించారు. ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన శీతల పానీయాల స్టాల్స్ ను పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు కలిసి ప్రారంభించారు. ఏర్పాటుచేసిన అంబేద్కర్ చిత్రపటానికి అతిథులు పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అట్టడుగు వర్గాల ప్రజలకు ఓటు హక్కు ద్వారా సమాజంలో సమానత్వం కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని పార్లమెంట్ సభ్యులు అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా స్వాతంత్ర ఫలాలతో పాటు, చట్టాల ద్వారా సమాన హక్కులు కల్పించాలని వివరించారు. ఇతర దేశాల్లోనూ అంబేద్కర్ జయంతిని గొప్పగా జరుపుకోవడం భారతదేశానికి ఎంతో గర్వకారణమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి అంబేద్కర్ చేసిన కృషి, త్యాగం, నేటి సమాజానికి ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అణగారిన వర్గాల కొరకు ఆయన చేసిన పోరాటాలు, ఉద్యమాలు, సిద్ధాంతాలు అనుసరణీయమని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. రాజ్యాంగ నిర్మాణ ప్రదాత, నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. సమాజ మార్గ నిర్దేశకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. మంచి నాయకుడిగా చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, ఎస్సీ సంఘాల నాయకులు జి.చార్వాక, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

బాపట్ల,ఏప్రిల్14,ప్రభాతవార్త: ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని, గొప్ప ఆర్థికతత్వవేత్తగా ఎదిగి భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించారని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134



జయంతి కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి వేడుకల ప్రారంభ సూచికగా పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్ జ్యోతి వెలిగించారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి అతిధులు పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినీలు కోలాట నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యానభ్యసించి బైపిసిలో 975 మార్కులు సాధించిన చీరాల ఎస్సీ విద్యార్థినీ కె ధాత్రి, పర్చూరుకి చెందిన విద్యార్థిని ఎంపీసీలో 975 మార్కులు సాధించిన సమీరా లకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున నగదు బహుమతులను కలెక్టర్ అందజేశారు. యాజిలి గ్రామంలోని నీటి కుంటలో పడి ఇటీవల మృతి చెందిన ఎస్సి బాలుడు జి ప్రవీణ్ కుటుంబాన్ని కలెక్టర్ ఆదుకున్నారు. రూ.10,000 ఆర్థిక సహాయాన్ని మృతుడి తల్లి అమృతకు చెక్కు రూపంలో నగదు అందించారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక సాధికారతతోనే సమానత్వం లభిస్తుందని ఉద్యమాలు చేసిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు.. సమానత్వం కొరకు రాజ్యాంగంతో చట్టాలు రూపొందించారని ఆయన వివరించారు. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ పేదరికం, అంటరానితనాన్ని ధైర్యంగా ఎదుర్కొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యతో మేధావిగా చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. మట్టిలో మాణిక్యం, ఆణిముత్యంలా సమాజానికి దిక్సూచిలా మారారన్నారు. అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి ఉద్భవించిన నేతగా వారి హక్కుల కోసం నిరంతరం పోరాడిన యోధుడన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కమిటీ ఏర్పాటులో రాజకీయ పార్టీలకు అతీతంగా సభ్యులను నియమిస్తాం, తక్షణమే కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సూర్యలంక బీచ్ వద్ద ఎస్సీ మహిళలు దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక గది నిర్మిస్తామన్నారు. ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీలకు ముందుగా ప్రకటించినట్లు నగదు బహుమతి ఇస్తామన్నారు. శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత మాట్లాడుతూ సామ్యవాదంతో ప్రపంచ మార్గదర్శకుడిగా అంబేద్కర్ నిలిచారన్నారు. చిన్నతనంలోనే అంబేద్కర్ అస్పృశ్యతపై ఉద్యమించారన్నారు. బుడా ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ అణగారిన వర్గాలందరికీ రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ నాటిన మొక్కలోనుంచి సంక్షేమం, సమానత్వ ఫలాలు నేడు అందుతున్నాయన్నారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వ మేధావిగా ప్రపంచ దేశాలు ప్రకటించి జయంతిని జరుపుకోవడం అభినందనీయమన్నారు. భారత దేశానికి కోహినూరు వజ్రం కంటే విలువైన వ్యక్తి అంబేద్కర్ అని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా వేడుకలు జరుపుతుండగా, ఊరు వాడ ప్రజలు పండగ చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని రాజా దెబోరా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిపిఓ ప్రభాకర్, ఆర్డీవో పి గ్లోరియా, ఎస్సీ నాయకులు జి.చార్వాక, మాణిక్యరావు, లక్ష్మీ నరసయ్య, పల్నాడు శ్రీరాములు, ఎస్టీ నాయకులు ఎన్ మోహన్ కుమార్ ధర్మ, తదితరులు పాల్గొన్నారు.

## నేటితరం యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

బాపట్ల,ఏప్రిల్14,ప్రభాతవార్త: నేటి తరం యువత నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశ ప్రగతికి పాటుపడాలని జిల్లా ఎస్పీ తుషార్ దూడి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతరత్న డా. బాబాసాహెబ్



అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14వ తేదీ నమధ్యప్రదేశ్ రాష్ట్రంలోని పేద కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకున్నారన్నారు. గొప్ప మేధావి, సంఘసంస్కర్త, ఆర్థిక శాస్త్రవేత్త, రాజనీతిజ్ఞుడని కొనియాడారు. ఆయన అణగారిన బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. దళితులు, గిరిజనులు, బహుజనుల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో ఉద్యమంలో భాగమై, స్వాతంత్రం వచ్చిన అనంతరం భారత రాజ్యాంగ తయారీ ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించి దేశ ప్రజలు స్వేచ్ఛగా, పరస్పర గౌరవంతో కలిసిమెలసి జీవించాలనే దృఢ సంకల్పంతో భారతీయులు గర్వించే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించారన్నారు. బడుగు బలహీన వర్గాల రక్షణ కోసం రాజ్యాంగంలో అనేక ప్రతిపాదనలు తీసుకువచ్చారని తెలిపారు. ఆయన స్ఫూర్తిని త్యాగనిరతిని, నేటి తరం యువత ఆదర్శంగా తీసుకుని దేశ ప్రగతికి పాటుపడాలని సూచించారన్నారు. బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ మోలుద్దీన్, సీసీ హరికృష్ణ ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ కేంద్ర కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి

తాడేపల్లి,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : చంద్రబాబు విజయవాడలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ప్రైవేటీకరించాలన్న ఆలోచనమానుకో అంబేద్కర్ విగ్రహంతో వ్యాపారం చేయాలనుకోవడం దుర్మార్గం స్వరాజ్‌మైదానంలో పిపిపి విధానాన్ని అడ్డుకుంటాం,చంద్రబాబు దుర్మార్గాలను ఎండగడతాం...ఈ



సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మీడియాతో మాట్లాడారు....వారి మాటల్లోనే

--మేరుగ నాగార్జున మాజీ మంత్రి: భారత రాజ్యాంగాన్ని ప్రసాదించిన మహానీయుడు బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచంలో ఉన్నత దేశాలు కూడా భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తునా ్నయి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి రాజ్యాంగ విలువలను ఏపిలో కాలరాస్తున్నారు. జగన్ గొప్ప ఆలోచనలు,ఆశయాలతో పరిపాలిస్తే నేడు వాటికి కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. చంద్రబాబు నీకెంత ధైర్యం,ఆయన స్మృతివనం అమ్మాలనుకునే నీ పద్ధతి,ఆలోచన మార్చుకో,అంబేద్కర్ ని అమ్మకానికి పెట్టి అగౌరవపరిచిన చంద్రబాబు దుర్నీతిని ఎండగడదాం. భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందించి జగన్ నాయకత్వం మరోసారి రాష్ట్రానికి అవసరం,ఈ దిశగా మనమంతా అడుగులు వేద్దాం..

ఎం.అరుణ్‌కుమార్ ఎమ్మెల్సీ : సామాజిక న్యాయం,మహిళా సాధికారత ఇలా బడుగు బలహీనవర్గాల వారంతా ఒక మెట్టుపైన ఉండాలని ఆలోచించింది. అంబేద్కర్ ఆ తర్వాత మా నాయకుడు జగన్ మాత్రమే అంబేద్కర్ కి ఘనంగా నివాళులర్పిస్తున్నాం.

నందిగం సురేష్ మాజీ ఎంపి : అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా గత ఐదేళ్ళు జగన్ పాలన చూశాం,ఎక్కడా రాజ్యాంగ ఉల్లంఘన జరగకుండా పాలించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు షేక్ ఆసిఫ్,అంకంరెడ్డి నారాయణమూర్తి,వేల్పూల రవికుమార్,ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి,దొంతిరెడ్డి వేమారెడ్డితో పాటు పలువురు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

బాపట్ల,ఏప్రిల్14,ప్రభాతవార్త: ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలను వాడవాడలా,పట్టణ,ప్రభుత్వ కార్యాలయాలలో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల అంబేద్కర్ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణతో పాటు







పూలమాలలు వేసి ఆయన ఆశయాలను కొనసాగించాలని నినాదాలు చేశారు.

సమాజవాది పార్టీ : అంబేద్కర్ ఆశయ సాధనకు పిడిఏ తో అఖిలేష్ యాదవ్ కృషి అని మేధ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా సమాజవాది పార్టీ జిల్లా కార్యాలయము మేధ కాలేజీ బాపట్ల ప్రాంగణము నందు జరిగిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన ఆశయమైన బడుగు బలహీన వర్గాల రాజ్యాధికార సాధన సాకారం చేసే దిశగా అఖిలేష్ యాదవ్ పిడిఏ దళిత అల్పసంఖ్యాక ఆదివాసి అగ్రవర్ణ పేదలు సామాజిక న్యాయ సూత్రంతో పనిచేస్తున్నారని వెల్లడించారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు ,అంజుమన్ కమిటీ ఉపాధ్యక్షులు బాజీవలి సెక్రెటరీ అబ్దుల్ కరీం షాజహాన్, తదితరులు పాల్గొన్నారు

తాహశీల్దార్ కార్యాలయం: పేదరికం, అంటరానితనాన్ని ధైర్యంగా ఎదుర్కొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యతో మేధావిగా చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్నారని తాహసిల్దార్ షేక్ సలీమా అన్నారు. సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బాపట్ల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ షేక్ సలీమా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**డా బిఆర్ అంబేద్కర్‌కి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ:**

భారత దేశానికి కోహినూరు వజ్రం కంటే విలువైన వ్యక్తి డా బిఆర్ అంబేద్కర్ అని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. సోమవారంభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా స్థానిక జమ్ములపాలెం ప్లైఓవర్ వద్ద గల డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా వేడుకలు జరుపుతుండగా, ఊరు వాడ ప్రజలు పండగ చేసుకుంటున్నారన్నారు. అంబేద్కర్ అభిమానులు,నాయకులు తదితరలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

బాపట్ల,ఏప్రిల్14,ప్రభాతవార్త: వేసవిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన గోడ ప్రతులను స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి సోమవారం



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్షిత భారతదేశానికి ఐక్యం కావాలన్నారు. వేసవిలో అగ్ని ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశం ఉందని వాటిని నివారించడానికి ముందస్తు అవగాహన చర్యలు ముఖ్యమని ఆయన తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు నివారించాలని, గృహాలలో ప్రమాదాలు అరికట్టాలని కర్మాగారాలు, గిడ్డంగులు, తాత్కాలిక నిర్మాణాలు, పందిర్లు ద్వారా ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ద్వారా ఏప్రిల్ 14 నుంచి 20 తేదీ వరకు జరగనున్న అగ్నిమాపక వారోత్సవాలలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. అగ్ని ప్రమాదాలు అరికట్టడానికి అందరి సహకారాలు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక సేవలశాఖ అధికారి సి మాధవ నాయుడు, ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వరరావు, డిపిఓ ప్రభాకర్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ రామకృష్ణ, ఎల్ డి ఎం శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్య మనిషిని ఉన్నతుడిగా తీర్చిదిద్దుతుంది

పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త: విద్య ద్వారానే మనిషి ఉన్నతుడు అవుతాడని, విద్య అనేది రహస్యంగా దాచుకున్నటువంటి ధనం వంటిదని, ప్రతి విద్యార్థి చక్కగా చదివి ఉన్నతుడిగా ఎదగాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ సూచించారు. స్థానిక డివిసి-వివేక జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియెట్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. వీరిని ఆదివారం ఎమ్మెల్యే



ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండి చదువు మీద మాత్రమే దృష్టి పెట్టాలన్నారు. చదువును ఇష్టంతో ఎవరైతే చదువుతారో వారే సంఘంలో ఉన్నతులుగా ఎదుగుతారన్నారు. సత్ఫలితాలు సాధిస్తున్న కళాశాల డైరెక్టర్ ఉప్పల సుకుమార్‌బాబు, అధ్యాపకులను నరేంద్రకుమార్ అభినందించారు. ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియెట్‌లో 467మార్కులు సాధించి నాదెళ్ళ కృష్ణసాయి సాధించి రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలవడం స్వర్ణపురికి గర్వకారణమన్నారు. సీనియర్ ఇంటర్‌లో 988మార్కులతో జి.దుర్గాప్రసాద్, షక్ కబీర్‌ఖాన్‌లు సాధించి కళాశాల కీర్తిప్రతిష్టలు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ యాసిన్‌బాబా, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ఎకడమిక్ డీన్ బోసు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## అగ్ని సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వండి

పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త: అగ్ని సురక్షిత భారతదేశానికి ప్రతి పౌరుడు ఐక్యమవ్వాలని అగ్నిమాపకశాఖాధికారి కె.ప్రసాదరావు పిలుపునిచ్చారు. స్థానిక అగ్నిమాపకశాఖ కార్యాలయంలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఉత్సవాలు ఈ నెల 20వ తేదీ వరకు జరుగుతాయన్నారు. వేసవిలో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల



గురించి, ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశంగా ఈ ఉత్సవాలు జరుగుతాయన్నారు. ప్రమాదాల నివారణకు సురక్షితమైన గృహ సంరక్షణ పద్ధతులను, ప్రమాణికమైన విద్యుత్ పరికరాలను మాత్రమే వాడాలని సూచించారు. 1944సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి దేశవ్యాప్తంగా ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలన్నారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కొత్తూరి వంశీకృష్ణ, పల్లపోతు గణేష్, కోశాధికారి పోలిశెట్టి విజయ్‌కుమార్, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్‌యు లో అంబేడ్కర్‌కు ఘన నివాళులు

తాడేపల్లి,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : కుల మతాలకు అతీతంగా అందరూ ఒకే తాటిపై నడిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన భారత రాజ్యాంగ నిర్మాత మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



అని కెఎల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు అన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారత జాతీ గర్వించదగిన మహానీయుడు దళిత అణగారిన వర్గాల అభివృద్ధి కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ,ప్రొఫెసర్ వీసీలు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ రాజశేఖరరావు,డాక్టర్ ఎన్.వెంకట్రామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం,విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,ఎంహెచ్ఎస్ ఐఆర్ డిన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు,కెఎల్ కేంద్ర గ్రంథాలయ సంచాలకులు డాక్టర్ తాతారావు,బిఏ(ఏఎస్) ఉప విభాగాధిపతి డాక్టర్ అనిల్,డాక్టర్ ఆర్.సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తాత వెలుగులు నింపితే...మనవడు గూడు ఇచ్చాడయ్యా....

మం త్రి లోకేష్ పట్ల చెమ్మగిల్లిన కళ్ళతో తమ అభిమానాన్ని చాటుతున్న మహానాడు వాసులు

తాడేపల్లి,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : తమ ప్రాంతానికి మహానాడు అని నామకరణం చేయడంతోపాటు వీధి లైట్లతో వెలుగులు నింపింది ఎన్టీఆర్ అంటూ గతాన్ని గుర్తుచేసుకుంటున్న మహానాడు వాసులు. మహానాడు ప్రాంతంలో లోకేష్ తన పాదయాత్ర సమయంలో స్థానికులతో మమేకమై రోడ్డు పక్కన బజ్జీలు తింటూ తాము అధికారంలోనికి వచ్చాక ఇళ్ల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని,అయితేఎన్నికల సమయంలో రాజకీయ నాయకుల వాగ్దానాలు ఇలాగే ఉంటాయి అనుకున్నాం కానీ ఇచ్చిన మాట ప్రకారం ఇంత త్వరగా మంత్రి లోకేష్ ఇళ్ల స్థలాలు ఇస్తారని తాము అస్సలు ఊహించలేదంటూ ఆనంద భాష్పాలతో తన్మయత్నం చెందుతున్నారు మహానాడు వాసులు....ఐదు దశాబ్దాల కలను సాకారం చేసిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకించి మంత్రి లోకేష్ కు ఆజన్మాంతం రుణపడి ఉంటామంటూ "మన ఇల్లు - మన లోకేష్" కార్యక్రమం ద్వారా ఇళ్ళ పట్టాలు పొందిన మహానాడు ప్రాంత వాసులు చెబుతున్నారు.

15-4Pg5.qxd:15-4Pg5.qxd 15/04/25 10:26 PM Page 1



# అంబేద్కర్‌కు శత్రువులు బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్‌లే..

## కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్‌కు బీజేపీ, ఆర్ఎస్ఎస్ శత్రువులంటూ కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన ఆశయాలను నెరవేర్చే ఉద్దేశం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. మోదీ సర్కార్‌లో అంబేద్కర్‌పై గౌరవం మాటలకే పరిమితమని ఎద్దేవా చేశారు. ఆయన వారసత్వంపై ఎప్పుడూ పెదవి విరుస్తూనే ఉన్నారని వ్యాఖ్యానించారు. 1952 ఎన్నికల్లో అంబేద్కర్ ఓటమికి ఎస్ఏ డాంగే, వీడీ సావర్కర్ కారణమని, ఆ విషయాన్ని అంబేద్కర్ ఓ లేఖలో పేర్కొన్నారని ఖర్గే తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మీడియా సమావేశంలో పాల్గొన్న ఖర్గే కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రాజ్యాంగం ఆశయాలను కాంగ్రెస్ నాశనం చేసిందని హర్యానాలో మోదీ చేసిన వ్యాఖ్యలను ఖర్గే తిప్పికొట్టారు. అసలు అంబేద్కర్ సూత్రాలను మోదీ ఎప్పుడు అవలంబించారు? అని ఖర్గే ప్రశ్నించారు. ఆ ప్రశ్నలకు సమాధానాలు చెప్పేందుకు వారు సిద్ధంగా లేరని అన్నారు. ఆయన జీవించి ఉన్నప్పుడు ఆయనకు మద్దతు ఇవ్వలేదని, బౌద్ధమతాన్ని స్వీకరించినప్పుడు అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. అంబేద్కర్ మహర్ సమాజానికి చెందిన వాడని, అంటరాని వాడని అన్నట్లు తెలిపారు. 2 సంవత్సరాల క్రితం మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినప్పుడు కాంగ్రెస్ దానిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసింది. అందులో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలనేది మా డిమాండ్. అదే మా లక్ష్యం. దీని కోసం మేం చాలా కాలంగా పోరాడుతున్నాం. కానీ మోదీ సర్కార్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అహ్మదాబాద్ సమావేశంలో ఆ విషయంపై ప్రచారాన్ని ప్రారంభించాలని నిర్ణయించాం అని ఖర్గే చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రైవేటు విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు అమలుచేయాలని మల్లికార్జున ఖర్గే అన్నారు. రాజ్యాంగం పౌరులకు అంబేద్కర్ ఇచ్చిన బహుమతి. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం పొందే హక్కును కల్పిస్తుంది. ఏఐసీసీ సమావేశంలో సామాజిక న్యాయానికి సంబంధించిన అభిప్రాయాలను ముందుకు తీసుకెళుతున్నాం అని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం, కేంద్రం విధానాలను రూపొందిస్తోంది. కానీ, 2021 జనాభా లెక్కల గురించి ఇంత వరకు జాడ లేదు. సాధారణ జనాభా లెక్కలతో పాటు ఏ విభాగంలో ఎంత పురోగతి సాధించామో తెలుసుకోవడానికి కులగణన ఉపయోగపడుతుంది. అందుకే కులగణన కోసం కాంగ్రెస్ తన గళం వినిపిస్తోంది అని మల్లికార్జున ఖర్గే తెలిపారు.



# నిప్పుతో చెలగాటమాడితే మీకే ముప్పు

## బంగ్లా తాత్కాలిక సారథి యూనస్‌కు హసీనా హెచ్చరిక

**ఢాకా, ఏప్రిల్ 14:** బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ చర్యలను మాజీ ప్రధాని షేక్ హసీనా దుయ్యబట్టారు. నిప్పుతో చెలగాటమాడితే అది మిమ్మల్నే దహించి వేస్తుందని హెచ్చరించారు. అధికార దాహంతో విదేశీయులతో కలిసి దేశ పతనానికి యత్నించారని తీవ్ర ఆరోపణలు చేశారు. బంగ్లాలోని తన మద్దతుదారులను ఉద్దేశించి హసీనా వర్చువల్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా యూనస్‌ను స్వార్థపూరిత రుణదాత అని దుయ్యబట్టారు. 'బంగ్లాదేశ్ స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధించి అన్ని గుర్తులను చెరిపేస్తున్నారు. స్వాతంత్ర్య సమర యోధులను అవమానిస్తున్నారు. వారికి గుర్తుగా అన్ని జిల్లాల్లో నిర్మించిన భవనాలను తగలబెడుతున్నారు. ఈ చర్యలను యూనస్ సమర్థించుకుంటున్నారా? మీరు నిప్పుతో చెలగాటమాడితే అది మిమ్మల్ని దహించివేస్తుంది. ఆ వడ్డీ వ్యాపారి, అధికార, ధన దాహం కలిగిన స్వార్థపరుడు విదేశీయులతో కలిసి కుట్ర పన్నాడు. దేశాన్ని నాశనం చేయడానికి విదేశీ సంపదను ఉపయోగించాడు. అక్కడి రాజకీయ పార్టీలు అవామీలీగ్ నాయకులపై దారుణాలకు ఒడిగడుతున్నాయి' అని మండిపడ్డారు. గతంలో కూడా ఆమె ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. అవామీ లీగ్ పార్టీ సభ్యులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్న వారికి తగిన బుద్ధి చెప్పేరోజు వస్తుందని అన్నారు. త్వరలో బంగ్లాకు తిరిగి వస్తానని అన్నారు. 'ఒక్క రోజులోనే నా తండ్రి, తల్లి, సోదరుడిని కోల్పోయాను. నాడు వారు మమ్మల్ని దేశంలోకి రానివ్వలేదు. మీ సొంత వారిని కోల్పోయి ఇప్పుడు మీరంతా అనుభవిస్తున్న బాధను నేను అర్థం చేసుకోగలను. నా ద్వారా మీ అందరికీ మంచి చేయాలని ఆ భగవంతుడు కోరుకుంటున్నాడేమో. అందుకే నన్ను ఇంకా రక్షిస్తున్నాడు. నేను తిరిగి వచ్చాక అన్యాయం చేసిన వారందరికీ కఠిన శిక్ష అమలుచేస్తా' అని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఇదిలా ఉంటే.. హసీనాపై అక్కడి న్యాయస్థానం మరోసారి అరెస్టు వారెంట్ జారీ చేసింది. అధికారాన్ని దుర్వినియోగం చేసి అక్రమంగా అక్రమంగా భూమిని స్వాధీనం చేసుకున్నారంటూ హసీనాతోపాటు ఆమె సోదరి రెహానా, మరికొందరిపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆదివారం అరెస్టు వారెంటు జారీ అయింది.

# టారిఫ్‌ల నుంచి ఏ దేశానికీ మినహాయింపు లేదు

## చైనాకైతే రాయితీ ప్రసక్తే లేదు:డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికా టారిఫ్‌ల నుంచి ఏ దేశానికి మినహాయింపు లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెగేసి చెప్పారు. మరీ ముఖ్యంగా చైనాకు ఎటువంటి రాయితీ లభించదని తేల్చేశారు. తన కఠిన వాణిజ్య విధానాన్ని ఆయన ఆదివారం పునరుద్ఘాటించారు. 'మా నుంచి అసంబద్ధమైన వాణిజ్య మిగులు, నాన్ మానిటరీ టారిఫ్ అడ్డంకులు సృష్టించిన ఏ దేశానికి మినహాయింపు లభించదు. ముఖ్యంగా చైనాకు రాదు. ఆ దేశం మాతో దారుణంగా వ్యవహరించింది. శుక్రవారం టారిఫ్ మినహాయింపు ప్రకటించలేదు. ఆ ఉత్పత్తులు 20 శాతం ఫెంటనిల్ పన్ను పరిధిలోకి వస్తాయి. అవి కేవలం ప్రత్యేకమైన టారిఫ్ బకెట్‌లోకి మారాయి. తప్పుడు వార్తలు రాసేవారికి ఇది తెలుసు కానీ, వారు దీనిని రిపోర్టు చేయరు. రానున్న నేషనల్ టారిఫ్ ఇన్వెస్టిగేషన్‌లో సెమికండెక్టర్లు, మొత్తం ఎలక్ట్రానిక్ సామగ్రిని పరిశీలిస్తున్నాం. దీనిని బట్టి దేశీయంగా వీటిని ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందని తేలింది. అప్పుడే మనం చైనా చేతిలో బందీగా మారకుండా ఉంటాం. ఆ దేశం అమెరికా ప్రజల శక్తిని దెబ్బతీయడానికి ఉన్న ప్రతీ అవకాశాన్ని వాడుకొంటోంది. దానిని కొనసాగనీయం. ఆ రోజులు ముగిశాయి. అమెరికా స్వర్ణయుగం మొదలైంది. భవిష్యత్తులో పన్ను, నియంత్రణల్లో భారీ మొత్తం మినహాయింపులు లభించనున్నాయి. మన దేశంలోని వస్తువులు తయారుచేసి గతంలో ఇతర దేశాలు ముఖ్యంగా చైనా మనతో ఎలా వ్యవహరించిందో మనం కూడా అలానే చేద్దాం. చివరిగా చెప్పేదేంటంటే మన దేశాన్ని గతంలో ఎన్నడూ లేనంత పెద్దది, మెరుగైంది, బలమైందిగా మార్చనున్నాం. మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అని ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు.

**మరిన్ని టారిఫ్‌లు:** ఇక అమెరికా వాణిజ్యమంత్రి హోవార్డ్ లుట్నిక్ ఆదివారం మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్ వస్తువులపై ట్రంప్ కార్యవర్గం ఇచ్చిన మినహాయింపులు తాత్కాలికమైనవే అన్నారు. రెండు నెలల్లోపు ప్రకటించనున్న సెమీకండక్టర్ టారిఫ్ పరిధిలోకి వచ్చే అవకాశం ఉందని వివరించారు. వాటి ఉత్పత్తి కేంద్రాలను అమెరికాకు తరలించేలా వాటిపై దృష్టి పెట్టనున్నామన్నారు. 'మాకు సెమీకండక్టర్లు, చిప్స్, ఫ్లాట్ ప్యానల్స్ అవసరం. అమెరికాను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో వారి పాత్ర ఉంది. మాకు అవసరమైన అన్ని వస్తువుల కోసం మేము ఆగ్నేయాసియాపై ఆధారపడదల్చుకోలేదు. అందుకే వారిని ప్రతీకార పన్నుల నుంచి మినహాయించి.. సెమీకండక్టర్ పన్నుల పరిధిలోకి తీసుకొద్దామని ట్రంప్ అంటున్నారు' అని లుట్నిక్ వెల్లడించారు.

## ట్రంప్ హత్యకు డబ్బులివ్వలేదని తల్లిదండ్రులను కాల్చిచంపిన యువకుడు

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికాలో డబ్బులివ్వలేదని తల్లిదండ్రులను ఓ యువకుడు(17) దారుణంగా కాల్చి చంపిన కేసులో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హత్య చేసేందుకు కుట్ర పన్నాడని తెలిపింది. అందుకోసం డబ్బులు ఇవ్వట్లేదనే తల్లిదండ్రులపై దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ మేరకు ఫెడరల్ వారెంట్‌లో అధికారులు వెల్లడించారు. విస్కాన్సిన్‌లోని మిల్వాకీ ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల నికిటా క్యాసప్ అనే కుర్రాడు, ఫిబ్రవరి 11న తన తల్లి టటియానా, సవతి తండ్రి డొనాల్డ్ మేయర్‌ను తన నివాసంలోనే అతి దారుణంగా తుపాకీతో కాల్చాడు. అనంతరం వారిద్దరూ మృతిచెందారు. ఆ తర్వాత వారి మృతదేహాలతో పాటే నివసించాడు. అనంతరం 14వేల డాలర్ల నగదు, పాస్‌పోర్ట్ తదితర వస్తువులు తీసుకుని ఇంటి నుంచి పరారయ్యాడు. ఘటన జరిగిన కొద్ది రోజులకు నిందితుడి ఇంటి ఈ నుంచి దుర్వాసన రావడం మొదలైంది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలికి వచ్చి చూడగా హత్య విషయం వెలుగులోకి వచ్చింది. అనంతరం మార్చిలో కాన్సస్‌లో నిందితుడు నికిటాను అరెస్టు చేశారు పోలీసులు. అనంతరం తమదైన శైలిలో విచారించగా నిందితుడి గురించి సంచలన విషయాలు బయటకు వచ్చాయి. ఆర్థిక అవసరాలు, స్వేచ్ఛకోసమే అతడు తల్లిదండ్రులను చంపినట్లు వెల్లడైంది. అంతేకాకుండా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను చంపేందుకు నికిటా కుట్ర చేసినట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. అయితే, నిందితుడు పన్నిన దారుణమైన ఈ కుట్ర గురించి తల్లిదండ్రులకు తెలియడం వల్లనే వారిని నికిటా చంపేసినట్లు తెలిసింది. వారిని చంపిన తర్వాత ఆ నిందితుడు ఓ డ్రోన్, ఇతర పేలుడు పదార్థాలను కొనుగోలు చేశాడని దర్యాప్తులో తెలిపింది. అధ్యక్షుడిని అంతమొందించే ప్లాన్ ఓ రష్యా వ్యక్తితో కలిసి నిందితుడు వేసినట్లు తెలుస్తోంది. టిక్‌టాక్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా యాప్‌లలో ఇతడు సంభాషణలు జరిపినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. అధ్యక్షుడిని చంపేసిన తర్వాత ఉక్రెయిన్ పారిపోవాలని నిందితుడు ప్లాన్ వేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఈ సంచలన కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది.



## ట్రంప్‌కు షాకిచ్చిన చైనా

### ప్రధాన ఖనిజాల ఎగుమతులు నిలిపివేసిన డ్రాగన్

**బీజింగ్, ఏప్రిల్ 14:** అమెరికా చైనాలమధ్య ట్రేడ్ వార్ మరింత తీవ్రం అయింది. అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను ఎగుమతిచేయడం చైనా నిలిపివేసింది. దీనితో పశ్చిమదేశాల్లో ఆయుధాలు ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీకండక్టర్ల కంపెనీలకు సమస్యలు ఎదురవుతున్నాయి. ఎగుమతులకు సంబంధించిన నిబంధనలు చైనా రూపొందిస్తోంది. అప్పటివరకూ చైనా పోర్టులనుంచి మాగ్నెట్‌ల ఎగుమతులను నిలిపివేసారు. ట్రంప్ ప్రారంబించిన వాణిజ్యయుద్ధానికి ప్రతిస్పందనగానే కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ఖనిజాల్లో సుమారు 90 శాతం చైనానుంచే వెళుతున్నాయి. ఈనెల 2 నుంచి చైనా వీటి ఎగుమతులపై ఆంక్షలు విధించింది. ఇప్పటికే చైనా ఉత్పత్తులపై 54శాతం ట్యారిఫ్‌లను ట్రంప్ ప్రకటించారు. వీటినికాకుండా పర్మనెంట్ మాగ్నెట్లు ఇతర ఉత్పత్తులను కూడా నిలిపేసారు. ఈ లోటును భర్తీచేసుకోవడం అగ్రరాజ్యానికి ఇబ్బందికరంగా మారనుంది. అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు మరింత ముందిరితే ఇలాంటి చర్యలుచేపడతామని చైనా ఎప్పటినుంచో చెపుతోంది.



# అయ్యప్ప బంగారులాకెట్లు పంపిణీ ప్రారంభం

## మొదటి లాకెట్ ఆంధ్రప్రదేశ్ భక్తుడికే..

**తిరువనంతపురం, ఏప్రిల్ 14:** అయ్యప్ప రూపంలో ఉన్న బంగారు లాకెట్ల పంపిణీ సోమవారం విషు పర్వదినం సందర్భంగా ప్రారంభించింది. శబరిమల ఆలయం గర్భ గుడిలో ఉంచి పూజించిన బంగారు లాకెట్ల పంపిణీని కేరళ దేవాదాయశాఖ మంత్రి వీఎన్ వాసవన్ ప్రారంభించారు. దీంతో చాలాకాలంగా ఉన్న అయ్యప్ప భక్తుల డిమాండ్ నేరవేరిందని బోర్డు తెలిపింది. ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భక్తుడికి మంత్రి వాసవన్ మొదటి లాకెట్ అందజేశారు. ఆ తరువాత శబరిమల తంత్రి (ప్రధాన పూజారి) కందరారు రాజీవరు, టీడీబీ అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్, బోర్డు సభ్యుడు ఏ అజికుమార్ మిగిలిన భక్తులకు లాకెట్లను పంపిణీ చేశారు. అయ్యప్ప లాకెట్లను 2 గ్రాములు, 4 గ్రాములు, 8 గ్రాములలో సైజుల్లో తయారు చేసినట్లు టీడీబీ తెలిపింది. 2గ్రాముల బంగారు లాకెట్ ధర రూ. 19,300 గా నిర్ణయించారు. 4గ్రాముల లాకెట్ ధర రూ.38,600, 8గ్రాముల బరువున్న బంగారు లాకెట్ ధర రూ.77,200 అని టీడీబీ తెలిపింది. బుకింగ్ ప్రారంభమైన రెండు రోజు ల్లోనే మొత్తం 100 మంది భక్తులు లాకెట్లను బుక్ చేసుకున్నారని టీడీబీ ప్రకటనలో పేర్కొం ది. అయ్యప్ప భక్తులు ఈ బంగారు లాకెట్లను రెండు విధాలుగా కొనుగోలు చేయవచ్చని దేవస్థానం బోర్డు ఇంతకుముందు తెలిపింది. ఆన్ లైన్ లేదా ఆలయ ప్రధాన ప్రాంతమైన సన్నిధానంలోని దేవస్వోమ్ పరిపాలనా కార్యా లయంలో నగదు చెల్లించడం ద్వారా పొందవ చ్చని వెల్లడించింది. బంగారు లాకెట్‌ను ఆలయ పవిత్ర గర్భ గుడి లోపల పూజలు నిర్వహించి అందజేస్తారు. ఇలాచేయడం వల్ల భక్తులకు అదనపు ప్రత్యేకతను ఇస్తుందని దేవస్థానం పేర్కొంది. అయ్యప్ప స్వామి ఫొటోతో బంగారు లాకెట్లను తయారు చేసి సప్లై చేసే టెండర్లను తమిళనాడుకు చెందిన జీఆర్‌టీ జ్యువెల్లర్స్, కేరళకు చెందిన కల్యాణ్ జ్యువెల్లర్స్ దక్కించుకున్నాయి. మలయాళ క్యాలెండర్‌ప్రకారంసంవత్సరంలోని తొలి మాసం పేరు మెడమ్. ఈ నెలలోని మొదటి రోజే విషు. విషు పర్వదిన వేడుకల్లో ఈ బంగారు లాకెట్లు ముఖ్యమైన భాగం. ఇది శబరిమల సందర్శించే వేలాది మంది భక్తులకు ఆధ్యాత్మిక అనుభవాన్ని మరింత సుసంపన్నం చేస్తుందనే భావన ఉంది.

# వక్ఫ్ ఆందోళనలతో ముర్షిదాబాద్‌లో భయం..భయం!



**ముర్షిదాబాద్, ఏప్రిల్ 14:** వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ బంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి పోలీసులు ఇప్పటివరకు 150 మందిని అరెస్టు చేశారు. కొత్తగా ఎక్కడా హింసాత్మక సంఘటనలు జరగలేదని పోలీసులు తెలిపారు. ముర్షిదాబాద్ జిల్లాలోని సుతి, ధులియాన్, సంసేర్‌గంజ్, జంగీపూర్ ప్రాంతాల్లో పరిస్థితి ప్రశాంతంగా ఉందని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు విధించిన పోలీసులు, హైకోర్టు ఆదేశాల మేరకు తీలీనీ బలగాలను కూడా మోహరించారు. ఉన్నతాధికారులు రాత్రంతా ఆయా ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. హింసకు పాల్పడిన నిందితుల కోసం గాలింపు చేపట్టిన పోలీసులు ఆదివారం తెల్లవారుజామున మరో 12 మందిని అరెస్టు చేశారు. వీరితో కలిపి ఇప్పటివరకు అరెస్ట్ చేసిన వారి సంఖ్య 150కి చేరినట్లు సీనియర్ అధికారి తెలిపారు. హింసాత్మక ప్రాంతాల్లో ఇంటర్నెట్ నిలిపివేసినట్లు చెప్పారు. హింసాత్మక ఘటనలపై దర్యాప్తు జరుగుతోందని మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని వివరించారు. 400 కుటుంబాలు పక్క జిల్లాకు ముర్షిదాబాద్‌లో హింసాత్మక ఘటనల తర్వాత ఓ వర్గానికి చెందిన వారు భయంతో మరో ప్రాంతానికి తరలి వెళుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దాదాపు 400 కుటుంబాలు ధులియాన్ నుంచి సమీపంలోని మాల్దా ప్రాంతానికి తరలివెళ్లారని బంగాల్ శాసనసభ విపక్షనేత సువేందు అధికారి ఎక్స్‌లో పోస్టు చేశారు. బాధితులంతా స్థానిక నదిని దాటుకోని మాల్దా జిల్లాలోని బైస్నాబ్‌నగర్ ఉన్న ఓ పాఠశాలలో తలదాచుకుంటున్నారని తెలిపారు. ఓ వర్గంపై క్రమంగా తప్పుకుండా దాడులు జరుగుతున్న నేపథ్యంలో బంగాల్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఉన్న జిల్లాలను సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టం కింద కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించాలని బీజేపీ ఎంపీ జోతిర్మయి సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. మాల్దా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణ, నదియా జిల్లాల్లో దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దాదాపు 86 కుటుంబాలకు చెందిన ఇళ్లు, దుకాణాలను ధ్వంసం చేయడంతో పాటు లూటీ చేశారని ఆరోపించారు. ముర్షిదాబాద్‌లో శాంతిని నెలకొల్పేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తృణముల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఎంపీ ఇషా ఖాన్ చౌదురీ కోరారు. శాంతిని పునరుద్ధరించడానికి అన్ని వర్గాల నాయకులను, పార్టీలను ఏకతాటిపైకి తీసుకరావడం కీలమని అన్నారు.

# అరేబియా తీరంలో భారీగా డ్రగ్స్ స్వాధీనం

**అహ్మదాబాద్, ఏప్రిల్ 14:** అరేబియా సముద్రంలో ఇండియన్ కోస్ట్ గార్డ్ సీజీ డేరింగ్ ఆపరేషన్ చేసింది. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ ఏటీఎస్‌తో కలిసి రూ.1800 కోట్లు విలువ చేసే 300 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు సోమవారం ఐసీజీ అధికారులు వివరాలు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌ను మెథాంఫెటమైన్ గా అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై తదుపరి దర్యాప్తును ఏటీఎస్‌కు అప్పగించారు. కోస్ట్‌గార్డ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, స్మగ్లర్ల కార్యకలాపాలపై ఇండియన్ కోస్ట్ గార్డ్‌కు సమాచారం అందింది. అనంతరం ఏప్రిల్ 1213 అర్ధరాత్రి గుజరాత్ తీరంలోని అరేబియా సముద్రంలో ఏటీఎస్‌తో కలిసి ఆపరేషన్ చేపట్టింది ఐసీజీ. బోటుపై వెళ్తున్న స్మగ్లర్లను చీకట్లో కోస్ట్‌గార్డ్ నౌక వెంటాడింది. తమ వైపు సమీపిస్తున్న ఐసీజీ నౌకను చూసిన స్మగ్లర్లు డ్రగ్స్‌ను సుముద్రంలో పారేసి ఇంటర్నేషనల్ మారిటైమ్ బౌండరీ లైన్‌ను దాటి వెళ్లిపోయారు. అయితే, స్మగ్లర్ల బోట్‌ను గుర్తించే సరికి అది ఐఎమ్‌బీఎల్‌కు సమీ పంలో ఉందని, అందుకే వారు తప్పించుకునేం దుకు అవకాశం ఏర్పడిందని కోస్ట్‌గార్డ్ తెలిపింది. ఆ తర్వాత కోస్ట్ గార్డ్ సిబ్బంది రంగంలోకి దిగి అత్యంత ప్రతికూల, చీకటి వాతావరణంలో డ్రగ్స్‌ను సముద్రం నుంచి బయటకు తీశాయని వెల్లడించింది. తదుపరి విచారణ కోసం సీజ్ చేసిన మెటీరియల్‌ను ఐసీజీ ద్వారా పోరు బందర్‌కు తరలించినట్లు పేర్కొంది.

ఇటీవలి కొన్నేళ్లలో ఐసీజీ, ఏటీఎస్ 13 విజయవం తమైన ఆపరేషన్లలో భాగమయ్యాయని వెల్లడించింది. గతేడాది నంబర్‌లో కూడా ఐసీజీ భారీ అపరేషన్ చేపట్టింది. అండమాన్ నికోబార్ తీరంలో కోస్ట్ గార్డ్ సిబ్బంది భారీగా మాదక ద్రవ్యాలను పట్టుకున్నారు. ఫిషింగ్ బోటు నుంచి ఆరు టన్నుల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. కోస్ట్‌గార్డ్ చరిత్రలోనే ఇంత భారీ మొత్తంలో మాదక ద్రవ్యాలు పట్టుబడటం ఇదే తొలిసారి. 6,000 కిలోల మెథాంఫేటమిన్‌నుతరలిస్తున్న బోటును సీజ్ చేశారు. అంతర్జాతీయ మార్కె ట్‌లో కోట్ల రూపాయల విలువ చేసే మెథాం ఫేటమిన్‌ను 2కిలోల చొప్పున 3 వేల ప్యాకెట్లలో తరలిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 23న కోస్ట్ గార్డ్ డోర్నియర్ విమానం పైలట్ సాధారణ పెట్రోలింగ్‌లో ఉన్నప్పుడు, పోర్ట్ బ్లెయిర్ నుంచి దాదాపు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న బారెన్ ద్వీపంలో ఒక ఫిషింగ్ బోటు అనుమానాస్పద కదలికను గమనించినట్లు డిఫెన్స్ అధికారి తెలిపారు. దాడిచేస్తే భారీ మొత్తంలో ఉన్న మెథాఫెంటమిన్ బయటపడింది.

# నాకుటుంబ ఆశీస్సులతో రాజకీయాల్లోకి వస్తా..

## ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ భర్త, ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా రాజకీయాల్లోకి వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారు. నేను రాజకీయాల్లోకి రావాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తే, కచ్చితంగా నా కుటుంబ సభ్యుల ఆశీస్సులతో వస్తానని రాబర్ట్ వాద్రా స్పష్టం చేశారు. నాకు గాంధీ కుటుంబంతో ఉన్న అనుబంధం వల్లనే రాజకీయాలతో సంబంధం ఏర్పడింది. చాలా సంవత్సరాలుగా పలు రాజకీయ పార్టీలు నన్ను రాజకీయాల్లోకి లాగడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో లేదా ఇతర రాజకీయ గొడవల సమయంలో నా పేరును బాగా వాడుకుంటుంటాయి. ప్రియాంక నుంచి చాలా నేర్చుకున్నా. నా కుటుంబం నుంచి,ముఖ్యంగా నా భార్య ప్రియాంక, బావమరిది రాహుల్ గాంధీ నుంచి చాలా నేర్చుకున్నా. వాళ్లు పార్లమెంట్‌లో చాలా చక్కగా పనిచేస్తున్నారు. నేను ఎప్పుడూ ప్రియాంక పార్లమెంట్‌లో ఉండాలని కోరుకున్నాను. ఇప్పుడు ఆమె ఎంపీగా ఉంది. చాలా కష్టపడి పనిచేస్తోంది. కాంగ్రెస్ పార్టీ నన్ను రాజకీయాల్లో తేవాలని నిర్ణయిస్తే, విభజన శక్తులతో పోరాడడానికి, దేశాన్ని లౌకికంగా ఉంచడానికి కృషి చేస్తా. ఇందుకోసం పార్లమెంట్‌లో మరిన్ని గొంతుకలు అవసరం అని నేను అర్థం చేసుకున్నా. నా కుటుంబ సభ్యులతో ఆశీస్సులతో రాజకీయాల్లోకి వస్తా. క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతుందో, ఏ మార్పు అవసరమో నాకు చాలా అవగాహన ఉందని వారికి తెలుసు.'బ్యాంక్ రుణాల ఎగవేత కేసులో ప్రధాన నిందితుడిగా ఉండి, దేశం నుంచి పారిపోయిన వ్యాపారవేత్త మెహుల్ ఛోక్సీని బెల్జియంలో అరెస్ట్ చేయడంపై రాబర్ట్ వాద్రా తనదైన రీతిలో స్పందించారు. మెహుల్‌ను అరెస్ట్ చేయడం మన దేశానికి చాలాపెద్ద విషయం. అయితే అరెస్ట్ చేయడం ముఖ్యమైనదే అయినప్పటికీ, అతను దోచుకున్న సొమ్మును తిరిగి వసూలు చేయడం, నష్టపోయిన వ్యక్తులకు తగిన విధంగా పరిహారం అందించడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం దీని గురించి ఆలోచించాలి. నీరవ్ మోదీ సహా, ఆర్థిక నేరస్థులను తిరిగి భారత దేశానికి రప్పించాలి. నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేలా చూడాలి అని రాబర్ట్ వాద్రా అన్నారు. 65ఏళ్ల వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి రూ.13,850 కోట్ల రుణం తీసు కుని ఎగ్గొట్టాడు. ఇతని మేనల్లుడు నీరవ్ మోదీ కూడా ఈ మోసంలో ప్రధాన పాత్రధారిగా ఉన్నాడు. వీరిద్దరి గురించి సీబీఐ, ఈడీలు గాలి స్తున్నాయి. 2018 జనవరి 2న భారతదేశం నుంచి పారిపోయిన మెహుల్ ఛోక్సీని బెల్జి యంలో సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు.



# జడ్జిని దొంగగా చూపించిన పోలీస్

**లక్నో, ఏప్రిల్ 14:** ఒక పోలీస్ అధికారి ఏకంగా జడ్జిని దొంగగా పేర్కొన్నాడు. ఆ చిరునామాలో వెతికినా కనిపించలేదంటూ కోర్టుకు నివేదిక ఇచ్చాడు. ఆ న్యాయమూర్తి ఇది చూసి కంగుతిన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఆ పోలీస్‌పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికా రులను ఆదేశించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజా బాద్‌లో ఈ సంఘటన జరిగింది. 2012లో రాజ్‌కుమార్ అలియాస్ పప్పుపై దొంగతనం కేసు నమోదైంది. నాటి నుంచి అరెస్ట్ కాకుండా అతడు తప్పించుకుని తిరుగుతున్నాడు. పలుసార్లు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసినప్పటికీ కోర్టుకు హాజరుకాలేదు. దీంతో రాజ్‌కుమార్‌ను నేరస్థుడిగా ప్రకటించి సంబంధిత సెక్షన్ కింద చర్యలు తీసుకోవాలని చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ నగ్మా ఖాన్ పోలీసులను ఆదేశించారు. కాగా, సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) బన్వరీలాల్ కోర్టు ఉత్తర్వుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. దానిని పూర్తిగా చదవకుండానే కోర్టుకు నివేదిక ఇచ్చాడు. నిందితుడి పేరుకు బదులు న్యాయమూర్తి నగ్మా ఖాన్ పేరును ప్రస్తావించాడు. ఆ చిరునామాలో వెతికినప్పటికీ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయిన నిందితుడ్ని కనుగొనలేకపోయినట్లు అందులో పేర్కొన్నాడు. మరో వైపు మార్చి 23న ఈ కేసుపై కోర్టులో విచారణ జరిగింది. ఎస్ఐ బన్వరీలాల్ కోర్టుకు సమర్పించిన నివేదిక చూసి న్యాయమూర్తి నగ్మా ఖాన్ గందరగోళం చెందారు. నిందితుడి పేరు బదులు తన పేరు ఉండటం చూసి ఆమె షాకయ్యారు. ఆ పోలీస్ అధికారి నిరక్ష్యం పై మండిపడ్డారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధి కారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఎస్ఐ బన్వరీలాల్‌ను సస్పెండ్ చేశారు. ఆయనపై శాఖాపరంగా దర్యాప్తు చేస్తున్నారు.



15-4Pg6exHMNWJQE.qxd:15-4Pg6exHMNWJQE.qxd 15/04/25 12:45 AM Page 1



# కడప చెన్నై జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం - ముగ్గురు దుర్మరణం

**రాజంపేట అర్బన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త** కడప జిల్లా ఒంటిమిట్ట మండలం నడింపల్లి వద్ద సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. తిరుపతి నుంచి నంద్యాల వెళుతున్న స్కార్పియో వాహనం ఎదురుగా వస్తున్న కడప డిపోకు చెందిన ఏసి బస్సును ఢీకొనడంతో స్కార్పియో లో వస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు .అతి వేగంగా వస్తున్న స్కార్పియో వాహనం ప్రమాద దృశ్యం భీతావహంగా కనిపించింది. బస్సును ఢీకొన్న స్కార్పియో టాప్ మొత్తం లేచి దూరంగా పడిపోయిందంటే ఎంత వేగంగా వాహనం నడిపారో అర్థం చేసుకోవచ్చు. ఈ ఘటనలో వెనుక వస్తున్న పోలీసు వాహనం బొలేరో కూడా చెట్టుకు ఢీకొంది.కడప తిరుపతి ఏసి బస్సును కూడా ఢీకొట్టిన స్కార్పియోలో ప్రయాణిస్తున్న నంద్యాల జిల్లా బండి ఆత్మకూర్ మండలం సోమరాజుల పల్లెకు చెందిన వినోద్ అక్కడికక్కడే మరణించాడు. అలాగే చాగలమర్రి మండలం బి కొత్తపల్లి కు చెందినతో పాటు ధర్మారెడ్డి మృతి చెందాడు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంలో స్కార్పియోలో ప్రయాణిస్తున్న ఒక పోలీస్ కానిస్టేబుల్ కు కూడా గాయాలయ్యాయి. వెంటనే సంఘటన స్థలానికి కడప డిఎస్పి వెంకటేశ్వర్లు, ఒంటిమిట్ట సీఐ బాబు, ఎస్ఐ శివప్రసాద్ చేరుకొని రాకపోకలు పునరుద్ధరించారు. స్కార్పియో నుంచి మృతులను వెలికి తీసేందుకు చాలా కష్టపడ్డారు. మృతదేహాలు గుర్తు పట్టలేనంతగా మారిపోయాయి.

ఈ రోడ్డు ప్రమాదం దుర్ఘటనపై రాష్ట్రమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. క్షతగాత్రులకు సత్వర చికిత్స అందించాలని ఆదేశించారు. పోలీసు సహాయక చర్యలు చేపట్టారు. ఒంటిమిట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అనుమతుల్లేని బాణసంచా తయారీలు - అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ పూజ్యం

**అనకాపల్లి, ఏప్రిల్ 14, ప్రభాత వార్త :** రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే అనకాపల్లి జిల్లాలో జరిగినన్ని ప్రమాదాలు ఏ జిల్లాలో కూడా కానరావు. పారిశ్రామిక హబ్ గా రూపుదిద్దుకుంటున్న తరుణంలో జిల్లాకు ఇటువంటి పరిణామాలు ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు. కైలాస పట్నంలో బాణాసంచా తయారీ కేంద్రంలో ఆదివారం జరిగిన భారీ పేలుళ్ళు, 8 మంది మృతి, మరో 8 మందికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటనకు ఎవరు బాధ్యులు ?!!!జిల్లాలో మొత్తం బాణాసంచా తయారీ కేంద్రాలు 40 ఉండగా వీటిలో 20 కి మాత్రమే అనుమతులు ఉన్నాయి. మిగిలినవి అనధికారికంగా కొనసాగుతున్నాయంటే అధికారుల పర్యవేక్షణ ఏ విధంగా ఉందో తెలుస్తుంది. కోటవురట్ల బాణా సంచా తయారీ కేంద్రం కు వచ్చే ఏడాది వరకూ లైసెన్స్ కు అనుమతులు ఉన్నప్పటికీ పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖల నుంచి ఏటా తీసుకోవాల్సిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లు లేనట్లుగా తెలుస్తోంది. ఈ మూడు శాఖలు కూడా రొటీన్ చెకప్ కూడా చేయలేనట్లు తెలుస్తుంది. అనుమతులకు మించి ప్రమాదకరమైన మందుగుండు ముడిసరుకు నిల్వలు ఉన్నాయని సాక్షాత్తు హోం మంత్రి అనిత మీడియా సమావేశంలో చెప్పారు. ఈ నిల్వలు అధికంగా ఉన్న కారణంగా ప్రమాద తీవ్రత పెరిగిందనే చెప్పాలి. ఇదే పాయకరావుపేట నియోజకవర్గంలోని ఎస్. రాయవరం మండలం లో బాణాసంచా తయారీ కేంద్రంలో ఏడేళ్ల క్రితం పేలుడు సంభవించి ఏడుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. గతంలో అంత పెద్ద ప్రమాదం సంభవించినపుడు అధికారులు ఇంత నిరక్ష్యంగా ఎలా ఉన్నారు ?ఈ ప్రమాదాలు పూర్తిగా అధికారుల పర్యవేక్షణ లోపమనే చెప్పవచ్చు. ఆదివారం జరిగిన ప్రమాదంలో బాణాసంచా కేంద్రం నిర్వాహకుడు కూడా మృతి చెందడంతో బాధితులకు ఏం చేయాలో పాలుపోని పరిస్థితి నెలకొంది. జనావాసాల నడుమ బాణాసంచా తయారీ కేంద్రం కు అనుమతులు ఇవ్వకూడదని, ఒకవేళ ఇచ్చినా!!!పర్యవేక్షణ నిరంతరం ఉండాలని గ్రామస్తులు చెబుతున్నారు. మృతుల్లో ముగ్గురు సామర్లకోట కు చెందిన వారు కాగా, మిగిలిన వారు కోటవురట్ల ప్రాంతంలో వేరు వేరు గ్రామాలకు చెందిన వారు.

కుటుంబ సభ్యులకు మృతదేహాల అప్పగింత...పేలుడులో మృతి చెందిన వారి దేహాలను అధికారులు ఆయా కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆరు మృతదేహాలకు నర్సీపట్నం లో పోస్ట్ మార్టం నిర్వహించగా, రెండు మృతి దేహాలకు అనకాపల్లి ఏరియా ఆసుపత్రిలో నిర్వహించారు. క్షతగాత్రులు విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారు. ఇద్దరు క్షతగాత్రుల పరిస్థితి విషమంగా ఉండడం.

# సీతంపేట దగ్గర గోదావరిలో ఇద్దరు యువకులు గల్లంతు

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి దుర్గేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 14( ప్రభాతవార్త ):** నిడదవోలు పట్టణం చెంచు పేటకు చెందిన ఇద్దరు యువకులు ప్రవీణ్ (15), హర్ష(18) లు విజ్జేశ్వరం సమీపంలోని సీతంపేట మద్దూరులంక బ్యారేజ్ దగ్గర గోదావరిలో ఈతకు దిగి గల్లంతవడం బాధాకరమని మంత్రి కందుల దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం విషయం తెలియగానే హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కాకినాడలోని ఎస్డీఆర్ఎఫ్ బృందం,స్థానికంగా ఉన్న గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది, మత్స్యశాఖ సిబ్బంది, పోలీసుల సాయంతో దాదాపు గంటకు పైగా గాలింపు చర్యలు చేపట్టారు. లోతు దాదాపు 100 అడుగులు ఉండటం వల్ల యువకుల జాడ ఇంకా తెలియలేదని, గాలింపు చర్యలను తీవ్రతరం చేశామని వివరించారు. ఎంత ఆలస్యమైనా గల్లంతైన యువకులను వెలికితీసి తీరుతామన్నారు. ఇప్పటికే ఆదేశాలు జారీ చేశానన్నారు. బంగారు భవిష్యత్ ఉన్న ఇద్దరు చిన్నారులను చిన్నవయసులో గల్లంతు కావడం తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతమన్నారు. వారి ఆవేదన చూస్తుంటే గుండె తరుక్కుపోయేలా చేసిందన్నారు. ఈ విషయమై ఇప్పటికే సీఎంవో స్థాయి అధికారులతో చర్చించామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రభుత్వ సాయంతో సహాయక చర్యలను ముమ్మురం చేశామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావతృతం కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి దుర్గేష్ అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు చదువుతో పాటు భద్రతా చర్యలు ఏ రకంగా ఉండాలి, నివారణ ఏంటి అనే తదితర అంశాలపై పాఠశాల, కళాశాల స్థాయుల్లోనే అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వెల్లడించారు. ప్రతి ఏటా ఈ తరహా ఘటనలు రివాజుగా మారడం బాధాకరంగా ఉందన్నారు. గోదావరి పరిసర ప్రాంతాల్లో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు, సమాజంలో పౌరులకు ఈ అంశాలపై అవగాహన కల్పించాలన్నారు.



## ఆగమోక్తంగా శ్రీ మల్లేశ్వరుని ఆలయంకు ద్వాదశ ప్రదక్షణలు

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో వేంచేసియున్న శ్రీమల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో సోమవారం ద్వాదశ ప్రక్షణా కార్యక్రమం ఆగమోక్తంగా నిర్వహించారు. ఈనెల 8 నుండి 13వరకు వైభవోపేతంగా నిర్వహించిన చైత్రమాస బ్రహోత్సవాలు పవిత్ర కృష్ణానదిలో ఆదివారంజరిగిన నదీ విహారంతో ముగిసిన అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా పంచవాయిద్యము, వేదపఠనము, రుద్రసూక్తము, స్తోత్ర పఠనము, భేరి, కహలకము (కొమ్ముబూర), కాంస్యనాదము, వీణానాదము, మురళీనాదము, గానము, నృత్యము, మౌనము వంటి 12 అంశములతో 12 ప్రదక్షణలు జరిగాయి. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు పవళింపు సేవ నిర్వహించారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన వై మధుసూదన రావు రు.1లక్ష విరాళం, బంగారు గోపురం పనులకు రు.1లక్ష విరాళాన్ని, గో సంరక్షణకు రు.1లక్ష, శివాలయం అభివృద్ధికి రు.15,101, వెరసి మొత్తం రు.3,15,101లను సోమవారం అధికారులకందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, ప్రసాదం, చిత్రపటం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## .ప్రభుత్వ భూములకు రక్షణగా వుండాల్సిన రెవెన్యూ అధికారులే రాజకీయ నాయకుల్లా వ్యవహరిస్తున్నారు

**దొరవారిసత్రం ఎప్రిల్ 14 ప్రభాత వార్త..** తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములకు రక్షణ కరువైందంటు మండల ప్రజలు వాపోతున్నారు.గత మూడు నెలలుగా మండల పరిధిలోని ప్రభుత్వ భూములు,చెరువు భూములలో రెచ్చిపోతున్న గ్రావెల్, మట్టి దొంగలు,తమకేమి పట్టనట్టు వ్యవహరిస్తున్న స్తానిక రెవెన్యూ అధికారులు. దొరవారిసత్రం మండలం అక్కరపాక రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ చెరువు భూములు ఆక్రమనకు గురైతున్నాయని,మట్టిమాఫియా,ఇసుక మాఫియా జరుగుతుందని పలు మార్లు స్తానిక రెవెన్యూ అధికారికి పిర్యాదు చేసిన పట్టించుకోలేదని సమాచారం.గత కొంతకాలంగా అక్కరపాక రెవెన్యూ పరిధిలో చెరువు భూమలను ఆక్రమించి రియలస్టేటు వెంచర్లు ఏర్పాటు చేశారని పలు మార్లు స్తానిక రెవెన్యూ అధికారికి అక్కరపాక ఆయకట్టు కమిటీసభ్యులు పిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు చేపట్టలేదని, అక్రమంగా చెరువు భూములు ఆక్రమించి ప్లాట్లు ఏర్పాటు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవట్లేదని ఆయకట్టు కమిటీ సభ్యులు తెలిపారు.అక్కరపాక రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకుల్లా వ్యవహరిస్తూ చట్టాన్ని తన చుట్టంలా మార్చి ప్రభుత్వ భూములు రక్షనలో ఉదారంగా వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు.ప్రభుత్వ భూముల ఆక్రమన,మట్టి మాఫియా జరుగుతున్నా తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరుపై గ్రామ ప్రజలు పలు అనుమానాలను వ్యక్తపరుస్తున్నారు. రెవెన్యూ పరిధిలో జరిగే భూ ఆక్రమనలు,చెరువు భూమిలో మట్టి తవ్వకాలపై మండల రెవెన్యూ అధికారికి పిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని అక్కరపాక గ్రామ ప్రజలు వాపోతున్నారు.ఈ విషయమై ఆర్.డి.ఓ కిరణ్మయి గారిని వివరన అడగగా వారు స్పందించలేదని సమాచారం.

## కార్యకర్తల ఆమోదం లేని వారికి పదవులు ఇచ్చే ప్రసక్తి లేదు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్ 14,ప్రభాతవార్తప్రతినిధి:**తెలుగుదేశం పార్టీలో ఏ నాయకుడికైనా పదవులు, బాధ్యతలు దక్కాలంటే క్షేత్రస్థాయిలో ప్రజలు, కార్యకర్తల ఆమోదం తప్పనిసరి అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజల మన్ననలు పొందని నేతలకు పార్టీలో స్థానం ఉండదని తేల్చిచెప్పారు. గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గంలోని పొన్నెకల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు రానున్న కాలంలో పార్టీ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారికే సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేయకుండా, కార్యకర్తలకు దూరంగా ఉండే నాయకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రతి ఎమ్మెల్యే, నాయకుడు తమ సొంత బూత్‌లో పార్టీని బలోపేతం చేసే బాధ్యత తీసుకోవాలని, అప్పుడే క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులు అవగతమవుతాయని సూచించారు. కుప్పంలో తాను కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తానని ఉదహరించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "వైసీపీ ఓ ఫేక్ పార్టీ" అని వ్యాఖ్యానించిన ఆయన, వివేకానందరెడ్డి హత్య కేసును తమ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. పాస్టర్ ప్రవీణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణిస్తే, ఆ ఘటనపైనా ప్రభుత్వంపై బురద జల్లారని అన్నారు. సొంత మీడియా ఉందని తప్పుడు వార్తలు, అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు, ప్రైవేటు కాలేజీలకు ధీటుగా మార్కుల సాధన - నేడు మంత్రి లోకేష్ చేతుల మీదుగా అవార్డులు

**మంగళగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** ప్రైవేటు ఇంటర్మీడియట్ కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్, ఒకేషనల్ కాలేజీల్లో విద్యను అభ్యసించి అసమాన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్య శాఖ మంత్రి నారా లోకేష్ సన్మానించనున్నారు. 15వ తేదీ మధ్యాహ్నం 2 గం.లకు ఉండవల్లి నివాసంలో జరగనున్న జరగనున్న సన్మాన కార్యక్రమంలో ఇంటర్మీడియట్, ఒకేషనల్ కోర్సుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డులు అందజేయనున్నారు. వారితో కలిసి మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించనున్నారు. ఇంటర్, ఒకేషనల్ లో టాప్ మార్కులు సాధించిన 52 మంది విద్యార్థులకు సన్మానంప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రైవేటు కాలేజీల మాదిరిగా అభినందించి, ప్రోత్సహిస్తామని విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేయడం జరిగింది. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, ఒకేషనల్ కాలేజీల్లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించనున్నారు. విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు(కేజీబీవీ), ఏపీఆర్ జేసీ, ఆదర్శ పాఠశాలలు, హైస్కూల్ ప్లస్ లలో ఎంపీసీ, బైపీపీ, సీఈసీ, హెచ్ఈసీ, ఎమ్ఈసీ గ్రూప్ ల్లో అత్యధిక మార్కులు సాధించిన 28 మంది విద్యార్థులతో పాటు ప్రభుత్వ వృత్తి విద్యా కాలేజీల్లో వివిధ కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 24 మంది విద్యార్థులు కలిపి మొత్తం 52 మంది టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను మంత్రి లోకేష్ అభినందించనున్నారు. వీరిలో 6గురు విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నారు.అత్యుత్తమ మార్కులు పొందిన 52 మందిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థులు .



ముక్త్యాల-మాదిపాడు మధ్య కృష్ణానదిపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, పెదకూరపాడు ఎంఎల్ఏ భాష్యం ప్రవీణ్.

# 2026 నాటికి ముక్త్యాల-మాదిపాడు మధ్య కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణం

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కు, తెలంగాణాకు సరిహద్దు గ్రామంగావున్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్త్యాలలోని కృష్ణానదిపై గుంటూరు జిల్లా మాదిపాడు వరకు నిర్మిస్తున్న బ్రిడ్జిని 2026 నాటికి పూర్తి చెయ్యాలనే సంకల్పంతో పనులు జరుగుతున్నాయని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. పెదకూరపాడు ఎంఎల్ఏ భాష్యం ప్రవీణ్‌తో కలిసి సోమవారం బ్రిడ్జి నిర్మాణ పనులను రాజగోపాల్ పరిశీలించారు. ఇంజనీరింగ్‌శాఖ అధికారులు నిర్మాణ పనుల తీరుతెన్నుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ రాజగోపాల్ మాట్లాడుతూ ఈబ్రిడ్జి వలన ఈ రెండు జిల్లాలతోపాటు సరిహద్దులోని తెలంగాణా గ్రామాల వారికి కూడా అన్ని విధాలుగా ఉపయోగాలు ఉంటాయన్నారు. బ్రిడ్జి ద్వారా రాకపోకలకు ప్రయాణాలు సులభతరం అవుతుందని, ఇంత వరకు బల్లకట్టుపై ప్రయాణించటం ఆందోళన, భయం కలిగిస్తున్నాయంటున్న ప్రజలకు బ్రిడ్జి ద్వారా ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. ఈప్రాంతంలో సిమెంటు పరిశ్రమలు కూడా ఎక్కువగా ఉండటం వలన రవాణా రంగానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, అలాగే ఆర్ అండ్ బి శాఖ మంత్రి కూడా ఈ బ్రిడ్జి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చెయ్యాలని ఆదేశించారన్నారు.

జరుగుతున్న ఈ నిర్మాణ పనులను పరిశీలించేందుకు తాము తరచుగా ప్రాజెక్టు వద్దకు వస్తుంటామన్నారు.

# నడిరోడ్డు పై బేడీలతో వైసిపి కార్యకర్తలు

## భగ్గుమన్న నాయకులు, కుటుంబీకులు కలకలం రేపిన పోలీసుల తీరు

**హిందూపురం ఏప్రిల్ 14 ప్రభాతవార్త** ఓ కేసులో వైసీపీకి చెందిన ఇద్దరు కార్యకర్తలను హిందూపురం వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి సోమవారం మధ్యాహ్నం నడిరోడ్డుపై బేడీలతో నడిపించుకుంటూ స్టేషన్ కు తీసుకెళ్లిన సంఘటన కలకలం రేపింది. ఇది తెలిసిన వైసీపీ శ్రేణులు, నిందితుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మూడు రోజుల కిందట టిడిపికి చెందిన మోహన్ అనే వ్యక్తి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిని తీవ్ర దుర్భాషలాడి సెల్ఫీ వీడియోని రిలీజ్ చేశారు. ఆ వీడియో రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. ఈ క్రమంలో వైసిపి జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు వాల్మీకి లోకేష్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అంబేద్కర్ నవీన్ రెండు రోజుల కిందట మోహన్ ఇంటికి వెళ్లి బెదిరించినట్టు పోలీసులకు ఆధ్వర్యంలో ఫిర్యాదు రాగా ఈ ఇద్దరినీ ఆదివారం అనంతపురం సమీపంలోని గూగూడు వద్ద అరెస్టు చేసినట్టు తెలిసింది. సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో హిందూపు రానికి తీసుకొచ్చిన పోలీసులు గురునాథ్ సర్కిల్ నుంచి లోకేష్, నవీన్ లను బేడీలతో వన్ టౌన్ స్టేషన్ వరకు సిఐ రాజగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో నడిపించుకుంటూ తీసుకెళ్లడం తాజా వివాదానికి కారణమైంది. ఈ ఉదంతం పై సాయంత్రం ప్రెస్ క్లబ్ లో వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక భర్త వేణురెడ్డి ప్రెస్ మీట్ ఏర్పాటు చేయగా నిందితుల కుటుంబీకులు కూడా హాజరయ్యారు. వేణురెడ్డి మాట్లాడుతూ పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో మండిప డ్డారు. అంబేద్కర్ జయంతి రోజున పోలీసులు వ్యవహరించిన తీరు ఒక బ్లాక్ డేగా అభివర్ణించారు. ఎమ్మెల్యే, పిఏలు చెప్పినట్టు పోలీసులు నడుచుకు ంటున్నారని పసుపు కండువాలు వేసుకొని డ్యూటీ నిర్వహించాలని వ్యాఖ్యానించారు. వైసీపీకి చెందిన దళిత, బీసీ వర్గాలకు చెందిన పార్టీ కార్యకర్తలను అమానుష రీతిలో బేడీలు వేసి రోడ్డుపై నడిపించుకుంటూ వెళ్లడాన్ని ఖండించారు. పోలీసులు అంటే తనకు ఎంతో గౌరవం ఉండేదని ఇలాంటి చర్యలు మానుకోవాలని సూచించారు. లోకేష్, నవీన్ లపై హత్యాయత్నం సెక్షన్ ను ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. పోలీసుల తీరును నిరసిస్తూ మంగళవారం ఉదయం దళిత నాయకులంతా కలిసి వన్టౌన్ స్టేషన్ ఎదుట శాంతియుతంగా ధర్నా చేపట్టనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో నిందితుల భార్యలు మాట్లాడుతూ తప్పు చేసి ఉంటే చట్ట ప్రకారంగా శిక్షించాలని ఇలా రోడ్డుపై ఊరేగింపు గా బేడీలతో తీసుకురావడం తమకు తీరని ఆవేదన కలిగించిందని అన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న వైసీపీ నేత వేణు రెడ్డి

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో డప్పు కొడుతూ ర్యాలీలో పాల్గొన్న అనంతపురం ఎమ్మెల్యే అనంతపురం ఎంపీ

**అనంతపురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా కేంద్రంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ డప్పు డప్పులు కొడుతూ నగర వీధుల్లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొనడం పలువురిని ఆకట్టుకుంది. విశేషం. ఎమ్మెల్యే డప్పు కొట్టడం చూసి.. ఇతర నాయకులంతా ఎంతో ఉత్సాహంగా కనిపించారు. అనంతరం జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ , ఎమ్మెల్యే తో పాటు , జిల్లా టిడిపి అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే, ఎంపీ, ఇతర నేతలు మాట్లాడుతూ అంబేద్కర్ లేని భారతదేశాన్ని మనం ఊహించలేమన్నారు.

## రైల్వే సీనియర్ పబ్లిక్ రిలేషన్స్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ హఠాన్మరణం


**- జిఎం ఏకె జైన్ సహా పలువురి సంతాపం**

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 14,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే సీనియర్ పబ్లిక్ రిలేషన్స్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బి.కరణాకర్(40) సోమవారం హఠాన్మరణం చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. సికింద్రాబాద్‌లోని లాలాపేట్‌లో నివసిస్తున్న ఆయన సోమవారం బాత్‌రూంకి వెళ్లి చాలా సేపటివరకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎంత పిలిచిన తలుపుతట్టిన స్పందించకపోవడంతో ఇరుగుపొరుగు వారి సహకారంతో తలుపులు పగులగొట్టి చూడగా విగతజీవిగా పడివున్నారు. వెంటనే లాలాగూడలోని రైల్వే సెంట్రల్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

కరుణాకర్ నేపథ్యం :- స్వతహాగా ఎస్అండ్‌టీ విభాగానికి చెందిన ఆయన గత కొన్నేళ్ల క్రితం రైల్వే పౌరసంబంధాల విభాగానికి డిప్యూటేషన్‌పై వచ్చారు. మృధుస్వబావి,సౌమ్యుడు అయిన కరుణాకర్ సహచరులతో,పాత్రికేయులతో ఎంతో సన్నిహితంగా ఉంటూ రైల్వే మేనేజ్‌మెంట్, మీడియాలకు సమన్వయకర్తగా వ్యవహరించేవారు.

## కరెన్సీపై అంబేద్కర్ చిత్రపటం ముద్రించాలి

### అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పేరెల్లి ఎలిషా మాదిగ



**విజయవాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** భారతరాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని కరెన్సీపై ముద్రించాలని ఎంఆర్‌పిఎస్ ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం డా బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద వున్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు సమర్పించి నివాళర్పించిన అనంతరం మాట్లాడుతూ ఒక న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు డా బిఆర్ అంబేద్కర్ అంటరానితనం రూపుమాపడానికి, దళితులు, మహిళలు, కార్మికుల హక్కులకోసం పై నిరంతర పోరాటం చేసిన యోధుడని శ్లాఘించారు. అమెరికా 100 డాలర్‌పై ఆయన చిత్రపటాన్ని ముద్రించారని, కాని మన పాలకులు ఇప్పటివరకు కరెన్సీపై ఆయన చిత్రపటం ముద్రించలేదని మన దేశ కరెన్సీపై కూడా అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించి గౌరవించాలని కోరారు. కార్యక్రమంలో మందా వెంకటేశ్వరరావు మాది, లింగాల నరసింహులు మాదిగ, కంపాటి వెంకటేశ్వరరావు మాదిగ, నూకపోగు ఏసు మాదిగ, కటికల సైదులు మాదిగ, వేల్పుల సురేష్, బేతపూడి జనార్ధన్, జిల్లా సురేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని అమరావతి మొదటి దశలో సమీకరించిన భూమి శ్వేత పత్రం విడుదల చేయండి వైఎస్ షర్మిల

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి మొదటి దశలో సమీకరించిన 34 వేల ఎకరాల్లో ఏ సంస్థలకు ఎంత భూమి కేటాయించారు, ఏ ప్రాతిపదికన భూములు ఇచ్చారు అనే వివరాలతో కూడిన శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. రాజధాని రెండో దశలో భూ సమీకరణలో భాగంగా 44 వేల ఎకరాల్లో తీసుకోనుండటంపై సోమవారం విడుదల చేసిన ప్రకటనలో అసంతృప్తి వ్యక్తం చేశారు. మొదటి దశలో 34 వేల ఎకరాల్లో సీడ్ కేపిటల్‌కు కేటాయించిన భూములు మినహాయిస్తే 20 వేల ఎకరాలు, ప్రభుత్వ భూములు మరో 15 వేల ఎకరాలు ఎవరికిచ్చారని ప్రశ్నించారు. అద్భుత ప్రపంచం కడతానని అరచేతిలో వైకుంఠం చూపించడం, ఎఐ గ్రాఫిక్స్‌తో మాయ చేయడం, లేనిది ఉన్నట్లుగా నమ్మించడం ఒక్క చంద్రబాబుకే తెలిసిన విద్య అని విమర్శించారు. రాజధాని విస్తరణ పేరుతో విలువైన రైతుల భూములను మళ్ళీ తక్కువకే కాజేసి తన అనునయులకు కట్టబెట్టి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూసే కుట్ర తప్ప మరోటి కాదన్నారు. సింగపూర్‌ను తలదన్నే ఆకాశ హర్మ్యాలు ఎక్కడీ అని ప్రశ్నించారు. తాజాగా మరో 44 వేల ఎకరాలు గుంజుకోవడం మరో 4 మండలాల రైతులను మోసం చేయడమేనని అన్నారు.

## రూ.12కోట్లతో తిరుమల ఘాట్‌రోడ్ల అభివృద్ధి!

### - పూర్తిస్థాయిలో పటిష్టతకు చర్యలు



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లో నెలవైన కలియుగవైకుంఠం తిరుమలకు ఉన్న ప్రధాన రవాణామార్గాలు రెండు ఘాట్‌రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి టిటిడి సంకల్పించింది. ఇందుకోసం 12కోట్ల రూపాయలతో రెండవ,మొదటి ఘాట్‌రోడ్లపై తారురోడ్లు నిర్మించేందుకు నిర్ణయించింది. ఈ అంశంపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రతిపాదనలతో సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళారు. భక్తుల సంఖ్యతోబాటు వాహనాల రాకపోకలు సంఖ్య పెరిగింది. ఈ నేపథ్యంలో ఎప్పుడో నాలుగేళ్ళక్రిందట ఘాట్‌రోడ్లను మరమ్మతలు చేశారు. తారురోడ్లను పున:నిర్మించారు. అయితే ఈ రోడ్లు ఇప్పుడు బాగా దెబ్బతినడం. పలుచోట్ల గుంతలమయంగా మారింది. వాహనాల రాకపోకలకు అనుగుణంగా ఘాట్‌రోడ్లను సరిచేయాలని భావించారు.

## సరిహద్దుల్లో నాటు సారా తయారీ కేంద్రాల నిర్మూలన

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రా సరిహద్దుల్లో అక్రమ మద్యం దందాపై నిరంతర దాడులుఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక సరిహద్దుల్లో పెద్ద ఎత్తున నాటు సారా తయారీ కేంద్రాల నిర్మూలనను చేపట్టారు. సరిహద్దు ప్రాంతాల్లో పెరుగుతున్న అక్రమ మద్యం ఉత్పత్తి, రవాణా అణిచివేతకు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ భారీ స్థాయిలో ఆపరేషన్ నిర్వహిస్తోంది. నవోదయం 2.0 కార్యాచరణలో భాగంగా రాష్ట్రంలోని ఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక సరిహద్దులలోని కీలక ప్రాంతాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించబడ్డాయి. ఈ దాడుల ద్వారా అనేక మద్యం ఉత్పత్తి కేంద్రాలు ధ్వంసమయ్యాయి, వందలాది లీటర్ల బెల్లం ఊట, నాటు సారా పట్టుబడింది.సాధారణ పరిపాలనా శాఖ (రాజకీయం) , ఎక్సైజ్ శాఖల ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా చెప్పారు.

## మోదుగుల పాపిరెడ్డి జీవితం అపురూపం

గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : సోషలిజం, తెలుగుభాష, జాతీయ సాంప్రదాయాల పట్ల అచంచల విశ్వాసంతో కొనసాగిన మోదుగుల పాపిరెడ్డి జీవితం అపురూపమని వారి జ్ఞాపకాలు అజరామరమని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది. ఆంధ్రరాష్ట్రంలో సోషలిస్టు నాయకుడిగా గత 50సంవత్సరాలుగా ప్రజలనోళ్లల్లో నానిన మోదుగుల పాపిరెడ్డి నిరాడంబరంగా జీవితం గడిపి రాజకీయ నాయకులు ఎలా ఉండాలో అలా జీవించి చూపించిన ధన్యజీవి అని అవగాహన సంస్థ నీరాజనాలర్పిస్తుంది. సోషలిస్టు ఉద్యమ జాతీయ నాయకులైన రామ్‌మనోహర్ లోహియా, మధులిమాయె, రాజ్‌నారాయణ్, మధు దండావతే, జార్జ్ ఫెర్నాండేజ్ లాంటి హేమాహేమీలతో కలసి పనిచేసినా ఆ పరిచయాలతో ఏ పదవులు కోరని నిస్వార్థ జీవి మోదుగుల పాపిరెడ్డి అని అవగాహన సంస్థ జేజేలు పలుకుతుంది. అవగాహన సంస్థ సభ్యునిగా సంస్థ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఎన్నో సలహాలు, సూచనలు చేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేశారని అవగాహన సంస్థ పాపిరెడ్డికి ఘనంగా నివాళులర్పిస్తుంది.

## పిట్టకొంచం..కూత ఘనం...రికార్డు సాధించిన హరిహిణి

గుంటూరు విద్య, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : స్థానిక ఏటుకూరురోడ్డులోని సూర్యదేవర పేటకు చెందిన మౌనికశ్రీ అకాడమీ విద్యార్థిని శ్యామల హరిహిణి జ్ఞాపకశక్తితో అపర ప్రతిభావంతురాలిగా గుర్తింపుపొందింది. హరిహిణి మౌనికశ్రీ అకాడమీలో జ్ఞాపకశక్తిలో ప్రత్యేకశిక్షణ తీసుకుంటుంది. గణిత శాస్త్రజ్ఞుల పేర్లు వారు కనిపెట్టిన శాస్త్రాలపేర్లు మొత్తం 45పేర్లను కేవలం 1నిమిషం 19నిమిషాల వ్యవధిలోనే చెప్పి రికార్డు సాధించింది. ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సంస్థవారు ఈ చిన్నారి ప్రతిభను గుర్తించి రికార్డుకు సంబంధించి ధృవీకరణ పత్రం, మెడల్, జ్ఞాపిక అందించారు. చిన్నారి తల్లిదండ్రులు శ్యామల రవికిషోర్‌రెడ్డి, సావిత్రి నల్లపాడులో నివాసం ఉంటున్నారు. తండ్రి వ్యాపారం, తల్లి గృహిణీ. రికార్డు ధృవీకరణ పత్రాన్ని రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి చేతుల మీదుగా అందుకుంది. మౌనికశ్రీ అకాడమీ డైరెక్టర్ బోడేపూడి రామారావు, మెమోరీ ట్రైనర్ బోడేపూడి నాగస్వప్న ప్రత్యేకంగా చిన్నారిని అభినందించారు.

## పెద్ద వయస్సువారు కంటి వ్యాధులు,వైద్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నపెద్దల మాటను దృష్టిలోపెట్టుకొని అన్ని అవయవాల్లో ముఖ్యమైన నేత్రాల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని నేత్ర వైద్యురాలు డాక్టర్ శ్రావణి లక్ష్మీ అవగాహన సంస్థలో జరిగిన ఆరోగ్యసభలో అన్నారు. కళ్ళ ఆరోగ్యం నిర్లక్ష్యంతో చూపు కోల్పోయిన లేదా మందగించిన మనం రోజువారి కార్యకలాపాల కొరకు ఇతరులపై ఆధారపడాల్సి వస్తుందన్నారు. పెద్దవయస్సు వారిలోముఖ్యంగా రెండు సమస్యలు చూస్తుంటామని అందులో ఒకటి శుక్లం సమస్యల వయస్సు మీద పడినవారికి సహజంగా వస్తుందని, శస్త్ర చికిత్స ద్వారా కంటిలో అద్దాలు అమర్చి కంటి చూపు మంచిగా ఉండేలా అధునాతన వైద్య విధానాలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయన్నారు. సభలోహాజరైన వారు నేత్ర సమస్యలపై లేవనెత్తిని సందేహాలను డాక్టర్ శ్రావణి లక్ష్మీ ని అవగాహన సదస్సు ఘనంగా సత్కరించారు. సమావేశానికి టివి సాయిరాం కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా వాణిజ్యవేత్త బాదం బసవగుప్త, విశ్రాంత అధికారి వి.సత్యనారాయణ లు సభలో ప్రసంగించారు.

## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువు నిర్దేశించడం చారిత్రాత్మకం

గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : గవర్నర్ల నుంచి ఆమోదం నిమిత్తం రాష్ట్రపతి వద్దకు వచ్చే బిల్లుల విషయమై దేశ సర్వోన్నత న్యాయస్థానం 3నెలల గడువు విధించడం చారిత్రాత్మక నిర్ణయమని ఇలా సుప్రీంకోర్టు రాష్ట్రపతికి గడువు విధించడం దేశ చరిత్రలో ఇదే ప్రదమమని అవగాహన సంస్త హర్షం ప్రకటిస్తుంది. గవర్నర్ల తీరు రాజ్యాంగ విరుద్దంగా ఉన్నప్పుడు వారి నిర్ణయాలు రాజ్యాంగ నిబంధలనకు వ్యతిరేకంగా ఉన్నప్పుడు కోర్టులు న్యాయ సమీక్ష చేయడం తప్పేమీ లేదని సుప్రీంకోర్టు అదే చేసిందని అవగాహన సంస్థ ప్రశంసిస్తుంది.

## కిమ్స్ శిఖర హాస్పటల్‌లో అధునాతన వైద్యం

గుంటూరు క్రైమ్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : కిమ్స్ శిఖర హాస్పటల్లో అనుభవజ్ఞులైన వైద్యబృందంతో




సంక్లిష్టమైనప మెదడు శస్త్ర చికిత్స విజయవంతంగా చేశారు. డాక్టర్ సూర ప్రదీప్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ చిట్యం లక్ష్మణ్ మెదడులోగల 4కణితలకు విజయవంతంగా శస్త్రచికిత్స చేసి రోగి ప్రాణాలు కాపాడటం జరిగింది. 50ఏళ్ళ మహిళకు తరచుగా బాధపడుతూ ఎన్నీ హస్పటల్స్ తిరిగిన ప్రయోజనం లేకుండా పోయిందని గుంటూరుకిమ్స్ శిఖర హాస్పటల్‌లో డాక్టర్ సూర ప్రదీప్‌కుమార్‌రెడ్డి ని సంప్రదించితే అది మెనింగియోమాటోసిస్ అనే అరుదైన వ్యాధిగా గుర్తించారు. అత్యాధునిక వైద్య పద్దతులైన న్యూరో నావిగేషన్ 25టైమ్స్ మల్టిపుల్ చేసి మైక్రోస్కోప్, న్యూరో డ్రిల్, ఇంట్రామానిటరింగ్ వంటి అధునాతన వైద్య విధానాలు, అత్యాదునిక వైద్య పరికరాలతో ఆపరేషన్ విజయవంతంగా చేయడం జరిగింది. పేషెంట్ పూర్తిగా కోలుకొని డిశ్చార్జ్ చేయడం జరిగింది.

## చిరస్మరణీయులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

గుంటూరు విద్య, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : భారత రాజ్యాంగం ద్వారా సమసమాజ స్థాపన కొరకు విశేష కృషిచేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రజలందరి హృదయాల్లో చిరస్మరణీయులుగా నిలిచి ఉన్నారని ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ



నిర్మాత, భారతరత్న, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా, శాఖా గ్రంథాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రంథాలయ నిర్వాహకురాలు పి.సుభాషిణి సమావేశానికి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి గేరా మోహనరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ విద్య ద్వారానే సామాజిక అసమానతలు తొలగిపోతాయని భావించి, చదువు-చదవండి, అభివృద్ధి చెందు అని అంబేద్కర్ తెలిపారని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు పి.సుభాషిణి, విశ్రాంత ఉపాధ్యాయులు గుగ్గిలం సాంబయ్య, వార్డు మెంబర్ వెలినేని శివయ్య, అన్నలదాసు, విజే ఎదరరావు, పిల్లి మార్కు, గేరా వెంకటేశ్వర్లు, వీరయ్య, ఆనందరావు, సబ్బారావు, మంజుల, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## నల్లపాడు ఎస్సీకాలనీలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

గుంటూరు విద్య, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : నల్లపాడులోని ఎస్సీకాలనీలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని సమాజ చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధరావు, ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ లకు వినతిపత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు స్థానిక కమ్యూనిటీ హాల్లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఆనందోత్సాహాల మధ్య కేక్ కట్ చేసి, పిల్లలకు పెద్దలకు మిఠాయిలు, శీతలపానీయాలు పంపిణీ చేశారు. గత 35సంవత్సరాల నుండి గుంటూరు పరిశుద్ధరావు చేస్తున్న సామాజిక సేవలను గ్రామస్తులు ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు సొంగ వెంకటరమణ, సూర్యతేజ, పి.సుబ్రహ్మణ్యం, జి.రత్నబాబు, అంకం సాంబబాబు, నడవ జకరయ్య, ఎనమల కోటేశ్వరావు, గద్దె ఆత్మారావు, జి.చైతన్య, పి.నాని, ఎంక, తురక కోటి తదితర దళిత, బహుజన సంఘాల నాయకులు అంబేద్కర్ అభిమానులు, సంఘస్తులు, తదితరులు పాల్గొన్నారు.

**--మిర్చియార్డు సెంటర్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వేడుకలు**

గుటూరు మిర్చియార్డు నల్లపాడు రోడ్డు భవానిపురం సెంటర్లో యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో జొన్నకూటి శ్రీనివాసరావు, దండు అమృత, రాగంటి వినయ్ బాబు, ప్రశాంత్ గౌడ్, హరీష్‌సాయి, వెంకటేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు జాతీయస్థాయి అవార్డులు

గుంటూరు విద్య, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పెదకూరపాడు హైస్కూల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ వేళాంగిణి జ్యోతి కి సోషల్ టీచర్‌లుగా పనిచేస్తున్న కూచిపూడి సరితకు, చెబ్బవరపు శిరీషకు, తెలుగు టీచర్‌గా





పనిచేస్తున్న మారేపల్లి సీతామహాలక్ష్మికి సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ అవార్డుల ప్రదానోత్సవంలో ఆయా అవార్డులను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కెఎస్ లక్ష్మణరావు, తాటికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు వేళాంగిణి జ్యోతి మాట్లాడుతూ ఈ అవార్డులు రావడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. విలువలతో కూడిన విద్యను, సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల అందిస్తుందని, తక్కువ ఫీజుతో అత్యుత్తమ విద్యను అందిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి పాఠశాల యాజమాన్యం ఎంతగానో కృషిచేస్తుందని పేర్కొన్నారు. అవార్డు గ్రహీతలకు జ్ఞాపిక ప్రశంసా పత్రంతో పాటు దుశ్శాలువా కప్పి, పుష్పగుచ్చంతో నిర్వాహకులు అభినందించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



ఎ కొండూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : నవభారత రాజ్యాంగం నిర్మాతకు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని ఎ కొండూరు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి వైసిపి యూత్ అధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాడ్డు) ఆధ్వర్యంలో సోమవారం కంభంపాడులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు వైసిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి, మామిడి, జొన్న నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఎ కొండూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని తిరువూరు ఎ కొండూరు గంపలగూడెం విస్సనపేట మండలాల్లో ఆదివారం రాత్రి భారీ ఈదురు గాలులకు అకాల



వడగళ్ల వర్షానికి మామిడి మొక్కజొన్న వరి పంటలకు తీవ్రనష్టం వాటిల్లిందని వెంటనే నష్టపోయిన పంటలను వెంటనే వ్యవసాయశాఖ ఉధ్యానశాఖ రెవెన్యూ శాఖ అధికారులు పర్యటించి పంటనష్టం అంచనాలను తయారుచేసి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వానికి పంటల నష్టం అంచనాల నివేదిక పంపాలని తిరువూరు నియోజక సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తేళ్ళూరి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు అప్పులు చేసి పంటలపై పెట్టుబడులు పెట్టి పీకల లోతు అప్పుల్లో కూరుకుపోయారని ఈ సమయంలో అకాలంగా భారీ ఈదురుగాలులు వడగళ్లవానతో చేతికి వచ్చిన పంటలు నష్టపోయిన సన్నచిన్నకారు రైతులు పీకలలోతు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఇకతమకు పురుగుల మందే శరణ్యమని ఆవేదన చెందుతున్నారని సురేష్ అన్నారు. కూటిమి ప్రభుత్వం రైతుల పట్ల కనికరం చూపించి ఆదుకోవాలని సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ భారత రాజ్యాంగ ప్రపంచానికి స్ఫూర్తి

ఎ కొండూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో భారత



రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో నాయకులతో కార్యకర్తలతో కలిసి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగం ప్రపంచానికి స్ఫూర్తి అని హైస్కూల్లో డా.అంబేద్కర్ విగ్రహానికి కృష్ణారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డితో పాటు తుళ్లూరు కృష్ణ, కుప్పాల బాబు, అలవాల నాగప్రసాద్ రెడ్డి, పందిళ్ల నాగరాజు యువత పాల్గొన్నారు.

## విఎంసి మినిస్టీరియల్ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

విజయవాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : విజయవాడ నగరపాలక సంస్థ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న అడిషనల్ కమీషనర్ జి చంద్రశేఖర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆక్రమంలో ఆయన మాట్లాడుతూ బడుగు



బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అంటరానితనాన్ని అణచివేయాలని అంతులేని కృషి చేశారన్నారు. ఆ క్రమంలో అధికారులకు సిబ్బంధికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ శ్రీధర్‌రెడ్డి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ గోపాల్ నాయక్, వెటర్నరీ డాక్టర్ సోమశేఖర్ రెడ్డి, మేనేజర్ ఎయుబి శర్మ, సిసెక్షన్ సూపరింటెన్‌డెంట్ హరికృష్ణ, పిఎస్ భగవాన్, అసోసియేషన్ ప్రెసిడెంట్ దారా రాంబాబు, జనరల్ సెక్రటరీ ఎస్వీఎస్ చలంగారు, చీఫ్ అడ్వయిజర్ విఎంవి రమణారెడ్డి, జాయింట్ సెక్రటరీ తుపాకుల ప్రతాప్, ట్రెజరర్ సదల నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ ఎస్‌వి ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గుర్రం వెంకటేశ్వరరావు, ఎల్ శివనాగకిరణ్, వి గోపాలకృష్ణ, బి రాజేంద్రచేతన్ తదితరులు పాల్గొన్నారు.

## పంటనష్టాల క్షేత్ర పరిశీలన



తిరువూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : తిరువూరు మండలం రోలుపడి, సూరవరం గ్రామాల్లో భారీ వర్షము కారణంగా తిరువూరు ఆర్డీవో మాధురి క్షేత్ర పరిశీలన చేసి పంటలకు కలిగిన నష్టం పరిశీలించి ధాన్యం రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

## బిఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు

తిరువూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : తిరువూరు పట్టణంలో డాక్టర్ బాబాసాహేబ్ బిఆర్



134జయంతి వేడుకలు సోమవారం వైసిపి కార్యాలయంలో బోసుబొమ్మ సెంటర్లో నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ డాక్టర్ బాబాసాహేబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరితో పాటు పార్టీ ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## మహోన్నత లగ్జరీ వెస్పా స్కూటర్



విజయవాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : లెజెండరీ స్కూటర్ బ్రాండ్ వెస్పా నుండి మహోన్నతమైన లగ్జరీ స్కూటర్‌లను అందించడంలో కొత్త దశగా విజయవాడలో జరిగిన ఆవిష్కరణలో వెస్పా, ఏప్రిలియా కోసం అధీకృత మోటోప్లెక్స్ డీలర్ ఇన్నోవియా మోటార్స్ అద్భుతమైన 2025 వెస్పా పోర్ట్‌పోలియోను కరూర్ వైశ్యా బ్యాంక్ మాజీ మేనేజర్ కె శ్రీనివాస్, ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ బాబూరావు తదితరులు ప్రారంభించారని పియోజియో వెహికల్స్ ప్రై లిమిటెడ్ డొమెస్టిక్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ రఘువంశీ తెలిపారు.

## ప్రపంచ దార్శనికుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : బుద్ధుడు, అశోకుడు తర్వాత ఆసియా నుండి ప్రపంచ దేశాలను వెలిగిస్తున్న జ్ఞాన సూర్యుడు డాక్టర్ అంబేద్కర్ అని ఆయనది విశ్వజనీన భావన అని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ సభ్యులు నివాళులర్పించారు. జయంతి కార్యక్రమంలో విశ్రాంత ఇంజనీర్ ఎన్.సదాశివమ్, అవగాహన సంస్థ




కార్యదర్శి కొండా శివరామిరెడ్డి లు మాట్లాడుతూ అంబేద్కర్ తన అధ్యాయనం ద్వారా మహా వంవాపోధ్యాయుడిగా ఎదిగారన్నారు. అనేక సందర్భాల్లో ఆయనకు ఎదురు వాదించిన మహాత్మాగాంధీ, జవహర్ లాల్‌నెహ్రూ లు సైతం భారత రాజ్యాంగ నిర్మాణ విషయంలో ఆయన్ను అభినందించక తప్పలేదన్నారు. కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యులు పి.భావన్నారాయణ, బాలినేని శివరామకృష్ణయ్య, కొత్త పూర్ణచంద్రరావు, జి.భాస్కరరావు, డేవిడ్, పీటర్ తదితరులు అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు.

## సిహెచ్ మస్తానయ్యకు ఘన సన్మానం

గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కళారత్న (హంస) అవార్డును ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య అందుకున్న సందర్భంగా సత్కార సభ జరిగింది. అతిథులుగా సాహితీవేత్త ధనకుదరం సీతారామానుజాచార్యులు, భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ నిర్వాహకులు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు, ఆలయ కమిటీ పాలకమండలి ఘనంగా సత్కరించారు. నగరంలోని పలు కళాసంస్థలు, ఆధ్యాత్మిక సంస్థలు, పురప్రముఖులు, ఆలయ అర్చకస్వాములు వేదమంత్రాల నడుమ మస్తానయ్యను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ధనకుదరం సీతారామానుజాచార్యులు మాట్లాడుతూ బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణం, ప్రతిష్ట జరిగినప్పటినుంచి ఉపాధ్యక్షులుగా 2010నుంచి అధ్యక్షులుగా ఉండి ఆర్థిక వ్యవహారాలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో ప్రముఖపాత్ర వహించారని, ప్రస్తుతం ప్రాక్టిస్ వదిలి దేవాలయ కార్యక్రమాలు ఇతర ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో నిమగ్నమై రామాయణ వైజయంతి, యజ్ఞయాగాలు మొదలగు కార్యక్రమాల నిర్వహణలో నిమగ్నమై భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ కోశాధికారిగా ఉండి మహాభారతి వైజయంతి, రామాయణ వైజయంతి, కార్యక్రమాల నిర్వహణలో సహకారమందిస్తున్నారని, సామాజిక, ధార్మిక తత్పరత కలిగిన చిట్టిపోతు మస్తానయ్య ని ఈ విధంగా సత్కరించుకోవడం ఆనంద దాయకమన్నారు. సన్మాన కార్యక్రమానికి ముందుగా చిమట రాఘవరావు గొట్టిపావు వారిచే సుందరకాండ ప్రవచన కార్యక్రమం జరిగింది.

## విఎస్ఆర్ హైస్కూల్లో డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

గుంటూరు విద్య, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : విఎస్ఆర్ హైస్కూల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు శోభాయమానంగా జరిగాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా




నివాళులర్పించారు. విఎస్ఆర్‌స్కూల్ డైరెక్టర్ వంగా శ్రీనివాసరావు తన సందేశంలో అంబేద్కర్ సమానత్వ భావన, విద్యకు ఇచ్చిన ప్రాధాన్యత, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషిని గుర్తుచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులచే నృత్యాలు, దేశభక్తి గీతాలు, డాక్టర్ అంబేద్కర్ జీవిత అంశాలపై ప్రసంగాలు నిర్వహించారు. వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ వేడుకల ద్వారా విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెరిగి, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను పాటించాలన్న సంకల్పం బలపడినట్లు డైరెక్టర్ వంగా శ్రీనివాసరావు తెలిపారు.

**సెయింట్ లారెల్స్‌లో ...**

గుంటూరు విద్య, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : సెయింట్ లారెల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మేకల రవీంద్రబాబు మాట్లాడుతూ మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని



పేర్కొన్నారు. ఆయన రచించిన రాజ్యాంగాన్ని ఇప్పటికీ అనుసరిస్తున్నామని, ఆయన గొప్ప విద్యావేత్త, సంఘసంస్కర్త, జాతి విచక్షణ ఉండకూడదని చెప్పిన సంఘ సంస్కర్తల్లో ఒకరని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం ఆయనకు భారత రత్న బిరుదు నిచ్చి సత్కరించిందని ఆయన అడుగుజాడల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు నడుస్తూ భారత దేశాన్ని సర్వసత్తాక గణతంత్ర రాజ్యంగా పేర్కొన్నారు. మేడమ్ శశికుమారి మాట్లాడుతూ విద్యార్థులు అందర్నీ సమానంగా చూడాలని విద్యార్థులకు, విద్యార్థుల మధ్య తారతమ్యాలు చూపకూడదని ఎన్ని అవాంతరాలు వచ్చిన మన లక్ష్యాన్ని సాదించుకోవాలనే స్ఫూర్తిని ఆయనే ఇచ్చారన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ సాయి శ్రీకర్, హెచ్‌ఎం మీనాక్షి, ప్రిన్సిపాల్ కళ్యాణి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

## పేద మహిళలకు చీరల పంపిణీ

గుంటూరు విద్య, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దళిత బహుజన సంఘ నాయకులు మేడిద బాబురావు నేతృత్వంలో మంగళదాస్‌నగర్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వేదికగా పేద మహిళలకు ఉచిత చీరల పంపిణీ కార్య క్రమం జరిగింది. కార్యక్రమానికి తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ అహ్మద్, జిఎంసీ ఇన్‌చార్జ్ మేయర్ సజీలా స్థానిక కార్పొరేటర్, మంగళదాస్ నగర్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. లౌకిక రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని ప్రశంసించారు. కార్యక్రమంలో స్థానికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. మేడిద బాబురావు మాట్లాడుతూ దళిత బహుజనులు ఐకమత్యంతో ఉంటేనే ఏదైనా సాధించగలరని ముఖ్యంగా విద్యతోనే జ్ఞానాన్ని విజ్ఞానాన్ని పెంపొందిచుకొని హక్కుల సాదనకు దోహదకారిగా మారుతాయని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు కలెక్టరేట్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : 2025-26 ఆర్థిక సంవత్సరంలో గుంటూరు జిల్లాలోని ఎస్సీ లబ్ధిదారలుకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ "ఆర్థిక మద్దతు పథకాలు" మంజూరు చేయడానికి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి. గత 5ఏండ్లలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎటువంటి లబ్ధపొందని వారు దారిద్రరేఖకు దిగువనున్న వారు వారి పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడానికి ఏప్రిల్ 14 నుంచి మే 10-2025 వరక అవకాశం కల్పించారని కార్యనిర్వాహక సంచాలకులు ఎస్సీ కార్పొరేషన్ గుంటూరు జిల్లా తెలియజేశారు. మరిన్ని వివరాలకు https://apobmms.apcfss.in ను సందర్శించవలసిందిగా తెలియజేశారు.

## దళితుల అభ్యున్నతిలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కృషి ఎనలేనిది

గుంటూరు విద్య, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఏసుబాబు మాదిగ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏసుబాబు మాదిగ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కృషి



ఎనలేనిదన్నారు. రాజ్యాంగం రచించడం ఎంతో ప్రయాసతో కూడినదని అలాంటి ప్రయాసను లక్ష్యపెట్టకుండ ఆ రాజ్యాంగ నిర్మాణం కొరకు పనిచేసిన ధీరుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. రెండు సంవత్సరాల 11నెలల 18రోజుల వ్యవధిలో రాజ్యాంగాన్ని రచించి భారత ప్రజానీకానికి అందించారన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ మాదిగ, గుంటూరు పల్నాడు జిల్లాల ఉమ్మడి గౌరవాధ్యక్షులు మాచర్ల కెనడీ మాదిగ, నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ, నగర ఉపాధ్యక్షులు గూడూరు విజయ మాదిగ, ఒన్ టౌన్ అధ్యక్షుడు బల్లారపు శ్యామ్ మాదిగ, ఒన్ టౌన్ ఉపాధ్యక్షులు ఆరుమళ్ళ చెంచు మాదిగ, టూటౌన్ అధ్యక్షుడు ఇనుబర్ల సురేష్ మాదిగ, మహిళా అధ్యక్షురాలు శివమ్మ, ఉపాధ్యక్షులు కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు


గుంటూరు విద్య, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహానాయకుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతారని ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని లు ఆయన సేవలను కొనియాడారు. డాక్టర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక చౌడవరంలోని ఆర్‌విఆర్‌జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా కళాశాల సిబ్బంది, విద్యార్థులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ అంబేద్కర్ జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమైందని, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన నిరంతర పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## సందేశాత్మకంగా... కనకపుష్యరాగం...


గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : స్థానిక ఎల్‌విఆర్ అండ్ సన్స్ క్లబ్ మరియు రిడింగ్ రూమ్ కొరిటెపాడు వేదికగా డాక్టర్ మురళీమోహన్ 52సంవత్సరాల కళారంగ ప్రస్థానం, గుమ్మడి శ్రీమన్నారాయణ కళాసమితి, వైకే నాగేశ్వరరావు నాటక కళా పరిషత్ సంయుక్తంగా ఏప్రిల్ 13నుంచి 16వరకు నిర్వహిస్తున్న నాటకోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం హెచ్‌విఆర్ ప్రసాద్



నిర్వహణలో స్వర్గీయ రాఘవ రచించిన ఎస్‌కె మిశ్రో దర్శకత్వం వహించిన దృశ్యవేదిక విజయవాడ వారి కనకపుష్యరాగం నాటకం సందేశాత్మకంగా సాగింది. సభా కార్యక్రమంలో వైకే నాగేశ్వరరావు నాటక కళా పరిషత్ అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ, రామరాజు ఫౌండేషన్ చైర్మన్ రామరాజు శ్రీనివాసరావు, కళావిపంచి అధ్యక్షులు బొప్పన నరసింహారావు, కన్వీనర్ గుమ్మడి శ్రీమన్నారాయణ కళాసమితి, కాట్రగడ్డ రామకృష్ణప్రసాద్, పొన్నూరు కళాపరిషత్ అధ్యక్షులు ఆంజనేయులు నాయుడు, దోగిపర్తి శంకరరావు, నాయుడు గోపి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వైకే నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలల వేసి కార్యక్రమాలను ప్రారంభించారు. వైకే నాగేశ్వరరావు ఆత్మీయ పురస్కారాన్ని దోగిపర్తి శంకరరావు కు అందించి సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న జి.మల్లికార్జునరావు, డి.తిరుమలేశ్వరరావు, జానీభాషాల నిర్వహణలో అతిధులను కళాకారులను సత్కరించారు. ఈ సందర్భంగా లంక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం రెండు నాటికలు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.

## కన్నా స్కూల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు

గుంటూరు విద్య, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : స్థానిక పాతగుంటూరులోని కన్నా విద్యాసంస్థల్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నా విద్యాసంస్థల



అదినేత కన్నామాస్టారు మాట్లాడుతూ ఒక నిరుపేద కుటుంబంలో జని ్మంచి అంచెలంచెలుగా ఎదుగుతూ మన భారత రాజ్యాంగ నిర్మాతగా, యువతకు ఎంతో ఆదర్శంగా నిలిచారు బాబా సాహెబ్ అంబేద్కర్ అణగారిని వర్గాల్లో చైతన్యం నింపిన అంబేద్కర్ వంటి గొప్ప వ్యక్తి జయంతిని మన స్కూల్లో జరుపుకుంటున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరుల పాల్గొన్నారు.


15-4pg10exL.qxd:15-4pg10exL.qxd 15/04/25 10:32 PM Page 1



# ఫోర్లు, సిక్సర్లతో సెంచరీలు



క్రిస్ గేల్



బ్రెండన్ మెకల్లమ్



అభిషేక్ శర్మ



రిషబ్ పంత్



యశస్వి జైస్వాల్

## దుమ్ము రేపిన ప్లేయర్స్

## ఐపిఎల్‌లో నయా ట్రెండ్

**న్యూఢిల్లీ:** చాలా మంది బ్యాట్స్‌మెన్ ఫోర్లు, సిక్సులు, సెంచరీలు చేయడం సర్వసాధారణం. కానీ, పలువురు బ్యాట్స్‌మేన్లు ట్రెండ్‌ను మార్చారు. తమ ఇన్నింగ్స్‌లో కేవలం ఫోర్లు సిక్సర్లు అనే కాదు. ఆ ఇన్నింగ్స్‌లో వాళ్లు కొట్టిన సిక్సులు, ఫోర్లు కలిపితే సెంచరీ మార్క్ దాటింది. ఈ విధంగా ఐపిఎల్ 2008 నుంచి ఇప్పటి వరకు కేవలం 8 మంది బ్యాట్స్‌మెన్ మాత్రమే ఈ ఘనతను సాధించగలిగారు. సిక్సర్లు, ఫోర్ల ద్వారా అత్యధిక పరుగులు చేసిన రికార్డు క్రిస్ గేల్ పేరు మీద ఉంది. ఐపిఎల్ 2013లో ఆడిన 175 పరుగుల ఇన్నింగ్స్‌లో సిక్సర్లు, ఫోర్ల ద్వారా 156 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో మొత్తం 13 ఫోర్లు, 17 సిక్సర్లు బాదాడు. అంతకు ముందు అతడు 2012లో తన 128 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 106 పరుగులు చేశాడు. అందులో 7 ఫోర్లు, 13 సిక్సర్లు ఉన్నాయి. అలాగే 2015 లో 115 పరుగులు చేసిన తన ఇన్నింగ్స్‌లో కూడా బౌండరీల ద్వారా 100 పరుగులు చేశాడు. అతను 7 ఫోర్లు, 12 సిక్సర్లు కొట్టాడు. ఇక ఈ జాబితాలో బ్రెండన్ మెకల్లమ్ రెండవ స్థానంలో ఉన్నాడు. అతను 2008 ఐపిఎల్‌లో తన 158 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీలు అంటే సిక్సర్లు, ఫోర్ల ద్వారా 118 పరుగులు చేశాడు. కేకేఆర్ తరపున ఆడుతున్న మెకల్లమ్ ఆర్సీబీతో జరిగిన ఆ ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 13 సిక్సర్లు కొట్టాడు. ఇక 2025లో పంజాబ్ కింగ్స్‌పై తుఫాను ఇన్నింగ్స్ ఆడిన అభిషేక్ శర్మ, సిక్సర్లు, ఫోర్ల ద్వారా అత్యధిక పరుగులు చేసిన వారిలో మూడవ స్థానంలో ఉన్నాడు. అతని 141 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 116 పరుగులు చేసి 14 ఫోర్లు, 10 సిక్సర్లు కొట్టాడు. కాగా 2016 ఐపిఎల్‌లో డివిలియర్స్ 129 పరుగుల ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 12 సిక్సర్లు బాదాడు. అలా బౌండరీలతో 112 పరుగులు సాధించాడు. 2015లో 133 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 100 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో అతను 19 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. యశస్వి జైస్వాల్ బౌండరీలద్వారా 112 పరుగులుచేశాడు. 2023లో జైస్వాల్ 124 పరుగుల ఇన్నింగ్స్‌లో 16 ఫోర్లు, 8 సిక్సర్లు బాదాడు. 2008 ఐపిఎల్‌లో సనత్ జయసూర్య 114 పరుగులు చేసినప్పుడు, అతను బౌండరీల ద్వారా 102 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో సనత్ జయసూర్య 9 ఫోర్లు, 11 సిక్సర్లు కొట్టాడు. అలాగే ఐపిఎల్ 2018లో సన్ రైజర్స్‌పై రిషబ్ పంత్ 128 పరుగులు చేసినప్పుడు, ఆ ఇన్నింగ్స్‌లో పంత్ 15 ఫోర్లు, 7 సిక్సర్లు బాదాడు. 2022లో డికాక్ తన 140 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 100 పరుగులు చేశాడు. అతను తన ఇన్నింగ్స్‌లో 10 సిక్సర్లు, 10 ఫోర్లు కొట్టాడు.



## ఐసిసి మహిళల వన్డేలో..

# కొనసాగుతున్న బంగ్లాదేశ్ జోరు

## ఐర్లాండ్‌పై 2 వికెట్ల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్ క్వాలిఫయింగ్ టోర్నీలో బంగ్లాదేశ్ జట్టు జోరు కొనసాగుతోంది. లాహోర్‌లో జరిగిన పోరులో బంగ్లాదేశ్ జట్టు 2 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌పై గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 235 పరుగులు భారీ స్కోరు చేసింది. లౌరా డెలానీ (75 బంతుల్లో 63, 6 ఫోర్లు) హాఫ్ సెంచరీ సాధించగా, ఫ్రెండర్‌గాస్ట్ (41), అమీ హంటర్ (33) రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో రాబియా ఖాన్ 3, ఫహిమా ఖాతూన్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ మహిళల జట్టు 48.4 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 240 పరుగులు చేసింది. ఒక దశలో బంగ్లాదేశ్ 94 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే రీతూ మోనీ (61 బంతుల్లో 67 పరుగులు నాటౌట్, 6 ఫోర్లు, 1 సిక్స్, లోయర్ ఆర్డర్ బ్యాటర్ల సహకారంతో బంగ్లాదేశ్‌ను విజయతీరానికి చేర్పించిది. అంతకు ముందు కెప్టెన్ నిగార్ సుల్తానా (68 బంతుల్లో 51, 7 ఫోర్లు) అర్ధశతకంతో ఆకట్టుకుంది. ఐర్లాండ్ బౌలర్లలో ఫ్రెండర్‌గాస్ట్, అర్లీనా కెల్లి చెరో 2 వికెట్లు తీశారు. కాగా ఈ టోర్నీలో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన బంగ్లాదేశ్ 4 పాయింట్లతో పట్టిన అగ్రస్థానానికి చేరింది. తదుపరి మ్యాచ్‌లో ఈ నెల 15న స్కాట్లాండ్‌తో బంగ్లాదేశ్ తలపడనుంది.

## స్విమ్మింగ్‌లో 16 యేళ్ల

# వరల్డ్ రికార్డు బ్రేక్



**న్యూఢిల్లీ:**నపురుషుల స్విమ్మింగ్ 400 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో 16 ఏళ్లుగా ఎవరూ అధిగమించని ప్రపంచ రికార్డు తాజాగా బద్దలైంది. స్విమ్ ఓపెన్ స్టాక్ హోమ్ టోర్నమెంట్‌లో జర్మనీకి చెందిన లుకాస్ మార్టిన్ ఈ విభాగంలో కొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం నెగ్గిన లుకాస్ మార్టిన్ 400 మీటర్లను 3 నిముషాల 39.96 సెకన్లలో పూర్తి చేసి విజేతగా నిలిచాడు. ఈ క్రమంలో 2009 నుండి పాల్ బీడెర్మన్ (3 నిముషాల 40.07 సెకన్లు) పేరిట ఉన్న ప్రపంచ రికార్డును మార్టిన్ అధిగమించాడు.. 2009లో రోమ్‌లో జరిగిన ప్రపంచ ఛాపియన్‌షిప్‌లో సూపర్ సూట్స్ ధరించి బీడెర్మన్ ఈ రికార్డును నొలకొల్పాడు. ఇక 2010లో ప్రపంచ స్విమిఇ్మంగ్ సమాఖ్య సూపర్ సూట్స్‌ను నిషేధించింది.

## వరల్డ్ కప్ ఆర్చరీలో..

# భారత్‌కు రజతం



**న్యూఢిల్లీ:** ప్రపంచ కప్ ఆర్చరీ స్టేజ్-1 టోర్నమెంట్‌లో పురుషుల రికర్వ్ టీమ్ విభాగంలో భారత్ జట్టుకు రజత పతకం లభించింది. అమెరికాలోని సెంట్రల్ ఫ్లోరిడాలో జరిగిన ఫైనల్లో భారత్‌కు చెందిన బొమ్మదేవర ధీరజ్, అతాను దాస్, తరుణ్ దీప్ రాయ్‌లతో కూడిన భారత్ జట్టు 1-5 సెట్‌ల తేడాతో లీ జాంగ్‌యువాన్, కావో వెన్‌చావో, వాంగ్ యాన్‌లతో కూడిన చైనా జట్టు చేతిలో ఓటమి చవి చూసింది. తొలి సెట్‌లో రెండు జట్లు 54-54తో సమంగా నిలిచి చెరో పాయింట్ దక్కించుకున్నాయి. రెండో సెట్‌ను చైనా 58-55తో నెగ్గి 3-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత మూడో సెట్‌ను చైనా 55-54తో సొంతం చేసుకుని 5-1తో స్వర్ణ పతకాన్ని ఖరారు చేసుకుంది. ఆర్చరీ సీజన్ తొలి టోర్నీలో ఇప్పటి వరకూ భారత్‌కు మూడు పతకాలు లభించాయి.

## ఓపెన్ ఎటిపి ఛాలెంజర్‌లో..

# భారత్ డబుల్స్ ఓటమి



**న్యూఢిల్లీ:** మెక్సికో సిటీ ఓపెన్ ఎటిపి ఛాలెంజర్-125 టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ డబుల్స్ మూడో ర్యాంకర్ శ్రీరామ్ బాలాజీ జోడీ పోరాటం ముగిసింది. మెక్సికో సిటీలో జరిగిన ఈ టోర్నీ డబుల్స్ సెమీ ఫైనల్లో టాప్ సీడ్ శ్రీరామ్-మెక్సికో చెందిన మిగెల్ రేయ్ వరేలా ద్వయం 4-6, 5-7తో మెక్సికోకు చెందిన సాంటియాగో గొంజాలెజ్-అమెరికాకు చెందిన ఆస్టిన్ క్రాయిసెక్ జోడీ చేతిలో పరాజయం పాలైంది. 86 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బాలాజీ-వరేలా మూడు ఏస్‌లు సంధించి, ఎనిమిది డబుల్ ఫాల్ట్‌లు చేశారు.. తమ సర్వీస్‌ను మూడు సార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను ఒకసారి బ్రేక్ చేశారు. సెమీ ఫైనల్లో ఓడిన శ్రీరామ్-వరేలాలకు 3,470 డాలర్లు (2లక్షల 98 వేల రూపాయలు) ప్రైజ్‌మనీతో పాటు, 45 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

# చైనాలో ఆపిల్ ఉత్పత్తి స్టార్ట్: టిమ్ కుక్

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దేశీయంగా తయారీ రంగాన్ని వృద్ధి చేయాలనే లక్ష్యంతో టారిఫ్ యుద్ధానికి తెరతీయగా.. పెద్ద కంపెనీలు మాత్రం అది సాధ్యం కాదంటు న్నాయి. అపిల్ సీఈవో టిమ్ కుక్ ఈ విషయాన్నే వెల్లడి స్తున్న ఓ పాత వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. దీనిలో ఆయన అపిల్ భవిష్యత్తులో కూడా అక్కడ ఉత్పత్తిని కొనసాగి స్తుందని వెల్లడించారు. ‘చైనా విషయంలో కొంత గందర గోళం ఉంది. దీనిపై కనీసం నా అభిప్రా యం చెబుతాను వినండి. చైనాలో కార్మికులు చౌకగా లభిస్తారు కాబట్టి అందరూ.. అక్కడ ఉత్పత్తి చేపడతారని భావిస్తుంటారు. మరి చైనాలో చాలాఏళ్ల క్రితమే తక్కువ వేతనాలను రద్దు చేశారు. కానీ, అక్కడ అత్యంత నైపుణ్యం ఉన్న కార్మికులు ఒకే ప్రదేశంలో లభిం చడం మాత్రం కంపెనీలకు ఓ అడ్వాంటేజ్. ఆపిల్ ఉత్పత్తికి అత్యాధునిక పరికరాలు, అత్యంత కచ్చితత్వం అవసరం. పరి కరాల వినియోగంలో నిపుణులైన వారి విషయంలో చైనా ముందుంది. ఇక అమెరికాలో టూలింగ్ నిపుణులు మొత్తాన్ని కలిపినా.. ఓ గది కూడా నిండరు. అదే చైనాలో వారిని కలిపితే కొన్ని ఫుట్‌బాల్ గ్రౌండ్లు నిండిపోతాయ్' అని వెల్లడించారు. ఈ వీడియోకు నెటిజన్ల నుంచి సానుకూల స్పందనలు వస్తున్నాయి. ఐఫోన్ సహా ఇతర పరికరాల విషయంలో పెద్దఎత్తున ఉత్పత్తి చేయడానికి యాపిల్ చైనాలోని తయారీ రంగ నెట్‌వర్క్‌పై ఆధారపడుతోంది. అదే సమయంలో ఇతర మార్కెట్లపై ఆ సంస్థ దృష్టిపెట్టింది. ముఖ్యంగా భారత్‌లో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం మెరుగుపడటంతో ఆపిల్ ఇక్కడి ప్లాంట్లను కూడా బలోపేతం చేస్తోంది.



# ఎఫ్‌పిఐలు రూ.31,575 కోట్లు విత్‌డ్రా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** భారత్‌తో సహా చాలా దేశాలపై అమెరికా విధించిన భారీ సుంకాల కారణంగా విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) ఈ నెలలో ఇప్పటి వరకు భారీ మొతనతంలో నిధులను ఉపసంహరించు కున్నారు. దేశ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు రూ.31,575 కోట్లను ఉపసంహరించుకున్నారని డిపాజిటరీ గణాంకాలు వెల్లడించాయి. అంతర్జాతీయంగా ఆర్థిక మార్కెట్లలో నెలకొన్న అస్థిరత, పెరుగుతున్న టారిఫ్ ఆందోళన కారణంగా పెట్టుబడిదారుల సెంటిమెంట్ బలహీనంగా ఉందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. డేటా ప్రకారం ఏప్రిల్ 1-11 తేదీల మధ్య ఎఫ్‌పిఐలు భారతీయ ఈక్విటీల నుంచి రూ.31,575 కోట్లను ఉపసంహరించుకున్నాయి. దీంతో 2025లో ఇప్పటి వరకు ఎఫ్‌పిఐ లు మొత్తం ఔట్‌ఫ్లో రూ.1.48 లక్షల కోట్లకు చేరుకుంది. ప్రస్తుతా నికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌ల ప్రభావం కారణంగా మాత్రమే భారత్ ఈక్విటీల్లో అమ్మకాలు జరుగుతున్నాయి. కీలక భౌగోళిక రాజకీయాల్లో రిస్క్ ఆధారంగా మార్కెట్లు ప్రతిస్పందిస్తున్నాయి. అమెరికా, చైనా మధ్య కొనసాగు తున్న వాణిజ్య యుద్ధం నేపథ్యం లో కొంతకాలానికి ఎఫ్‌పిఐలు తిరిగి భారత్‌ను పెట్టుబడులకు ఎంచుకుంటాయని ఇన్వెస్టర్లు తెలిపారు. భారత్‌కు స్వతహాగా ఉన్న స్థానిక డిమాండ్, వాణిజ్యపరమైన నిర్ణయాలు దీర్ఘకాలంలో ఎఫ్‌పిఐలకు భారత్ సరైన ఎంపికగా ఉంటుందని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.




# బెల్జియంలో చోక్సీ అరెస్ట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** పంజాబ్ నేషనల్ బ్యాంకును వేల కోట్లు మోసం చేసిన వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీని బెల్జియం పోలీసులు అరెస్టు చేసినట్టు తెలుస్తోంది. భారత దర్యాప్తు సంస్థల అభ్యర్థన మేరకు అతడిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. కాగా ఛోక్సీని అరెస్టు చేయగా, ప్రస్తుతం అతడు జైల్లోనే కొనసాగుతున్నాడు. అయితే, అనారోగ్య కారణాల రీత్యా అతడు వెంటనే బెయిల్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ అరెస్టు నేపథ్యంలో సీబీఐ, ఈడీ అధికారులు చోక్సీ అప్పగింతకు బెల్జియం ప్రభుత్వాన్ని కోరినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను దాదాపు రూ.13,500 కోట్లకు పైగా మోసం చేశారని అభియోగాలున్నాయి. 2018లో ఆరోపణలు వెలువడిన అనంతరం అనంతరం చోక్సీ, అతడి మేనల్లుడు నీరవ్ మోడీ (కేసులో మరో ప్రధాన నిందితుడు) విదేశాలకు పారిపోయారు. ఛోక్సీ ఆంటిగ్వాబార్బుడా పౌరసత్వం పొందగా, నీరవ్‌మోదీ లండన్‌లో ఆశ్రయం పొందాడు. వీరిని ఇండియాకు రప్పించేందుకు భారత ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఇటీవల ఇండియా పర్యటన కోసం ఆంటిగ్వాబార్బుడా విదేశాంగ మంత్రి ఈపీ ఛెత్ గ్రీన్ వచ్చారు. మెహుల్ చోక్సీ ప్రస్తుతం తమ దేశంలో లేరని, వైద్యం కోసం విదేశాలకు వెళ్లినట్లు తెలిసిందని చెప్పారు. అయితే ఛోక్సీ తమ దేశ పౌరుడేనని, ఆయన్ను అప్పగించే విషయంలో ఇరుదేశాలు కలిసి పనిచేస్తు న్నాయని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే చోక్సీ బెల్జియం పౌరసత్వం తీసుకు న్నాడని గతనెల అక్కడి ప్రభుత్వం ధ్రువీకరించింది. ఆ దేశ జాతీయురాలైన తన భార్య ప్రీతి చోక్సీ సాయంతో 2023 నవంబరులో అతడు ఎఫ్ రెసిడెన్సీ కార్డ్ పొందినట్లు సమచారం. అయితే ఈ కార్డు ద్వారా కొన్ని షరతుల కింద జీవిత భాగస్వామితో కలిసి బెల్జియంలో చట్టబద్ధంగా ఉండొచ్చు. దీనికోసం ఛోక్సీ తప్పుడు పత్రాలు ఉపయోగించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇక, చోక్సీ ఇప్పటికీ భారత పౌరసత్వాన్ని వదులుకోలేదు. ఇదిలా ఉండగా ఈ కేసులో మరో నిందితుడు నీరవ్ మోదీ ప్రస్తుతం లండన్ జైల్లో ఉన్నాడు. పై పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్కామ్ విజిల్ బ్లోవర్ హరిప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. భారతదేశానికే ఛోక్సీ వల్ల మోసపోయిన వారందరికీ ఇది శుభవార్త. వీలైనంత త్వరగా భారతదేశానికి తిరిగి తీసుకొచ్చి, దొచుకున్న డబ్బును తిరిగి పొందడం ముఖ్యం. అయితే ఛోక్సీ భారతదేశానికి తిరిగి తీసుకురావడం అంత సులభం కాదు. ఎందుకుంటే దీని నుంచి తప్పించుకునేందుకు విజయ మాల్య చేసినట్లుగా యూరప్‌లో ఉన్న ఉత్తమ న్యాయవాదులను నియమిస్తారు. గతంలో కూడా ఆంటిగ్వా బార్బుడాలో పట్టుబడినప్పుడు మంచి న్యాయవాదులను నియమించుకోవడం వల్ల తప్పించుకోగలిగాడు. ఈ సారి మాత్రం భారత ప్రభుత్వం విజయం సాధిస్తుందని నేను కోరుకుంటున్నా అని హరిప్రసాద్ అన్నారు.



# పెరగనున్న ఎసి ధరలు


**ముంబై, ఏప్రిల్ 14:** దేశవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఏప్రిల్‌లో ఎయిర్ కండీషనర్లకు గిరాకీ పెరుగుతుందని కంపెనీలు భావిస్తున్నాయి. అయితే దక్షిణాదిన అడపాదడపా వర్షపాతం, ఉత్తర, తూర్పు ప్రాంతాల్లోకి కొన్ని చోట్ల మోస్తరు వర్షం కారణంగా అమ్మకాలపై ప్రభావం చూపినప్పటికీ, తాజా వాతారణ సూచనల్లో తీవ్రమైన ఎండలు ఉంటాయనే సంకేతాలు రెండంకెల స్థాయిలో డిమాండ్‌ను పెంచుతాయని ఆశిస్తున్నాయి. ఈ క్రమంలో అందుకు తగినట్లు విడిభాగాల కొరత ఏర్పడుతోందని, ఫలితంగా ధరలు పెరుగుతాయని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. బ్లూస్టార్, శాంసంగ్, హైయర్ సహా ఎసి తయారీ కంపెనీ ఈ నెలలో 5శాతం మేర ధరలు పెంచనున్నట్లు సంకేతాలిచ్చాయి. ముడిసరుకుల వ్యయానికి తోడు కరెన్సీ మార్పిడిలో హెచ్చుతగ్గులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికీ రూమ్ ఎసి విభాగం ప్రధానంగా చైనా నుంచి వచ్చే కంప్రెసర్లు, పిసిబిలు, ఫ్యాన్ మోటార్లు వంటి కీలక భాగాల దిగుమతులపైనే ఆధారపడి ఉంది. ట్రంప్ టారిఫ్ పరిణా మాలపై పరిశ్రమ అప్రమతనతంగా ఉంది. హైయర్ ఇండియా ఏప్రిల్ 15 నుంచి రూమ్ ఎసిల ధరలను 4-5శాతం పెంచుకున్నామని హెయిర్ ఇండియా ప్రెసిడెంట్ ఎన్ సతీష్ అన్నారు. ముడిసరుకు ఖర్చు, మారకపు రేటు ఆధారంగా ఇప్పటికే ఎసి ధరలను 5శాతం పెంచామని బ్లూస్టార్ ఎండి బి త్యాగరాజన్ పేర్కొన్నారు. రాగి, ఉక్కు, అల్యూమినియం సహా పలు ముడి పదార్థాల ధరలు పెరుగుతున్నాయి. అదే సమయంలో డాలర్ వర్సెస్ రూపాయి మారకం విలువ అస్థిరంగా ఉందని ఆయన అన్నారు. శాంసంగ్ కూడా 3శాతం పెంచాలని నిర్ణయించినట్లు కంపెనీ ఇండియా డిజిటల్ అప్లయెన్సెస్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ జూఫ్రాన్ ఆలం వెల్లడించారు.



# వాణిజ్యం

## జుకర్‌బర్గ్ సేల్స్ లిస్ట్‌లో వాట్సప్, ఇన్‌స్టా..

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** టెక్ దిగ్గజం, ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాకు చిక్కులు ఎదురయ్యాయి. ఈ కంపెనీ అతిపెద్ద యాంటీ ట్రస్ట్ ట్రయల్‌ను ఎదుర్కోబోతోంది. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం నుంచి ఈ విచారణ ప్రారంభం కానుంది. 37 రోజుల పాటు కొనసాగే ఈ ప్రక్రియలో.. మెటాపై యూఎస్ ఫెడరల్ ట్రేడ్ కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించనుంది. మార్కెట్లో గుత్తాధిపత్యం ఆరోపణలపై విచారించనుంది. ఈ క్రమంలోనే ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ను విక్రయించాలని కంపెనీపై ఎఫ్‌టీసీ ఒత్తిడి తెచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. పోటీని తొలగించడానికి దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగానే ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ను మెటా కొనుగోలు చేసిందని ఎఫ్‌టీసీ ఆరోపించింది. సామాజిక మాధ్యమ రంగంలో ఏకఛత్రాధిపత్యం కోసం ఆ కంపెనీ ప్రయత్నించిందని దుయ్యబట్టింది. ఈ సందర్భంగా కొన్ని అంతర్గత మెయిల్స్‌ను కమిషన్ ప్రస్తావించింది. అందులో మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ చేసిన ఇ-మెయిల్ కూడా ఉంది. ‘పోటీ పడడం కంటే వాటిని కొనుగోలు చేయడమే ఉత్తమం' అని జుకర్‌బర్గ్ ఆ సందేశంలో పేర్కొన్నారని, దాన్ని బట్టి వారి వ్యూహం ఏంటో అర్థమవుతుందని కమిషన్ వ్యాఖ్యానించింది. న్యాయమూర్తి జేమ్స్ బోస్‌బర్గ్ నేతృత్వంలో ఈ విచారణ జరగనుంది. పర్సనల్ సోషల్ నెట్‌వర్కింగ్ సేవల్లో మెటాకు గుత్తాధిపత్యం ఉందా? లేదా? అనే అంశాన్ని మొదట కమిషన్ నిర్ణయించనుంది. మరోవైపు, ఈ విచారణపై మెటా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. తమ కంపెనీ పెట్టుబడులు పెట్టకపోయి ఉంటే.. ఆ యాప్స్‌నకు ఇంత ఆదరణ వచ్చేది కాదని మెటా న్యాయవాది తమ ఫైలింగ్‌లో పేర్కొన్నారు. ఒకవేళ, కోర్టు ఉత్తర్వులు మెటాకు వ్యతిరేకంగా వస్తే.. కమిషన్ తీసుకునే నిర్ణయాలు కీలకం కానుంది. ఫలితంగా ఈ టెక్ కంపెనీ ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ను విక్రయించాల్సి రావొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆ పరిణామాలు టెక్ ఇండస్ట్రీని కుదిపేస్తాయని పేర్కొంటున్నారు. ఆర్థికంగానూ మెటాకు ఇది పెద్ద ఎదురుదెబ్బగా మారనుంది. ఈ కంపెనీ ఆదాయంలో 50శాతం ఇన్‌స్టా నుంచి ఆర్జిస్తున్నదేనని తెలుస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14